

ఆధునిక చిత్రకళా రీతులు
రూ॥ 150/-
పేజీలు: 150
నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్), హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★


యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరెస్టు

కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్

షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం **05**


సంపుటి 09, సంచిక: 87 | బుధవారం | 25-02-2026 | ఖమ్మం | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 12+8 | వెల రూ. 5.00


## సిపిఐ (మావోయిస్టు) అగ్రనేతలు

# జనజీవన స్రవంతిలోకి..

- తెలంగాణ పోలీసుల సమక్షంలో లొంగిపోయిన పొలిట్‌బ్యూరో సభ్యుడు దేవ్ జీ, సెంట్రల్ కమిటీ సభ్యుడు మల్ల రాజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి
- తెలంగాణలో ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారు
- గణపతి అడవిలో లేరు
- లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకూ ఉపాధి, భద్రత కల్పిస్తాం
- సిఎం రేవంత్‌రెడ్డి పిలుపునకు స్పందనగా లొంగుబాట్లు
- మీడియా సమావేశంలో డిజిపి శివధర్‌రెడ్డి వెల్లడి

**రాజకీయాల్లోకి వస్తా.. చట్టపరిధిలో ప్రజాసమస్యలపై పోరాడుతా : దేవ్‌జీ**



ప్రజాపక్షం/హైదరాబాద్

మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు అత్యున్నత స్థాయి సీనియర్ నాయకులు తెలంగాణ పోలీసుల సమక్షంలో జన జీవన స్రవంతిలో కలిసారు. లొంగిపోయిన వారిలో సిపిఐ (మావోయిస్టు) పొలిట్‌బ్యూరో సభ్యులు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జి, సెంట్రల్ కమిటీ సభ్యులు మల్ల రాజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడె చొక్కారావు అలియాస్ దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యులు నూనె నరసింహ రెడ్డి అలియాస్ గంగన్న ఉన్నారు. వీరంతా దశాబ్దాలుగా అజ్ఞాతంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన నేతలుగా గుర్తింపు పొందారు. లొంగిపోయిన ఈ నలుగురు మావోయిస్టు నేతలను హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంగళవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు. అదనపు డిజి మహేష్‌భగవత్, ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్‌కుమార్, ఎస్‌ఐబి చీఫ్ బి.సుమతిలతో కలిసి మీడియా సమావేశంలో డిజిపి బి.శివధర్‌రెడ్డి మాట్లాడారు. సిద్ధాంతపరమైన విభేదాలు, అంతర్గత కలహాలు, మారుతున్న భౌగోళిక పరిస్థితులు, ఆరోగ్య సమస్యలు, ప్రభుత్వ పునరావాస విధానాల ప్రభావంతో వీరు ప్రధాన జనజీవన స్రవంతిలోకి చేరాలని నిర్ణయించుకున్నారని డిజిపి చెప్పారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపునకు స్పందనగానే ఈ లొంగుబాట్లు జరిగాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకం ప్రకారం వారికి ఆర్థిక సహాయం, భద్రత, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. గత మూడు నెలల నుంచి వరుసగా చోటుచేసుకుంటున్న మావోయిస్టు నేతల లొంగుబాటుతో తెలంగాణలో మావోయిస్టు కార్యకలాపాలు పూర్తిగా బలహీనపడే అవకాశం ఉందన్నారు. మావోయిస్టు పార్టీలో అత్యంత కీలకమైన వ్యక్తి, నేత ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి ప్రస్తుతం అడవిలో లేరని, పట్టణ ప్రాంతంలోనే ఉన్నారనే సమాచారం తమకుందన్నారు. ఇక తెలంగాణలో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేతల సంఖ్య 11కు చేరుకుందని, వారిలో ఒక్క సాంబయ్య మాత్రమే పార్టీలో చురుకుగా పనిచేస్తున్నాడన్నారు. మిగతా వారు పసునూరి నరహరి అలియాస్ సంతోశ్ ప్రస్తుతం జార్ఖండ్‌లో మావోయిస్టు పార్టీ సాంకేతిక విభాగం ఇన్‌చార్జీగా తరువాయి 2లో





- రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్‌టిసి జెఎసి హెచ్చరిక
- చలో సెక్రటేరియట్ పేరుతో భారీ నిరసన
- సమస్యలపై గళం విప్పిన కార్మికులు
- ఆర్‌టిసి రథ చక్రాలు ఆగితే, రాష్ట్ర ప్రగతి చక్రాలు ఆగిపోతాయ్ : కూనంనేని
- యుద్ధానికి సిద్ధం కావాలి : ఈదురు వెంకన్న

**ఆర్‌టిసి సమస్యలు పరిష్కరించకుంటే**

# 13 నుంచి సమ్మెకు సై

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే మార్చి 13 నుంచి సమ్మెకి వెళ్తామని ఆర్‌టిసి జెఎసి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఆర్‌టిసి కార్మికులు దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం జెఎసి ఆధ్వర్యంలో మంగళవారం 'చలో సెక్రటేరియట్'లో భాగంగా హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిరసన గళం వినిపించారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్‌టిసి యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఎన్ని వినతిపత్రాలు సమర్పించినా, స్పందన లేకపోవడంతో 'చలో సెక్రటేరియట్' కార్యక్రమం చేపట్టవలసి వచ్చిందని జెఎసి నాయకులు తెలియజేశారు. నిరసన ప్రదర్శనను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి తరువాయి 2లో



## ఐదు నిమిషాలు ఆలస్యమైనా

# నో వర్రీ

- పరీక్షలకు విద్యార్థులను అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయం
- 'ఇంటర్, టెన్త్ పరీక్షల ఏర్పాట్లపై కలెక్టర్లతో సిఎస్ రామకృష్ణారావు సమీక్ష
- నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన మరో ఐదు నిమిషాల వరకు విద్యార్థులను అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బుధవారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభంకానున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను కల్పించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి తరువాయి 2లో

# ఆపరేషన్ కగార్ నిలిపేయాలి

# మావోయిస్టులు సాయుధ పోరు వీడాలి

**జనజీవన స్రవంతిలోకి రావాలి : రౌండ్ టేబుల్‌లో వక్తలు**




ప్రజాపక్షం/హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ కగార్–2 నిలిపివేసి మావోయిస్టులు గౌరవప్రదంగా జనజీవన స్రవంతిలో కలిసేందుకు అనువైన వాతావరణం కల్పించాలని వామపక్షాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో సాయుధ పోరాట పంథాను వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని మావోయిస్టులను కోరారు. అర్బన్ నక్సలైట్ల పేరుతో విప్లవ కవి వరవరరావు లాంటి వారిపై బనాయించిన అక్రమ కేసులను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం తరువాయి 12లో

**ఉక్రేన్‌ను రష్యా విచ్ఛిన్నం చేయలేదు** 02

ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడం ద్వారా తమ దశాబ్దాల వాంఛను నెరవేర్చారంటూ టిజిఓ, టిజిఎన్‌జిఓ, రెవెన్యూ, తహసీల్దార్లు, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల నాయకులు, ఉద్యోగులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



**కృష్ణమ్మ సాక్షిగా**

# ఒక్క చుక్కా వదలం

- రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టీకరణ
- కృష్ణా జలాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వమే ఎక్కువ వాటాను ఆంధ్రాకు కట్టబెట్టిందని విమర్శ
- జాన్‌పహాడ్, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలించిన మంత్రి

ప్రజాపక్షం/పాలకవీడు



కృష్ణమ్మ సాక్షిగా ఒక్క చుక్క నీరు కూడా వదులుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా లేదని నీటి పారుదలశాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల పరిధిలోని గుండెబోయిన గూడెం గ్రామ శివారులో కృష్ణానదిపై రూ.300 కోట్ల భారీ వ్యయంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జవహర్ జాన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సంవత్సరం చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులకు అదేశించారు. ఈర్ష్యా ద్వేషాలతో ఆరోపిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాటలు పూర్తిగా విషపూరితమని ధ్వజమెత్తారు. కృష్ణా జలాల వాటా విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వమే ఎక్కువ వాటాని ఆంధ్ర తరువాయి 12లో

**అమెరికాతో ట్రేడ్ డీల్**

## రైతుల ప్రయోజనాలకు

# వ్యతిరేకం



- యుద్ధ నిర్ణయాల నుంచి అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వరకు అన్నింటా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న మోదీ
- దేశ భద్రత, పార్లమెంటరీ వ్యవస్థ ప్రమాదంలో పడుతోంది
- 'రైతు మహాచౌపాల్' సభలో కేంద్ర సర్కార్‌పై రాహుల్ గాంధీ ఘాటు విమర్శలు

**భోపాల్ :** యుద్ధ నిర్ణయాల నుంచి అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వరకు అన్ని అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత, రైతుల ప్రయోజనాలు, పార్లమెంటరీ వ్యవస్థ అన్నీ ప్రమాదంలో పడుతున్నాయన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన రైతు మహాచౌపాల్ సభలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే తన పుస్తకంలోని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన రాహుల్, చైనా ట్యాంకులు సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు ఆదేశాల కోసం రక్షణ మంత్రికి ఫోన్ చేసినా స్పందన రాలేదని నరవణే రాశారని చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఎవరూ స్పందించలేదని ఆయన పేర్కొన్నారని తెలిపారు. చివరికి తరువాయి 2లో





## భూదాన్ భూముల్లో

# ఇళ్ల కూల్చివేత

- పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు
- అడ్డుకున్న గుడిసెవాసులు
- ఖమ్మంలో తీవ్ర ఉద్రిక్తత

ప్రజాపక్షం/ఖమ్మం

ఖమ్మంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మంగళవారం వేలాది మంది పోలీసులు, రెవిన్యూ అధికారులు మోహరించి ఇండ్లను నేలమట్టం చేశారు. న్యాయస్థానం స్టే ఇచ్చినా 10 ఇండ్లు మినహా వందలాది ఇండ్లను డోజర్‌తో కూల్చివేశారు. ఖమ్మం కలెక్టరేట్ సమీపంలో భూదాన్ భూముల్లో వందలాదిమంది పేదప్రజలు ఎనిమిది సంవత్సరాల క్రితం ఇక్కడ గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. గతంలో పలుమార్లు గుడిసెలు తొలగించేందుకు అధికారులు ప్రయత్నం చేశారు. అక్కడ నివసించే వారు ఆందోళన చేసిన కారణంగా గుడిసెలు తొలగింపు వాయిదాపడుతూ వచ్చింది. గతంలో పోలీసులను, అధికారులను స్థానికులు అడ్డుకోవడంతో తరువాయి 12లో

## కేరళ కాదు..

# ఇక 'కేరళం'

- రాష్ట్రం పేరు మార్పునకు కేంద్రమంత్రివర్గం తీర్మానం
- సాకారమైన వామపక్ష ప్రభుత్వ స్వప్నం



**న్యూఢిల్లీ:** కేరళం సాంస్కృతిక వైభవాన్ని చాటిచెప్పేవిధంగా రాష్ట్రం పేరును "కేరళం"గా మార్పు చేయాలన్న వామపక్ష ప్రజాస్వామ్య సంఘటన ప్రభుత్వ (ఎల్‌డిఎఫ్) స్వప్నం ఎట్టకేలకు సాకారమైంది. ఇప్పటివరకూ కేరళగా పిలుస్తున్న రాష్ట్రం పేరును "కేరళం"గా మార్పు చేస్తూ కేంద్ర మంత్రివర్గం సోమవారం తీర్మానం చేసింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ సారథ్యంలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం రాష్ట్రం పేరును మార్చాలని అనేకసార్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని కోరినప్పటికీ పట్టించుకోలేదు. చివరకు రాష్ట్రంలో ఎన్నికలు ముంచుకొస్తున్న తరువాయి 12లో

# ఉక్రేన్‌ను రష్యా విచ్ఛిన్నం చేయలేదు

### నాలుగేళ్ళు పూర్తిచేసుకున్న యుద్ధం
### సంపూర్ణ మద్దతు ప్రకటించిన యూరోపియన్ యూనియన్
### కొత్తగా 90 బిలియన్ యూరోల రుణ ప్రతిపాదన
### యుద్ధ మృతులకు నివాళులు



**కీవ్:** రష్యా తమ దేశాన్ని విచ్ఛిన్నం చేయలేదని, తమపై విజయం సాధించలేదని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ధీమా వ్యక్తం చేశారు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత యూరప్‌లో జరుగుతున్న సుదీర్ఘమైన అతిపెద్ద యుద్ధం (ఉక్రేన్‌లో) నాలుగేళ్ళు పూర్తిచేసుకుని ఐదో సంవత్సరంలోకి కాలు పెట్టింది. ఈ సందర్భంగా మంగళవారం ఉక్రేన్ వ్యాప్తంగా జరిగిన కార్యక్రమాల్లో ప్రజలు నాయకులు యుద్ధమృతులకు, సైనికులకు నివాళ్ళులు అర్పించారు. వారి సమాధులవద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి వారిని, వారి సేవలను స్మరించుకున్నారు. నాలుగేళ్ళయుద్ధంలో రెండు వైపులా 4.65 లక్షలమంది మరణించగా మొత్తంగా చూసినప్పుడు ఇరవైలక్షల కుటుంబాలకు చెందిన సైనికుల మరణాలు, గాయపడటంతోపాటు అనేకమంది జాడతెలియకుండా పోయారు. కమిషన్ చైర్మన్ ఉర్సులా వోందర్‌లేయన్ సహా 12మంది యూరప్ నాయకులు ఈ సందర్భంగా ఉక్రేన్ రాజధాని కీవ్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉక్రేన్‌కు యూరప్‌పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తుందని, అండదండగా ఉంటుందని ఆమె ప్రకటించారు. ఆమెతోపాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా కూడా ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఉక్రేన్‌కు పూర్తి మద్దతు తెలియజేశారు. పలు యూరప్ దేశాల నాయకులు కూడా ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా జెలెన్‌స్కీ మాట్లాడుతూ, ఈ యుద్ధ సమయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రేన్ పక్షమే వహించాలని అధ్యక్షుడు జెలెన్‌స్కీ కోరారు. సెక్యూరిటీ గ్యారంటీలను కూడా ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. అతిపెద్ద సైన్యం, ఎంతో గొప్ప ఆయుధాలున్న రష్యా దాడులను నాలుగు సంవత్సరాలుగా దేశం తట్టుకుని నిలబడిందన్నారు. ఈ యుద్ధంలో కేవలం 0.79 శాతం ఉక్రేన్ భూభాగాన్ని మాత్రమే స్వాధీనం చేసుకోగలిగిందని వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే బుద్ధిజీవుల సంస్థ నివేదికను కూడా ఆయన ప్రస్తావించారు. నాలుగేళ్ళయుద్ధంలో వెనక్కు తిరిగిచూస్తే దేశ స్వాతంత్ర్యాన్ని తాము కాపాడుకున్నామన్నారు. ఉక్రేన్ తన స్వయంప్రతిపత్తిని కోల్పోలేదన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ మూడవ ప్రపంయ యుద్ధం ప్రారంభించారని అందువల్ల తీవ్రమైన సైనిక, ఆర్థిక, ఆంక్షల ఒత్తిడి ద్వారా మాత్రమే ఈ యుద్ధాన్ని విరమింపజేయాల్సి ఉంటుందని జెలెన్‌స్కీ అన్నారు. ఉక్రేన్‌ను ఆక్రమించకుండా పుతిన్‌ను అడ్డుకుంటే అది ప్రపంచానికి విజయం కాగలదని, ఎందుకంటే పుతిన్ కేవలం ఉక్రేన్ ఆక్రమణతోనే ఆగిపోడని ఆరోపణలు చేశారు. కాల్పుల విరమణ ఒప్పందం పేరుతో తాము బలైపోదల్చుకోలేదని, రష్యాకు మూల్యం చెల్లించుకోదల్చుకోలేదన్నారు. మూడవ ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించడం ద్వారా ప్రపంచ ప్రజల జీవన గమనాన్ని మార్చేయాలని పుతిన్ కోరుకుంటున్నారన్నారు.

మరోవైపు బ్రిటన్ అధ్యక్షుడు స్టార్‌మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ కూడా తమ తమ స్థానాల నుండే సమావేశాలు నిర్వహించి ఉక్రేన్‌కు పూర్తి మద్దతు, ఆ దేశంపట్ల విశ్వాసం ప్రకటించారు. అదేవిధంగా 100 మిలియన్ యూరోల ఇంధన ప్యాకేజీని కూడా ఉక్రేన్‌కు అందజేసేందుకు ఉర్సులా వోందర్‌లేయన్ సిద్ధం చేశారు. ప్రజలు శీతాకాలంలో ఎలాంటి ఇంధన సమస్యలు లేకుండా ఉండేందుకు ఒక సమగ్ర ప్రణాళిక ఇందులో ఉంది. ఉక్రేన్‌లో రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత 2022 నుండి ఇప్పటివరకూ యూరోపియన్ కమిషన్ 194.9 బిలియన్ డాలర్ల మేరకు సహాయాన్ని అందించింది. ఇది కాకుండా ఇప్పుడు కొత్తగా మరో 90 బిలియన్ యూరోల రుణాన్ని కూడా యూరప్‌కు ప్రతిపాదించింది. ఈ మేరకు రాబోయే రెండేళ్ళపాటు సహాయం కొనసాగించేందుకు అంగీకారం కుదిరింది. ఇంధన భద్రత నిమిత్తం ఉక్రేన్ ఇప్పటికే యూరోపియన్ యూనియన్ నుండి మూడు బిలియన్ యూరోల సహాయం పొందింది.

# అతి తక్కువగా 10 శాతం సుంకమే అమలులోకి...

### కోర్టు తీర్పు ఉన్నా టారిఫ్‌లపై ప్రపంచవ్యాప్తంగా తొలగని అనిశ్చితి
### వాణిజ్య భాగస్వాముల నుండి ప్రతీకార ప్రమాదం!



**వాషింగ్టన్ :** అమెరికా సుప్రీంకోర్టు గడచిన శుక్రవారం ట్రంప్ టారిఫ్‌ల యుద్ధం–గందరగోళానికి తెర దించుతూ చరిత్రాత్మకమైన తీర్పు చెప్పినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా ఇంకా అనిశ్చితి తొలగిపోలేదు. మరోవైపు ట్రంప్ చెప్పినవిధంగా 1974 నాటి 122 చట్టం ప్రకారం రెండోసారి పెంచిన 15 శాతం సుంకాలు అమలులోకి రాలేదు. కోర్టు తీర్పు తర్వాత తక్షణ నిర్ణయంగా ప్రకటించిన 10 శాతం ప్రత్యామ్నాయ సుంకాలే మంగళవారం తెల్లారక ముందు నుండి (అర్ధరాత్రి 12 గంటలు) అమలులోకి వచ్చాయి. అతి తక్కువశాతం (10%) సుంకాలు అమలులోకి వచ్చినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అమెరికా భాగస్వామ్యదేశాలు చేసే ఎగుమతులకు సంబంధించిన గందరగోళం సమసిపోయిందనుకోవడం చాలా అసహజమైన విషయం కాగలదని విశ్లేషకులు చెబుతున్నారు. వైట్‌హౌస్ ప్రకటించిన అధికారిక డాక్యుమెంటు ప్రకారం, కోర్టు రద్దుచేసిన సుంకాల స్థానంలో మంగళవారం నుండి కేవలం 10 శాతం సుంకాలు మాత్రమే అమలులోకి వచ్చాయి. ఈ తక్కువ టారిఫ్‌ల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థలో పెరగుదల అత్యంత స్వల్పంగానే ఉంటుంది. ట్రంప్ కోరుకున్నవిధంగా 15 శాతం సుంకాలు ఎందుకు అమలులోకి రాలేదన్న విషయంపై ఇంకా స్పష్టత లేదు. ఇంత తక్కువ సుంకాలను వసూలు చేసేందుకు ట్రంప్ ఇష్టపడరు. మరోవైపు చమురు ధరలు, విలువైన బంగారం, వెండి ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇప్పటివరకూ వసూలు చేసిన టారిఫ్‌లను ఆయా దేశాలకు తిరిగి ఇచ్చేస్తారా? అనే విషయంపై ఎలాంటి స్పష్టతా లేదు. అనేక భాగస్వామ్యదేశాలు తమకు రావాల్సిన బాకీలను లెక్కలు వేసుకుంటున్నాయి. లేదా వాణిజ్యపరంగా సర్దుబాటు చేసుకోవాలనే ఆలోచనకు వస్తున్నాయి. అందువల్ల కోర్టుతీర్పు చెప్పినా అనిశ్చితిలో మార్పులేదు.

కోర్టు తీర్పు చెప్పిన వెంటనే అప్పటి వరకూ తెలియని ఒక చట్టాన్ని దుమ్ముదులిపి బయటకు తీసి 10 శాతం సుంకాలు విధించినట్లు ప్రకటించారు. ఆ మరునాడే శనివారం ఈ సుంకాలను పదిశాతానికి బదులుగా 15 శాతానికి పెంచినట్లు చెప్పారు. సెక్షన్ 122 ప్రకారం గరిష్టంగా 15 శాతం సుంకాలను మాత్రమే విధించే అవకాశం ఉంది. ఈ సుంకాలు 150 రోజులపాటు కాంగ్రెస్ ప్రమేయం లేకుండా అమలులో ఉంటాయి. ఆ తర్వాత వీటికి చట్టసభ ఆమోదం అవసరమవుతుంది. వాణిజ్యలోటు భర్తీ చేయాలంటే పదిశాతం సుంకాలు ఎంతమాత్రం సరిపోవని ట్రంప్ వాదిస్తున్నారు. "నాకు తెలిసీ, ఈ పదిశాతం సుంకం మరింత గందరగోళాన్ని, అనిశ్చితినీ పెంచుతుంది" అని పెట్టుబడి బ్యాంకు ఐఎన్‌జి విశ్లేషకుడు కార్సన్ బ్రజెస్కీ అన్నారు. వేగంగా మారుతున్న సుంకాలు, వ్యాపారాలపై వాటి ప్రభావం గురించి ఆయన ప్రస్తావిస్తూ, గత సంవత్సరం ఎక్కడ గందరగోళంలో బయలుదేరామో మళ్ళీ ఇప్పుడు అదే గందరగోళ అనిశ్చితికి వచ్చిచేరాం" అన్నారు. ఇప్పటివరకూ భారీస్థాయిలో పెంచిన సుంకాలు చెల్లించిన అమెరికా వాణిజ్య భాగస్వాముల నుండి ప్రతీకార ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవానికి సుంకాల యుద్ధం, ప్రతీకార ప్రమాదం గతంకంటే ఇప్పుడే ఎక్కువగా పొంచి ఉందన్నారు. 1977 ఐఇఇపిఎ (ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్ యాక్ట్) కింద ట్రంప్ ప్రభుత్వం ఇప్పటికే 130 బిలియన్ డాలర్లకంటే ఎక్కువమొత్తంలో సుంకాలను వసూలు చేసింది.

**వసూలు చేసిన టారిఫ్‌లు తిరిగివ్వండి**
**ట్రంప్ యంత్రాంగంపై ఫెడెక్స్ కేసు**

అమెరికా ఆర్థిక విశ్లేషకులు భయపడినంతా జరుగుతోంది. ట్రంప్ ఇప్పటివరకూ వసూలు చేసిన పెంచిన టారిఫ్‌లను తిరిగి చెల్లించాలని కోరుతూ మెల్లిగా దావాలు మొదలయ్యాయి. ఫెడెక్స్ సంస్థ ఈ మేరకు ట్రంప్ యంత్రాంగంపై అమెరికా అంతర్జాతీయ వాణిజ్య న్యాయస్థానంలో కేసు దాఖలు చేసింది. ట్రంప్ పెంచిన సుంకాలు చెల్లవని సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత ఆ తీర్పును ఉటంకిస్తూ, తాము చెల్లించిన సుంకాలను తిరిగివ్వాలని ఫెడెక్స్ కోరింది. దీనికి ప్రతిపక్ష డెమోక్రాట్స్ చట్టసభ్యులు కూడా మద్దతు ఇస్తున్నారు. చిన్న సంస్థలు మనుగడ సాగించాలంటే ట్రంప్ ప్రభుత్వం ఆ టారిఫ్‌లను తిరిగి చెల్లించి వాటికి సహాయం చేయాల్సిందేనని వారు పేర్కొన్నారు. భారీ సుంకాలు చెల్లించిన వారికి ఆ సుంకాలను తిరిగి చెల్లించే విషయాన్ని సుప్రీంకోర్టు ప్రస్తావించలేదని, ఆ సమస్యను కోర్టు పరిష్కరించలేదని, దీనిపై స్పష్టత ఇవ్వాలని ఫెడెక్స్ కోరింది.

# 13 నుంచి సమ్మెకు సై

(మొదటి పేజీ తరువాయి)

ఆర్‌టిసి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు చేస్తున్నారని అన్నారు. ఆర్‌టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే 'బస్ కా పయ్యా నహీ చలేగా' అని, ఒక్కసారి రోడ్లపై ఆర్‌టిసి రథ చక్రాలు ఆగిపోతే, ఈ రాష్ట్ర రథ చక్రాలు ఆగిపోతాయని కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆర్‌టిసి సిబ్బందికి ఏ కష్టం వచ్చినా కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, వాటిని అమలు చేయకుండా విస్మరించడం దారుణమన్నారు. ఆర్‌టిసికి ఉద్యోగులకు కావాల్సింది ప్రభుత్వం ఇచ్చి తీరాల్సిందేనని, ప్రభుత్వంలో ఆర్‌టిసిని విలీనం పూర్తి చేస్తే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చరిత్రలో స్థిర స్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాష్ట్రంలో బ్రహ్మాండమైన పాలన కొనసాగుతుందని ముఖ్యమంత్రి ప్రకటించడం కాకుండా కార్మికుల కష్టాలు తీర్చడమే నిజమైన ప్రజాపాలన అన్నారు. మార్చి 16 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఆర్‌టిసి కార్మికుల సమస్యలపై సిఎంతో చర్చిస్తానని, అసెంబ్లీలో సమస్యపై గళమెత్తుతానని కార్మికులకు హామీ ఇచ్చారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయాలని సుమారు 54 రోజులు సమ్మె చేశారని గుర్తు చేశారు. ఆ సమయంలో ఖమ్మంలో శ్రీనివాస్‌రెడ్డి అనే కండక్టర్ మరణించారని, అప్పుడు అన్ని పార్టీలు ఏకమై పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించామని తెలిపారు. అయినప్పటికీ అప్పటి ప్రభుత్వం ఆర్‌టిసి సమస్యలు పరిష్కరించకుండా, కార్మికుల గళం వినిపించకుండా యూనియన్లను కూడా రద్దు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనియన్లు లేకుండా చేసే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని నిలదీశారు. సజ్జనర్‌ను ఆర్‌టిసి ఎండిగా నియమించినప్పుడు ఆయనకు ఎన్‌కౌంటర్‌లు చేయడం తెలుసు కానీ, కార్మికుల కష్టసుఖాలు తీర్చడం తెలియదని సిఎంను నిలదీశానని చెప్పారు. బిఆర్‌ఎస్ హయంలో ఆర్‌టిసి కార్మికులు సమ్మెలో ఉన్న సమయంలో, హుజురాబాద్ ఉప ఎన్నిక సందర్భంగా తాము బిఆర్‌ఎస్ పార్టీకి మద్దతు ఉపసంహరించుకున్నామని గుర్తు చేశారు. కార్యక్రమానికి రాజకీయ నాయకుడిగా రాలేదని, కార్మిక సంఘాల నాయకుడిగా వచ్చానని కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు.

**ఆర్‌టిసి కార్మికులు యుద్ధానికి సిద్ధం కావాలి**

ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికులు ఉద్యమ సైనికులని, రేపటి రోజున కవాతు నిర్వహించాలన్నా, కదన రంగంలోకి దూకాలన్న ఈ సైన్యం సిద్ధంగా ఉండాలని అన్నారు. ఫిబ్రవరి 24 ఆర్‌టిసి కార్మికుల రోజు అని, ఈ నిరసన చూసి అయిన ప్రభుత్వం ఆర్‌టిసి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరారు. తుపాకి రాముడు కెసిఆర్ అయితే, ప్రస్తుత సిఎం రేవంత్‌రెడ్డి మాటలతో కోటలు కడుతున్నారని విమర్శించారు. రవాణా శాఖ మంత్రి కూర్చున్న సీటు కూడా ఆర్‌టిసి కార్మికులు ప్రత్యేక తెలంగాణ కోసం కొట్లాడి సాధించిన సీటు అని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్‌రెడ్డి ఒక్క కొత్త బస్సు కొనుకుండా, ఒక్క సిబ్బందిని నియమించకుండా, ఒక్క కొత్త డిపో నిర్మించకుండా నిర్లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. గత బిఆర్‌ఎస్ హయంలో సమ్మె చేయనియకుండా అనేక ఇబ్బందులు సృష్టించారని, డిస్మిస్ చేస్తామని బెదిరించారని, అయిన భయపడకుండా సమ్మె చేశామని గుర్తు చేశారు. ఆర్‌టిసిలో యూనియన్లు లేకుండా చేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వంలో లేకుండా చేశామని, కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి మరోసారి అధికారంలోకి రావాలనుకుంటే ఆర్‌టిసి సమస్యలు వెంటనే పరిష్కరించాలని వెంకన్న డిమాండ్ చేశారు. ఆర్‌టిసి కార్మికుల నోటి మాట అన్ని మీడియాల కంటే పవర్ ఫుల్ అని, బాంబుల కంటే బలమైన శక్తి కార్మికుల ఐక్యత అని నొక్కి చెప్పారు. జెఎసి వైస్ చైర్మన్ ఎం.థామస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్‌టిసి ఉద్యోగులకు 2017 వేతన సవరణ ఇచ్చారని, కానీ ఆ వేతన సవరణకు సంబంధించిన ఎరియర్స్ నేటివరకు చెల్లించలేదన్నారు. ఆ వేతన సవరణలో జరగాల్సిన అలవెన్స్‌లు, బెనిఫిట్స్ పెంచకపోవడం చాలా విచారకరమని తెలిపారు. పాత అలవెన్స్‌లే ఇవ్వటం వల్ల ఆర్‌టిసి కార్మికులకు ఆర్థిక నష్టం జరిగిందని వివరించారు. 2017 లో రిటైరైన కార్మికులకు ఫిక్సేషన్లు జరిగినా నేటివరకు వారికి సెటిల్‌మెంట్స్ చేయలేదన్నారు. 2021 వేతన సవరణ చేసి, 30 శాతం ఫిట్‌మెంట్ తో ఆర్‌టిసి కార్మికులకు అందజేయాలని థామస్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఛలో సెక్రటేరియట్ సందర్భంగా సమావేశం ముగిసిన తరువాత కార్మిక సంఘాల నాయకులు మూకుమ్మడిగా ఇందిరా పార్కు వేదిక నుండి ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించడానికి సెక్రటేరియట్‌కు బయలుదేరగా పోలీసులు అడ్డుకుని వారిని అక్కడే నిలిపివేశారు.

అ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ ఎండి.మౌలానా (ఎన్ఎంయు), కోకన్వీనర్లు కె.యాదయ్య (బికెయు), ఎస్.సురేష్ (బిడబ్ల్యుయు), బి.యాదగిరి (కెపి)తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుంచి వేలాది సంఖ్యలో కార్మికులు హాజరయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు చేసిన నినాదాలతో ఇందిరాపార్కు పరిసరాలు దద్దరిల్లాయి.

### ఆర్‌టిసి కార్మికుల సమస్యలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి : మంత్రి పొన్నం

ఆర్‌టిసి కార్మికుల సమస్యలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయనీ, కార్మికులంతా సహకరించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఆర్‌టిసి ఉద్యోగుల చలో సెక్రటేరియట్ నిరసన కార్యక్రమంపై ఆయన స్పందిస్తూ 'ఆర్‌టిసి కార్మికులు అందరూ నా కుటుంబ సభ్యులు, ఈ ప్రభుత్వ భాగస్వామ్యులు. ఆర్‌టిసి విలీనం, కార్మిక సంఘాల గుర్తింపు అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. మిగతా అన్ని అంశాలు ఆర్‌టిసి ఆర్థిక పరిస్థితి దృశ్య ఒక్కొకటిగా నెరవేరుస్తున్నాం. ఆర్‌టిసి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్న. నేను మీ మంత్రిగా, మీ కుటుంబ సభ్యుడిగా, తెలంగాణ ఉద్యమ భాగస్వామిగా ఏ సమస్య అయినా చర్చించి మాట్లాడుకుందాం. ఆందోళనలు, ప్రేరేపిత నిరసనలు జరగకుండా సంస్థను కాపాడుకుంటూ, ప్రయాణికులకు సౌకర్యాలు కల్పిస్తూ సంస్థ పురోగతికి కార్మికుల సంక్షేమానికి కృషి చేద్దాం. నేను మీతో కలిసి ఉన్న విద్యార్థి నాయకుడిగా, కార్మికుల సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా మీకు విశ్వాసం ఇస్తున్న. మీ సమస్యలు చెప్పుకోవడానికి మీ కుటుంబ పెద్దగా మా డోర్స్ ఎల్లవేళల తెరిచి ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నా మాటగా చెప్పమన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికుల సంక్షేమం సంస్థ పురోగతి, ప్రయాణికుల సౌకర్యం మూడు ఎజెండాల మీద పని చేస్తుంది' అని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎల్‌మంచో డ్రగ్స్ ముఠాలో 34 మంది హతం

### దేశవ్యాప్త హింసలో 62 మంది మృతి

**టపాలా :** పేరుమోసిన ప్రపంచ మాదక ద్రవ్యాల ముఠా నాయకుడు ఎల్‌మంచో(59)ను కాల్చిచంపిన తర్వాత మెక్సికోలో దేశవ్యాప్తంగా 30రాష్ట్రాలలో చెలరేగిన హింసాకాండలో మొత్తం 62మంది మరణించారు. ఐతే 48 గంటల తర్వాత దేశంలో తిరిగి ప్రశాంత పరిస్థితి ఏర్పడిందని పోలీసులు ప్రకటించారు. జలిస్కోలోని తపాలాలో ఎల్‌మంచో అలియాస్ నెమెసియో ఒసేగురా సెర్వెంటస్‌ను ఆదివారం సైనిక దళాలు కాల్చి చంపిన తర్వాత అతడి సహచర డ్రగ్‌ముఠా కార్యకర్తలు రెచ్చిపోయి దేశంలో బీభత్సం సృష్టించారు. ఈ నేపథ్యంలో సైనికులు 34మంది డ్రగ్ ముఠా చిన్నస్థాయి నాయకులను కూడా హతమార్చారు. ఈదాడిలో 27మంది సైనికులు కూడా హతులయ్యారు. జాలిస్కో న్యూజనరేషన్ కార్టెల్ (జిఎన్‌జిసి) నాయకుడుగా చెలామణీ అవుతున్న ఎల్‌మెంచోను అమెరికా ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించింది. మాదకద్రవ్యాలు ప్రధానంగా ఫెంటాలిన్, కొకైన్ రవాణాను అమెరికా సహా అనేక దేశాల్లోకి విస్తారంగా సరఫరా చేయడంలో దిట్ట. అతడివెనుక వాస్తవంగా ఎవరున్నారనేది ఇప్పటికీ రహస్యంగానే మిగిలిపోయింది. మెక్సికో మిచోవాకన్‌లోని ఎన్‌సరెంజో అనే గ్రామంలో జన్మించిన ఎల్‌మంచో రెండు దశాబ్దాలుగా అంతర్జాతీయ స్థాయిలో ఈ మాదక ద్రవ్యాల రవాణా కార్యకలాపాలను నిర్వహిస్తూ డ్రగ్‌లార్డ్‌గా మారాడు. మెక్సికోపై అమెరికా ఒత్తిడి పెరగడంతో డ్రగ్‌లార్డ్‌పై మెక్సికోసైన్యం నిఘా పెట్టింది. అమెరికా ఇంటిలిజన్స్ వర్గాలు ఇచ్చిన సమాచారం ప్రకారం ఎల్‌మెంచో ప్రియురాలిపై రక్షణవర్గాలు నిఘా వేశాయి. అతడి ప్రియురాలికి నమ్మకస్తుడైన వ్యక్తితో కలిసి ఆమె గడచిన శుక్రవారం ఎల్‌మంచోను కలిసేందుకు వెళ్ళింది. అదే అదనుగా సైన్యం భారీ ఎత్తున తపాల్పాలోని అతడి స్థావరాన్ని చుట్టుముట్టి కాల్పులు ఆపరేషన్ చేపట్టి అతడిని హతం చేసింది. మెక్సికో రక్షణమంత్రి రికార్డో ట్రెవిల్లా ఈ నిఘా వ్యవహారాన్ని మీడియాకు చెప్పారు.

# ఇళ్ల కూల్చివేత (మొదటి పేజీ తరువాయి)

అధికారులే వెనుదిరిగారు. ఈసమయంలోనే గుడిసెలు వేసుకున్న కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అధికారులు విద్యుత్ సౌకరం నిలిపివేశారు. ఏంజరిగిందో, ఎవరి నుంచి ఆదేశాలు వచ్చాయో కాని తెల్లవారుఝామున ఖమ్మం కొత్త గూడెం తోపాటు ఇతర జిల్లాలకు చెందిన సుమారు పదిహేను వందల మంది పోలీసులు తెల్లవారుఝామునుంచే ఇక్కడ మోహరించారు. వీరికితోడు కార్పోరేషన్, రెవిన్యూ అధికారులు ఇక్కడకు చేరుకున్నారు. గుడిసెల తొలగింపు స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. యువకులు, మహిళలు కర్రలతో అధికారులను అడ్డగించే ప్రయత్నం చేశారు. అధికారులు ఖాళీచేసేందుకు కొంతసమయం ఇవ్వడంతోపాటు చాలా సమన్వయం పాటించారు. ట్రాక్టర్లద్వారా వారు ఏర్పాటుచేసుకన్న నివాసాల్లోకి సామానులను ఇతర ప్రాంతాలకు తరలించారు. తర్వాత నివాసాలను కూల్చివేశారు. నిర్వాసితులు కేకలు, అరుపులు, రోదలతో ఈప్రాంతం ప్రతిధ్వనించింది. తామె భూదాన్ భూముల్లో నివాసాలను ఏర్పాటుచేసుకుని జీవిస్తున్నామని ప్రభుత్వం తమపట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయం చూపకుండా దౌర్జన్యంగా కూల్చివేశారని బాదితులు తెలిపారు. ఇది ఇలా ఉండగా ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని పలుమార్లు హెచ్చరించామని అయినా వారు స్పందించకపోవడంతో ఖాళీ చేయించక తప్పలేదన్నారు.

**ప్రత్యామ్నాయం స్థలాను కేటాయించాలి సిపిఐ**

నిర్వాసితులతో స్థానికేతరులను గుర్తించి ప్రత్యామ్నాయంగా నివాస స్థలాలను కేటాయించాలని సిపిఐ ఖమ్మం జిల్లా సమితి డిమాంగ్ చేసింది. ఈమేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయింపు పై ఆలోచన చేసి పేదలకు హామి ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుద్ధాన్ని తలిపిచేరీతిలో భయభ్రాంతులకు గురిచేయాలిసిన అవసరం లేదని సురేష్ అన్నారు.

**గుడిసెల తొలగింపు అమానుషం బిఆర్‌ఎస్**

గుడిసెల తొలగింపును అమనుషచర్యగా బిఆర్‌ఎస్ పార్టీ పేర్కొంది. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీమంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీఎంపి నామా నాగేశ్వరరావు ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించాలని డిమాండ్ చేశారు. గుడిసెల తొలగించడమేనా ప్రజా ప్రభుత్వం అంటే అని ప్రశ్నించారు.

# జెన్‌కో ఆర్టిజన్ కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలి

### టిజి జెన్కో సిఎండి ఎస్.హరీష్‌కు ఎఐటియుసి వినతి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ జెన్‌కో పనిచేయుచున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఎఐటియూసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం నరసింహ నేతృత్వంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రతినిధుల బృందం మంగళవారం టిజిజెన్‌కో సిఎండి హరీశ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్‌లో ఉన్నట్టుగా గ్రేడ్ మార్పు చేయడంతో పాటు విద్యార్హతలను బట్టి ఆర్టిజన్ లను కన్వెర్షన్ చేసి,రెగ్యులర్ ఉద్యోగుల మాదిరి లీవ్ బెనిఫిట్స్, ఎంక్యాషమెంట్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్‌రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లం ఓదెలు, కెటిపిపిరీజినల్ ప్రెసిడెంట్ కోల శ్యామ్, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగినేని ధర్మారావు, రీజినల్ ప్రధాన కార్యదర్శి గోపిరెడ్డి కిరణ్ పాల్గొన్నారు.

# వ్యతిరేకం (మొదటి పేజీ తరువాయి)

యుద్ధ నిర్ణయం ప్రధాని తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రధాని స్పందించలేదని, ఆర్మీ చీఫ్‌ను ఒంటరిగా వదిలేశారని రాహుల్ వ్యాఖ్యానించారు. యుద్ధం చేయాలా వద్దా అన్నది రాజకీయ నిర్ణయమని, అది సైన్యానికి మోపలేమని స్పష్టం చేశారు.

**వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా అమెరికాతో ఒప్పందం!**

ఇక ఇండో– యూఎస్ ట్రేడ్ ఒప్పందంపై కూడా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాతో కుదిరిన ఈ ఒప్పందం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకమని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ఉందని చెప్పారు. ఐదు నెలల పాటు వ్యవసాయ ఉత్పత్తుల అంశం కారణంగా ఈ ఒప్పందం నిలిచిపోయిందని, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వం కూడా అంగీకరించలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్లి నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఫోన్ చేసి ఒప్పందానికి సిద్ధమని చెప్పారని ఆరోపించారు.

**ఎప్‌స్టీన్ ఫైళ్ల వెనుక అనుమానాలు**

'నాలుగు నెలలు ఏమీ జరగలేదు. ఒక్కసారిగా ప్రధాని కాల్ చేసి రైతులను అమ్మేశారు. గార్మెంట్ రంగాన్ని కూడా నష్టపరిచారు. దేశ డేటాను అమెరికాకు అప్పగించారు' అంటూ విమర్శించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రధానికి సవాల్ విసిరారు. అమెరికాలో ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన లక్షల ఫైళ్లు ఉన్నాయని, అవి వెలుగులోకి రాకపోవడం వెనుక కూడా అనేక అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అదానీ పేరే వినిపిస్తోందని, ఆ సంస్థ కేవలం కంపెనీ కాదని, బిజెపి ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా మారిందని ఆరోపించారు. 'అమెరికా సుప్రీంకోర్టు నిర్ణయం తర్వాత ఇతర దేశాలు యుఎస్‌తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. కానీ ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఈ వేదిక నుంచి నేను మోదీని సవాలు చేస్తున్నా. అమెరికా సుప్రీంకోర్టు ఈ ఒప్పందంపై తీర్పు ఇచ్చిన తర్వాత, అమెరికాతో ఒప్పందాన్ని రద్దు చేయండి. ట్రంప్ ఒత్తిడి కారణంగా ఆయన ఒప్పందాన్ని రద్దు చేయలేరు. భారత్‌లో అత్యధిక జనాభా, అత్యధిక డేటా ఉంది. కానీ ప్రధాని మోదీ మన డేటా మొత్తాన్ని అమెరికాకు ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఒత్తిడి లేకపోతే, ఆయన ఇలా చేసి ఉండేవారు కాదు. తన ఇమేజ్‌ను, రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవడానికి ఆయన భారతదేశాన్ని అమ్మేశారు' అని రాహుల్ ఆరోపించారు.

**ప్రజలతో కలిసి పోరాటం**

పార్లమెంటరీ వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది తొలిసారి లోక్‌సభ ప్రతిపక్ష నేతకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని తెలిపారు. లోక్‌సభలో ప్రసంగం ప్రారంభించగానే అడ్డుకున్నారని, తన మాట వినిపించనివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలు, జాతీయ భద్రత, ప్రజాస్వామ్య వ్యవస్థ అంశాల్లో కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. దేశ ప్రయోజనాల కంటే వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలు ముందుకు రావొద్దని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# జనజీవన స్రవంతిలోకి..

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా, ముక్కిడి సాంబయ్య అలియాస్ సుదర్శన్ ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యులుగా, శేఖర్ అలియాస్ మంగ్తు, జోడి రత్నాబాయ్ అలియాస్ సుజాత (గణపతి భార్య), నక్క సుశీల అలియాస్ రేలా, అనిల్ కుమార్ అలియాస్ భగత్ సింగ్, రంగబోయిన భాగ్య అలియాస్ రూపి, కాశిపోగు భవాని అలియాస్ సుగుణ, కుజం ఇరవల్‌లు కూడా త్వరగా అజ్ఞాతం వీడి బయటకు రావాలని శివధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం కింద దేవ్‌జీకి, మల్ల రాజిరెడ్డిలకు రూ.25 లక్షల చొప్పున డిడిలను అందించారు. అలాగే బడే చొక్కారావు, నూనె నరసింహారెడ్డిలకు రూ.20 లక్షల చొప్పున డిజిపి అందించారు. మావోయిస్టు పార్టీకి ప్రస్తుతం కార్యదర్శిగా ఎవరూ లేరని, అయితే కేంద్ర నాయకత్వం సమావేశం జరగకపోవడంతో దేవ్‌జీ ఎన్నిక వాయిదా పడిందని డిజిపి తెలిపారు.

**ఎస్ఐబి రికార్డు**

కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) తీసుకున్న చొరవతో అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు పార్టీకి చెందిన మొత్తం 544 మంది పోలీసుల ముందు లొంగిపోయారని డిజిపి శివధర్‌రెడ్డి వెల్లడించారు. వీరిలో నలుగురు సెంట్రల్ కమిటీ సభ్యులు, 15 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు , 25 మంది డివిజనల్ కమిటీ కార్యదర్శులు, 63 మంది ఏరియా కమిటీ సభ్యులు, 437 మంది పార్టీ సభ్యులు ఆయుధాలు వీడి తమ కుటుంబాలతో కలిసి శాంతియుత జీవితం గడపాలని నిర్ణయి ంచుకుని తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయారని తెలిపారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్‌కుమార్‌తో పాటు ఎస్ఐబి ఐజి బి.సుమతిని డిజిపి శివధర్‌రెడ్డి అభినందించారు.

**రాజకీల్లోకి వస్తా : దేవ్‌జి**



ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి సంబంధించిన విషయాలు ఇప్పుడే చెప్పలేమని దేవ్‌జి అన్నారు. డిజిపి ఎదుట సరెండర్ అయిన దేవ్‌జి మాట్లాడుతూ మావోయిస్టు పార్టీకి సంబంధించి త్వరలో అన్నింటికి సమాధానం చెబుతామన్నారు. రాజకీయాలకు వస్తానని, చట్టపరిధిలో ప్రజాసమస్యలపై పోరాటాలు చేస్తామని ప్రకటించారు. తన రాజకీయ జీవితంలో సమస్యలు రావొద్దని, అందుకే ఈ వేదిక ద్వారా ఏం చెప్పడం లేదన్నారు. అనారోగ్య కారణాల వల్లే తాను అజ్ఞాతం వీడుతున్నానని, వ్యక్తిగత జీవితాన్ని కొనసాగించేందుకు బయటకు రాలేదన్నారు.

**మావోయిజానికి చావులేదు : రాజిరెడ్డి**



మావోయిజం ఎప్పుడూ ముగియదని, ప్రపంచవ్యాప్తంగా మావోయిజం అభివృద్ధి చెందుతూనే ఉంటుందని మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ అన్నారు. తమ సిద్ధాంతాలకు అనుగుణంగా అవకాశాల మేరకు ప్రజల సమస్యలపై పోరాడుతామన్నారు. ఇంత కాలం ఏదైతే రాజకీయాలు, సిద్ధాంతాలు చెబుతూ ప్రజలను సంఘటితం చేశామో ఆ అవగాహనను తొలగించుకోబోమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారుల పిలుపు మేరకు తాము లొంగిపోయామని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామన్నారు. అవకాశం వచ్చిన మేరకు ప్రజాపోరాటాల వెనుక ఉంటామని హామీ ఇస్తున్నామన్నారు. అజ్ఞాతం వీడిన మేము నలుగురం కూడా అనుకుని బయటకు రాలేదని, వీటి వెనుక అనేక కారణాలు ఉంటాయన్నారు. తమకు కొన్ని సందేహాలు ఉన్నాయని, వాటిని ప్రభుత్వంతో చర్చించి మిగతా మావోయిస్టులకు ఏం సందేశం ఇవ్వాలనేది తాము నిర్ణయించుకుని బహిరంగ పరుస్తామన్నారు.

**దశాబ్దాలుగా అజ్ఞాత జీవితమే...**

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీని వీడి జనజీవన స్రవంతిలో చేరిన నలుగురు అగ్ర నేతలు దశాబ్దాలుగా అజ్ఞాత జీవితం గడిపారు. లొంగిపోయిన ఈ నలుగురిలో ఒక్కొక్కరికి ఒక్కో చరిత్ర ఉంది. వీరందరు కూడా ఆర్ఎస్‌యు విద్యార్థి సంఘం నుంచే విప్లవ బాట పట్టి మావోయిస్టు పార్టీలో అగ్ర నేతలుగా ఎదిగారు.

**ఆర్ఎస్‌యు ద్వారా ఉద్యమంలోకి దేవుజి**

జగిత్యాల జిల్లాకు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజి (62) సుమారు 44 సంవత్సరాలుగా అజ్ఞాత జీవితం గడిపారు. పార్టీలో అత్యున్నత స్థాయి నేతల్లో ఒకరైన ఇతను కోరుట్లలో ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలోనే ఆర్ఎస్‌యు ద్వారా ఉద్యమాల్లో ప్రవేశించారు. 1982లో సిపిఐ (ఎంఎల్) పీపుల్‌వార్‌లో చేరి దండకారణ్య ప్రాంతంలో ఆయుధ దళాల్లో పనిచేశారు. దళ కమాండర్‌గా చేరి డివిజనల్, జోనల్ కమిటీల్లో కీలక బాధ్యతలు చేపట్టారు. 2001లో సెంట్రల్ కమిటీ సభ్యుడు (సిసిఎం) సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారు. 2017లో పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, పార్టీ అధికార ప్రతినిధిగానూ వ్యవహరించారు. ఆయన భార్య సృజన (మావోయిస్టు నేత) 2020లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు.

**1970 నుంచే ఉద్యమంలోకి రాజిరెడ్డి**

పెద్దపల్లి జిల్లాకు చెందిన మల్ల రాజిరెడ్డి అలియాస్ సత్తామ్ (76) సుమారు 46 సంవత్సరాలుగా అజ్ఞాత జీవితం గడిపారు. 1970లలో విద్యార్థి ఉద్యమాల ద్వారా విప్లవ భావజాలం అందిపుచ్చుకుని ఆర్ఎస్‌యు కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఆ తరువాత మావోయిస్టు ఉద్యమంలో చేరి పలు కేసుల్లో అరెస్టులు, జైలు జీవితం అనంతరం మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లారు. దండకారణ్య ప్రాంతంలో కీలక బాధ్యతలైన రాష్ట్ర కమిటీ సభ్యుడు, సెంట్రల్ కమిటీ సభ్యుడు, సౌత్ వెస్ట్ రీజినల్ బ్యూరో ఇన్‌చార్జ్‌గా మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ ప్రాంతాలపై మార్గదర్శక బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన మొదటి భార్య కూడా గతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందారు.

**1998 నుంచే పీపుల్స్ వార్‌లో చేరిన బడే చొక్కారావు**



ములుగు జిల్లాకు చెందిన బడె చొక్కా రావు అలియాస్ దామోదర్, జగన్ (47) కూడా అందరిమారిదిగానే విద్యార్థి దశలోనే ఆర్ఎస్‌యులో చేరారు. సుమారు 28 సంవత్సరాలుగా అజ్ఞాత జీవితం గడిపారు. బంధువు ప్రోత్సాహంతో 1998లో పీపుల్స్ వార్‌లో చేరారు. మొదట దళ సభ్యుడు తరువాత కమాండర్, ఏరియా కమిటీ నాయకత్వంలో రానిచ్చాడు. ఆ తరువాత డివిజనల్ కమిటీ సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, సైనిక వ్యవహారాల ఇన్‌చార్జ్ 2025లో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. ఆయన ఇద్దరు భార్యలు కూడా మావోయిస్టు కార్యకర్తలు. ఒకరు ఎన్‌కౌంటర్‌లో మృతి, మరొకరు జైలులో ఉన్నారు.

**ఎల్ఎల్‌బి చదివి ఉద్యమంలోకి నూనె నరసింహారెడ్డి**



గుంటూరు జిల్లాకు చెందిన నూనె నరసింహ రెడ్డి అలియాస్ గంగన్న (62) సుమారు 36 సంవత్సరాలుగా అజ్ఞాత జీవితం గడిపారు. బిఎస్‌సి పూర్తిచేసి నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బి చదువుతున్న సమయంలో విద్యార్థి ఉద్యమాల ద్వారా మావోయిస్టు భావజాలంతో మావోయిస్టు ఉద్యమంలో ప్రవేశించారు. మొదట ఆర్ఎస్‌యు ద్వారా పార్టీలో చేరి ఆయుధ దళాల్లో బాధ్యతలు, ఏరియా కమిటీ, డివిజనల్ కమిటీ బాధ్యతలు, అరెస్టులు, విడుదలలు అనంతరం మళ్లీ ఉద్యమంలో చేరిక ఆంధ్ర–ఒడిశా సరిహద్దు ప్రత్యేక జోన్‌లో పనిచేస్తూ స్టేట్ కమిటీ సభ్యుడిగా ఎదిగారు. ఆయన భార్య కూడా మావోయిస్టు కార్యకర్త ఒక దశలో అరెస్ట్ అయి ప్రస్తుతం సాధారణ జీవితం గడుపుతున్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

## ప్రధాని మోదీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశ పౌరులంతా సంఘటిత కావాలి : ఇటి నరసింహ్మా




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారతదేశంలో నివసించాలంటే ఆర్‌ఎస్ఎస్ అనుమతి అవసరం అనేలా నీచ రాజకీయాలకు ఆజ్యం పోస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశ పౌరులంతా సంఘటితంగా ఉద్యమించేందుకు దేశ యువత రాజకీయాల్లోకి రావాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి నర్సింహ్మా పిలుపునిచ్చారు. అఖిలభారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) రాష్ట్ర కార్యవర్గ సమావేశం హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్‌లో మంగళవారం జరిగింది. ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లాఖాద్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఈటి నరసింహ్మా మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల మునాయిదా ప్రకటించిన నరేంద్ర మోదీ ఇచ్చిన మాటా ప్రకారం ఈ 12 ఏళ్లలో 24 కోట్లు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా, ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మరోవైపు ప్రధానమంత్రి మోదీ దేశ ప్రజల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ ఆర్‌ఎస్ఎస్ భావజాలాన్ని బలవంతంగా దేశంలో మత ఉన్మాదం అనే కాషాయ విషబీజాలను విద్యార్థులు, యువత మెదళ్లలో చొప్పించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనిఆరోపించారు. అందుకే ఈ మధ్య కాలంలో చరిత్రను వక్రీకరించి సినిమాలు తీస్తున్నారని, ఇవి సమాజానికి హానికరమన్నారు. దేశ ప్రజలు చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ అనేకసార్లు యువత తనలా తయారుకావాలని అంటున్నారు, కానీ మోదీలా మారాలంటే దేశ సమైక్యతను దెబ్బతీసే విధానాలను అనుసరించి మత ఉన్మాద రాజకీయాలను ప్రోత్సహించడమేనని, ఈ విధానాలను దేశ యువత అంగీకరించడానికి సిద్ధంగా లేరని వారు ఉద్ఘాటించారు. అందుకే ఎఐవైఎఫ్ యువతను మంచి సమాజం వైపు సన్నద్ధం చేయడానికి కృషి చేస్తున్నదని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజాస్వామ్యయుతంగా అమలు కోసం పోరాటాలను ఉధృతం చేస్తుందని తెలిపారు.

ఈ సమావేశంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ బిజ్జ శ్రీనివాసులు, టి.సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, యుగంధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ మహమూద్, సల్మాన్‌బేగ్, పి. శివకుమార్, ఎల్లంకి మహేష్,మార్కపూరి సూర్య, మానస్ కుమార్, సురేందర్, మస్క సుధీర్, వెంకటేష్, మధుకర్, జెట్టి శ్రీను,శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఇటీవల జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్‌గా గెలుపొందిన ఎఐవైఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి మార్కపూరి సూర్యను ఈటి.నర్సింహా శాలువా, మెమెంటోతో సత్కరించారు.



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో సిపిఐ విజయం పట్ల మగ్దూమ్‌భవన్‌లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేస్తున్న ఎన్‌ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.జ్యోతి, నాయకులు ఎస్.ఛాయాదేవి, ఫైమీద జె.లక్ష్మి , పడాల నళిని, రాష్ట్ర మహిళా ఫోరం ప్రధాన కార్యదర్శి ప్రేమ్ పావని, మంజుల తదితరులు

# నేడు టిజి పిఇసెట్-2026 నోటిఫికేషన్

## మార్చి 2వ తేదీ నుంచ దరఖాస్తులు

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో బిపిఇడి,డిపిఇడి కోర్సులలో ప్రవేశాలకు నిర్వహించే తెలంగాణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టిజి పిఇ సెట్2026) నోటిఫికేషన్ బుధవారం వెలువడనుంది. మార్చి 2వ తేదీ నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. 2026 27 విద్యా సంవత్సరానికి గాను టిజి పిఇ సెట్ 2026 పరీక్షను కరీంనగర్‌లోని శాతవాహన విశ్వ విద్యాలయం పరీక్షను నిర్వహించనుంది. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు విశ్వవిద్యాలయ అధికార వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మార్చి 2వ తేదీ నుంచి ఆలస్య రుసుము లేకుండా మే 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి. మే 31 నుంచి జూన్ 3వ తేదీ వరకు కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయంలో పరీక్ష తేదీలు (శారీరక సామర్థ్య, నైపుణ్య పరీక్షలు) నిర్వహించనున్నారు.

# హైదరాబాద్‌లో మాజీ సర్పంచ్‌ల నిరసన

## పెండింగ్ బిల్లుల చెల్లింపునకు జి.ఓ విడుదల చేయాలని యాదయ్య డిమాండ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్‌లు హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంచాయతీరాజ్ కమిషనర్ డి. దివ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసనకు సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధుల్లో నుంచి మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించేలా పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. 2019 నుంచి 2024 వరకు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించేందుకు అనేక మంది మాజీ సర్పంచులు అప్పులు చేసి పనులు పూర్తిచేసినప్పటికీ బిల్లులు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవీకాలం ముగిసి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తయినా రావాల్సిన బిల్లులు ఇంకా చెల్లించలేదన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, ఎస్ఎఫ్‌సి, ఎస్‌డిఎఫ్, సిడిపి, 'మన ఊరు– మనబడి' వంటి పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. అప్పులు తెచ్చి చేసిన పనులకు వడ్డీలు పెరుగుతున్నందున తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా జి.ఓ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, కార్యదర్శి కేశబోయిన మల్లయ్య యాదవ్, అంజయ్య గౌడ్, అరవింద్ రెడ్డి, బోట్ల రవి, శ్రీకర్ రెడ్డి, కరుణాకర్, రాము నాయక్, సాగర్ లక్ష్మి నాయక్ పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీపై ఉన్న ధ్యాస హెల్త్ సిటీపై ఏదీ?

## బిఆర్‌ఎస్ ఎల్పీ ఉప నేత, మాజీమంత్రి హరీష్‌రావు

## సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించిన హరీష్‌రావు



**ప్రజాపక్షం/హనుమకొండ :** 'రేవంత్ రెడ్డికి కమిషన్లు తెచ్చే రియల్ ఎస్టేట్ ఫ్యూచర్ సిటీ మీద ఉన్న ధ్యాస.. పేదలకు ప్రాణం పోసే వరంగల్ హెల్త్ సిటీ మీద లేదు' అని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. వరంగల్లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపి మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేష్, నన్నపునేని నరేందర్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా పలువురు స్థానిక నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మా దెబ్బకే సిఎంకు సోయి వచ్చిందని, మొన్న తాము దేవాదుల ప్రాజెక్టును సందర్శించినప్పుడు, సమ్మక్క బ్యారేజీలోని 10 మోటార్లలో కేవలం 6 మాత్రమే నడుస్తున్నాయని, రోజుకు 2700 క్యూసెక్కులు ఎత్తాల్సిన చోట 1700 క్యూసెక్కులు కూడా ఎత్తడం లేదని ఎత్తిచూపామన్నారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు ఏవిధంగా దెబ్బతింటుందో ప్రజల ముందు ఉంచామన్నారు. ఆ దెబ్బకు తెల్లారి ముఖ్యమంత్రి హడావిడిగా రివ్యూ చేసి అన్ని మోటార్లు నడపాలని ఆదేశించారన్నారు. ఇరిగేషన్ మీద అసెంబ్లీలో మాట్లాడతామని ముఖ్యమంత్రి అంటున్నారని, మేము మీ సవాలును స్వీకరిస్తున్నామని అన్నారు. మైక్ కట్ చేయకుండా, కెమెరా తిప్పకుండా చర్చకు పెట్టు.. ఎన్ని రోజులైనా, ఏ ప్రాజెక్టు మీదైనా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలే న్యాయ నిర్ణేతలు. ఎవరు ఏంచేశారో అసెంబ్లీ వేదికగా తేల్చుకుందామన్నారు.

బిఆర్‌ఎస్ హయాంలోనే 24అంతస్తుల స్లాబులు పూర్తయిన ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని చూస్తుంటే బాధేస్తోందని అన్నారు. ఈ ఆసుపత్రి 2024 దసరాకే ప్రారంభం కావాల్సిందన్నారు. కెసిఆర్ ఉండి ఉంటే ఈపాటికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేదన్నారు. జూన్ 2న ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్తున్నారని, 2000 పడకల ఈ ఆసుపత్రికి 2000 మంది నర్సులు, 1500 మంది డాక్టర్లు, 1000 మంది పారా మెడికల్ సిబ్బంది కావాలన్నారు. ఇంతవరకు రిక్రూట్మెంట్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందా? నోటిఫికేషన్ ఇచ్చారా? కనీసం సిబ్బంది లేకుండా హాస్పిటల్ ఎలా ప్రారంభిస్తారు? అని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణకు సంజీవని లాంటి వరంగల్ లో ఆరోగ్య శాఖ పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో మందులు లేవు అని, ఎంజీఎంను తక్షణమే సమీక్షించి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారు.

**జర్నలిస్టుల హెల్త్ స్కీమును అమలు చేయాలి :**
బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగా జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్‌కు ప్రభుత్వమే ప్రీమియం చెలించాలన్నారు. లేదంటే ప్రమాదవశాత్తు జర్నలిస్టులు మరణిస్తే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీము, జర్నలిస్టుల హెల్త్ స్కీము సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నిన్న వరంగల్‌లో కార్పొరేటర్లను, మొన్న బాల్క సుమన్ను, ఆమనగల్లులో బీఆర్‌ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. కక్షలు కట్టడం కాదు, ముందు ఆసుపత్రి కట్టు రేవంత్ రెడ్డి అన్నారు. ఆసుపత్రి పూర్తయితే కొన్ని వేల మంది పేదలకు వైద్యం దొరుకుతుందన్నారు. కేసీఆర్ మీద పడి ఏడ్వడం మానేసి, 20 లక్షల స్క్వేర్ ఫీట్స్‌తో కడుతున్న ఈ ఆసుపత్రిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# 'ఉద్యోగుల ప్రమాద బీమా' పట్ల తప్పడు ప్రచారం చేయొద్దు

## డిఎలను, పెన్షనర్ల బకాయిలనూ చెల్లించండి

## ప్రభుత్వ 'ఆరోగ్యం, బీమా' ప్రకటన చారిత్రక నిర్ణయం : ఉద్యోగుల జెఏసి




**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఉద్యోగ సమస్యలను పరిష్కరించడంలో ఆలసమైనప్పటికీ ఆరోగ్యం, బీమా అంశంలో ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకున్నదని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జెఏసి (టిజిఇజెఏసి) ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలను, పెన్షనర్ల బకాయిలను కూడా త్వరితగతిన విడుదల చేయాలని, పిఆర్‌ఎస్‌ని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.నగదు రహిత వైద్యసేవలను అందించేందుకు డిజిటల్ హెల్త్ కార్డుల జారీ, ఉద్యోగులకు రూ 1.20 కోట్ల ప్రమాద బీమాను, 60 సంవత్సరాల లోపు సహజ మరణం చెందితే రూ 10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ అమలు చేస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇందుకు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క , వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ధన్యవాదాలు తెలిపింది. హైదరాబాద్‌లోని టిఎన్‌జిఒ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిజిఇజెఏసి నాయకులు ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్, శ్యామ్, సదానందంగౌడ్( ఎస్టియు టిఎస్), దామోదర్ రెడ్డి (పిఆర్‌టియు), చావ రవి(టిఎస్ యుటిఎఫ్ ), రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు లక్ష్మయ్య తదితరులతో కలిసి టిజిఇజెఎసి సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ఉద్యోగులకు రూ 1.20 కోట్ల ప్రమాద బీమాను, 60 సంవత్సరాల లోపు సహజ మరణం చెందితే రూ 10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, దీనిపైన సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయడం మంచిది కాదని సూచించారు. ప్రమాద బీమా అనేది వ్యక్తి చనిపోతేనే ఇస్తారని,ఆ డబ్బులు మృతుని కుటుంబ సభ్యులకు ఎంతో ఆసరగా ఉంటుందన్నారు. ఉద్యోగ సమస్యల అంశంలో గత ప్రభుత్వంలో కూడా ఇబ్బంది పడ్డామని, ప్రస్తుత ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తుందన్నారు. తమ మిగిలిన సమస్యలను, డిమాండ్లను కూడా సాధిస్తామని తెలిపారు. కుటుంబంలోని పెద్ద, తండ్రితో ఎలా కొట్లాడుతామో అదే తరహాలో తమ న్యాయపరమైన డిమాండ్ల సాధనకు ప్రభుత్వంతో కోట్లాడుతామని స్పష్టం చేశారు.

సదానందంగౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఇహెచ్‌ఎస్ స్కీములో ఎయిడెడ్, కెజిబివి,గురుకులాల ఉపాధ్యాయులు సుమారు 75వేల మందికి వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఉద్యోగుల పిఆర్‌ఎసిని వెంటనే ప్రకటించాలని, పెన్షనర్ల బకాయిల నిమ్మితం రూ.800 కోట్ల నిధులను విడుదల చేయాలన్నారు.

ఎస్.ఎం. హుస్సేనీ ముజీబ్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తే తాము ప్రభుత్వానికి మరింత సహకరిస్తామని, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించాలని లక్ష్మయ్య ప్రభుత్వాన్ని కోరారు.హెల్క్ స్కిమును ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల పేర్లు వచ్చే విధంగా ఇహెచ్‌పిఎస్‌గా పేరు పెట్టాలని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి

# ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడం ద్వారా తమ దశాబ్దాల తమ వాంఛను నెరవేర్చారంటూ టిజిఓ, టిజిఎన్‌జిఒ, రెవెన్యూ, తహసీల్దార్లు, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల నాయకులు, ఉద్యోగులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్లకూ రూ.1.20 కోట్ల ప్రమాద బీమా వర్తింపు, రూ.1,056 కోట్ల మూలనిధితో ఉద్యోగుల, పెన్షనర్ల ఆరోగ్య పథకానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసిన నేపథ్యంలో ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల నేతలు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంగళవారం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగుల చిరకాల వాంఛను నెరవేర్చారాని, ఈ రెండు పథకాలుచరిత్రలో నిలిచిపోతాయని ఉద్యోగ సంఘాల నేతలు ప్రశంసించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐకాస నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, జి.సదానందగౌడ్ (ఎస్‌టియూ), పి.దామోదర్ రెడ్డి (పిఆర్‌టియూ), చావా రవి (యూటిఎఫ్), కే.వెంకటేశ్వర్లు (టిఎన్‌జిఓ), ఉపేందర్ రెడ్డి (టిజిఒ),దామోదర్ రెడ్డి, ఉమాదేవి (పెన్షనర్స్), వి.రవీందర్ రెడ్డి (రెవెన్యూ), గిరి శ్రీనివాస్ రెడ్డి (సెక్రటేరియట్), ఖాదర్ (ఫోర్త్ క్లాస్ ఎంప్లాయీస్), టి.లక్ష్మన్ (ఎక్సైజ్), కె.రామకృష్ణ (డిప్యూటీ కలెక్టర్ల సంఘం), తెలంగాణ తహసీల్దార్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రాములు, రమేష్ పాక, సిహెచ్.శ్రీనివాస్ (తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్), బాణాల రాంరెడ్డి, వి.భిక్షం (తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్), డా.నిర్మల, ఎల్.దశరథ్(టిజిసిపిఎస్ఇయు), గరికె ఉపేందర్‌రావు (జీపీవో), సుగంధిని (హెచ్ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్ డబ్ల్యూ), భూమేశ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ఉద్యోగులకు గొప్ప వరం

## ఉద్యోగ సంఘాల జెఏసి లచ్చిరెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అనేక ఏళ్లుగా ఎదురు చూస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు అన్ని రకాలుగా దోహదపడే విధంగా ఆదర్శవంతమైన ఆరోగ్య, బీమా పథకాలను ప్రభుత్వం ప్రకటించడం పట్ల తెలంగాణ ఉద్యోగుల జెఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, పింఛనుదారులకు ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య, బీమా పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని, బీమాతో కూడిన ఆరోగ్య పథకం అమలు అనేది రాష్ట్రంలోని ఉద్యోగులకు గొప్ప వరమన్నారు. లచ్చిరెడ్డి నేతృత్వంలో జెఏసిలోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహాలను మంగళవారం వేర్వేరుగా కలిసి, ఆరోగ్య, బీమా పథకాల అమలుకు మంత్రి వర్గం ఆమోదం తెలుపడం పట్ల వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని రెవెన్యూ విభాగంలో పని చేస్తున్న 632 మంది కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యను పరిష్కరించాలని లచ్చిరెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. అనంతరం లచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఉద్యోగులకు, పింఛనుదారులకు ప్రభుత్వం రూ.1.20 కోట్ల ప్రమాద బీమాను వర్తింప చేయడం అనేది గొప్ప సహసమన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల జెఏసి నాయకులు కె.రామకృష్ణ (డిప్యూటీ కలెక్టర్ల సంఘం), ఎస్.రాములు, రమేష్ పాక, సిహెచ్.శ్రీనివాస్,(తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్), బాణాల రాంరెడ్డి, వి.భిక్షం(తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్), డా.నిర్మల, ఎల్.దశరథ్(టిజిసిపిఎస్ఇయు), గరికె ఉపేందర్రావు(జిపిఒ), సుగంధిని(హెచ్ ఎండబ్ల్యూఎస్ ఎస్‌బి), భూమేష్, సునీల్, పాల్గొన్నారు.

# మత విద్వేషాలు ఆపి రాష్ట్ర అభివృద్ధికి నిధులు తీసుకురండి

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ రెడ్డి సవాల్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పబ్బం గడుపుకునే రాజకీయాలు, మత విద్వేషాలు ఆపి రాష్ట్ర అభివృద్ధికి నిధులు తీసుకురావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ రెడ్డి సవాల్ చేశారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్‌లో గెలిచిన బిజెపి కార్పొరేటర్లను భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి తీసుకువచ్చి, మతతత్వ రాజకీయాలకు తెరలేపడం సమంజసం కాదని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం హైదరాబాద్‌లో బిజెపి ఉనికిని కాపాడుకోవడానికే సంజయ్ ఇటువంటి విద్వేషపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో మత విద్వేషాలు రెచ్చగొట్టినా ప్రజలు ఆదరించలేదని, అందుకే ఇప్పుడు హైదరాబాద్‌లో హిందుత్వ రాజకీయాల పేరుతో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ (భూసేకరణ)
ఫారం-7
చట్టం నెం.30/2013 లోని సబ్-రూల్ (1) ఆఫ్ రూల్ -25 మరియు సెక్షన్ 19(1) చూడుము
(భూసేకరణ పునరుపాది, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013)
డిక్లరేషన్
జి1/358/2025 తేదీ: 24.02.2026
నెం. జి/335/1/2025 తేదీ: 16.02.2026

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, నల్లగొండ గారి ఆదేశానుసారం నల్లగొండ జిల్లా, దామరచర్ల మండలం, వాడపల్లి గ్రామంలో భూమి విస్తీర్ణం ఎక **30.38 3/4 గుంటలు** ప్రజాప్రయోజనార్థం న్యూ ఫోర్ లేన్ సిసి రోడ్, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నుండి నార్కెట్ పల్లి - అద్దంకి - మేదారమెట్ల రోడ్(స్టేట్ హైవే-2) నిర్మాణానికి ఈ దిగువ చూపిన భూమి అవసరం ఉన్నదని భావించినందున, భూసేకరణకై ఇట్టి డిక్లరేషన్ జారిచేయనైనది.

కావున, ఈ ప్రాజెక్టు నల్లగొండ జిల్లా, దామరచర్ల మండలం, వాడపల్లి గ్రామంలో భూమి విస్తీర్ణం **ఎక 30.38 3/4 గుంటలు** గల భూమి ఈ క్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం డిక్లరేషన్ జారిచేయనైనది.

షెడ్యూల్
గ్రామము: వాడపల్లి మండలము: దామరచర్ల జిల్లా: నల్గొండ

| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | విస్తీర్ణం ఎక గుంటలు | భూమిని కోల్పోయే రైతు పేరు మరియు తండ్రి / భర్త పేరు | [illegible] |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 18 | 2 | ఖుష్కి | పట్టా | 00.25 1/4 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 2 | 23 | 2 | ఖుష్కి | బంజరాయి | 03-25.00 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 3 | 117 | 2 | ఖుష్కి | పట్టా | 01.04 1/4 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 4 | | | ఖుష్కి | పట్టా | 00.30 1/4 | బొడ్డు సాంబయ్య తండ్రి సైదులు | |
| 5 | | | ఖుష్కి | పట్టా | 00.30 1/4 | బొడ్డు శ్రీనివాసులు తండ్రి సైదులు | |
| 6 | | | ఖుష్కి | పట్టా | 00.30 1/4 | బొడ్డు రామయ్య తండ్రి సైదులు | |
| ఉప మొత్తం:- | | | | | 03-15.00 | | |
| 7 | 118 | 2 | ఖుష్కి | పట్టా | 00-09.00 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 8 | 120 | 2 | ఖుష్కి | పట్టా | 01.08 3/4 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 9 | | | ఖుష్కి | | 00.20 1/4 | రైల్వే లైన్ | |
| ఉప మొత్తం:- | | | | | 01-29.00 | | |
| 10 | 125 | 2 | ఖుష్కి | పట్టా | 00-36 3/4 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 11 | 143 | 2 | ఖుష్కి | పట్టా | 00-38 1/2 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 12 | 144 | 2 | ఖుష్కి | పట్టా | 00-21 3/4 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 13 | 145 | 2 | ఖుష్కి | పట్టా | 00-01.00 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 14 | 154 | 2 | ఖుష్కి | పట్టా | 03-01.00 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 15 | 155 | 2 | ఖుష్కి | పట్టా | 00-09.00 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 16 | 165 | 2 | ఖుష్కి | పట్టా | 00-35 3/4 | కేడియా డిస్టిలరీస్ | |
| 17 | 166 | 2 | ఖుష్కి | పట్టా | 00-06 3/4 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| 18 | | | ఖుష్కి | పట్టా | 01-10 1/2 | కేడియా డిస్టిలరీస్ | |
| ఉప మొత్తం:- | | | | | 01-17 1/4 | | |
| 19 | 180 | 2 | ఖుష్కి | పట్టా | 00-17.00 | వేముల లక్ష్మమ్మ భర్త భాస్కర్ రావు | |
| 20 | | | ఖుష్కి | పట్టా | 00-17 1/4 | వేముల విజయ్ భర్త అమృతం | |
| ఉప మొత్తం:- | | | | | 00-34 1/4 | | |
| 21 | 181 | 2 | ఖుష్కి | పట్టా | 00-16.00 | బయ్య బంగారమ్మ భర్త సైదులు | |
| 22 | | | ఖుష్కి | పట్టా | 00-16 1/4 | బయ్య సైదయ్య తండ్రి లింగయ్య | |
| ఉప మొత్తం:- | | | | | 00-32 1/4 | | |
| 23 | 185 | 2 | ఖుష్కి | పట్టా | 00-03 3/4 | వేముల లక్ష్మమ్మ భర్త భాస్కర్ రావు | |
| 24 | | | ఖుష్కి | పట్టా | 00-03 3/4 | వేముల విజయ్ భర్త అమృతం | |
| 25 | | | ఖుష్కి | పట్టా | 00-01 1/2 | కోల నర్సింహా రావు తండ్రి వెంకటేశ్వర్లు | |
| 26 | | | ఖుష్కి | పట్టా | 00-24 1/2 | ఇండియన్ సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ | |
| ఉప మొత్తం:- | | | | | 00-33 1/2 | | |
| 27 | 188 | 2 | ఖుష్కి | పట్టా | 00-22 3/4 | కొటిక కొండయ్య తండ్రి వెంకటేశ్వర్లు | |
| 28 | | | ఖుష్కి | పట్టా | 00-04.00 | లొట్టపల్లి నాగ సైదమ్మ భర్త వెంకయ్య | |
| 29 | | | ఖుష్కి | పట్టా | 00-26 3/4 | కొటిక వెంకటేశ్వర్లు తండ్రి సత్తయ్య | |
| ఉప మొత్తం:- | | | | | 01-13 1/2 | | |
| 30 | 208 | 2 | ఖుష్కి | పట్టా | 00-01.00 | బెల్లంకొండ సుశీల భర్త శ్రీను | |
| 31 | | | ఖుష్కి | పట్టా | 00-01.00 | వాకిటి వెంకటేశ్వర్లు తండ్రి కోటేశ్వరరావు | |
| 32 | | | ఖుష్కి | పట్టా | 00-09 1/2 | గడ్డం వెంకన్న తండ్రి మల్లయ్య | |
| 33 | | | ఖుష్కి | పట్టా | 00-07 1/4 | కాసాని దుర్గమ్మ భర్త మల్లయ్య | |
| 34 | | | ఖుష్కి | పట్టా | 00-02 1/4 | కాలువ | |
| ఉప మొత్తం:- | | | | | 00-21.00 | | |
| 35 | 209 | 2 | ఖుష్కి | పట్టా | 00-01 3/4 | గుండు సైదులు తండ్రి గుర్వయ్య | |
| 36 | | | ఖుష్కి | పట్టా | 00-02.00 | కాలువ | |
| 37 | | | ఖుష్కి | పట్టా | 00-17 3/4 | వ్యక్తి తెలియదు | |
| 38 | | | ఖుష్కి | పట్టా | 00-06 3/4 | కాసాని దుర్గమ్మ భర్త మల్లయ్య | |
| 39 | | | ఖుష్కి | పట్టా | 00-03 1/2 | కాసాని వరలక్ష్మి భర్త గోపయ్య | |
| 40 | | | ఖుష్కి | పట్టా | 00-08.00 | రాయికింది ఇందిరమ్మ భర్త నారాయణ | |
| 41 | | | ఖుష్కి | పట్టా | 00-01 1/4 | గడ్డం వెంకన్న తండ్రి మల్లయ్య | |
| ఉప మొత్తం:- | | | | | 01-01.00 | | |
| 42 | 210 | 2 | ఖుష్కి | పట్టా | 00-20 1/2 | గడ్డం వెంకయ్య తండ్రి పెద కోటయ్య | |
| 43 | | | ఖుష్కి | పట్టా | 00-23 1/2 | నార్సింగ్ ఈశ్వరమ్మ భర్త సైదులు | |
| 44 | | | ఖుష్కి | పట్టా | 00-11 1/2 | బెల్లంకొండ సుశీల భర్త శ్రీను | |
| 45 | | | ఖుష్కి | పట్టా | 00-07 1/4 | వాకిటి కోటేశ్వర్ రావు తండ్రి వెంకయ్య | |
| ఉప మొత్తం:- | | | | | 01-22 3/4 | | |
| 46 | 217 | 2 | ఖుష్కి | పట్టా | 00-02 1/4 | దాసరి కొండయ్య తండ్రి శ్రీరాములు | |
| 47 | | | ఖుష్కి | పట్టా | 00-10 1/4 | లొట్టపల్లి గుర్వయ్య తండ్రి తిరుపతయ్య | |
| 48 | | | ఖుష్కి | పట్టా | 00-14 1/4 | బయ్య జీడయ్య తండ్రి లింగయ్య | |
| 49 | | | ఖుష్కి | పట్టా | 00-00 1/2 | మువ్వ లక్ష్మీ నర్సమ్మ భర్త సత్యనారాయణ | |
| 50 | | | ఖుష్కి | పట్టా | 00-02.00 | రాయికింది నాగయ్య తండ్రి వెంకటేశ్వర్లు | |
| ఉప మొత్తం:- | | | | | 00-29 1/4 | | |
| 51 | 218 | 2 | ఖుష్కి | పట్టా | 00-33.00 | పద్దు పాపయ్య తండ్రి వెంకయ్య | |
| 52 | | | ఖుష్కి | పట్టా | 00-18.00 | దాసరి కనకా రావు తండ్రి శ్రీరాములు | |
| 53 | | | ఖుష్కి | పట్టా | 00-18 3/4 | దాసరి కొండయ్య తండ్రి శ్రీరాములు | |
| ఉప మొత్తం:- | | | | | 01-29 3/4 | | |
| 54 | 219 | 2 | ఖుష్కి | పట్టా | 00-01 1/2 | రాయికింది నాగయ్య తండ్రి వెంకటేశ్వర్లు | |
| 55 | | | ఖుష్కి | పట్టా | 00-04.00 | బెల్లంకొండ వెంకన్న తండ్రి ఆదినారాయణ | |
| 56 | | | ఖుష్కి | పట్టా | 00-04.00 | రాయికింది బ్రహ్మం తండ్రి యెర్ర కోటయ్య | |
| 57 | | | ఖుష్కి | పట్టా | 00-10 1/2 | రాయికింది వెంకన్న తండ్రి పల్లయ్య | |
| 58 | | | ఖుష్కి | పట్టా | 00-08 1/2 | రాయికింది ఇందిరమ్మ భర్త రమేష్ | |
| 59 | | | ఖుష్కి | పట్టా | 00-09.00 | రాయికింది నర్సయ్య తండ్రి చిన్న గుర్వయ్య | |
| 60 | | | ఖుష్కి | పట్టా | 00-07 1/2 | రాయికింది బిక్షమమ్మ భర్త శేఖర్ | |
| 61 | | | ఖుష్కి | పట్టా | 00-06 1/2 | రాయికింది వెంకటేశ్వర్లు తండ్రి గుర్వయ్య | |
| 62 | | | ఖుష్కి | పట్టా | 00-13.00 | రాయికింది ఇందిరమ్మ భర్త నారాయణ | |
| 63 | | | ఖుష్కి | పట్టా | 00-07.00 | పాతులోతు రమేష్ తండ్రి హనుమ నాయిక్ | |
| 64 | | | ఖుష్కి | పట్టా | 00-07.00 | రాయికింది సురేశ్ తండ్రి లక్ష్మయ్య | |
| ఉప మొత్తం:- | | | | | 01-38 1/2 | | |
| 65 | 220 | 2 | ఖుష్కి | పట్టా | 00-17 1/4 | పాతులోతు వెంకటేశ్వర్లు తండ్రి హనుమ నాయిక్ | |
| 66 | 221 | 2 | ఖుష్కి | పట్టా | 00-02.00 | పాతులోతు వెంకటేశ్వర్లు తండ్రి హనుమ నాయిక్ | |
| 67 | 223 | 2 | ఖుష్కి | పట్టా | 01-05.00 | పయ్యావుల నాగరాజు తండ్రి పెద అమరయ్య | |
| 68 | | | ఖుష్కి | పట్టా | 00-03 1/2 | గడ్డం వెంకయ్య తండ్రి పెద కోటయ్య | |
| ఉప మొత్తం:- | | | | | 01-08 1/2 | | |
| 69 | డొంక | 2 | ఖుష్కి | పట్టా | 00-11.00 | నక్ష డొంక | |
| మొత్తం:- | | | | | 30-38 3/4 | | |

ప్రతిపాదిత భూమి, భూసేకరణ చట్టము, 2013 లోని సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) ప్రకారం సంబంధిత యజమానుల నుండి ముసాయిద నోటిఫికేషన్ పై ప్రతిపాదిత భూసేకరణ విషయములో వచ్చిన అభ్యంతరములను పరిశీలించిన పిదప సెక్షన్ 19/1 ప్రకారము డిక్లరేషన్ జారీ చేయనైనది. భూసేకరణకు సంబంధించిన ప్రదేశములో ప్రజల నివాసల స్థానభ్రంశం ఉండదు మరియు సమీపంలోని మౌలిక సదుపాయాలకు ఎటువంటి భంగం ఉండదు,భూసేకరణ వలన ప్రభావవంతమైన వ్యక్తి యొక్క జీవనోపాధి పై కనీస ప్రతికూల ప్రభావం ఉండుటలేదు,అందువల్ల, RFCT LA RR చట్టం, 2013 (2013 చట్టం 30 ) యొక్క సెక్షన్ 31 మరియు రెండవ షెడ్యూల్ పరంగా ప్రత్యేక R&R అవార్డును పాస్ చేయవలసిన అవసరం లేదు. తెలంగాణ ప్రభుత్వ రోడ్లు, రవాణా మరియు భవనముల శాఖ ''న్యూ ఫోర్‌లేన్ సిసి రోడ్డు, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నుండి నార్కెట్పల్లి - అద్దంకి - మేదరమెట్ల రోడ్డు (SH-2)'' ప్రాజెక్టు కొరకు జి.ఓ.నెం.47, తేదీ : 18.06.2025 జారీ చేసినారు అట్టి G.O నందు భూసేకరణ చట్టం 2013 ( చట్టం నెం. 30 ఆఫ్ 2013) లోని 2013 చట్టం కింద అధ్యాయం II మరియు అధ్యయం III ఈ ప్రాజెక్టు నుండి మినహాయించబడింది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో, బొగ్గు, ఇనుము, ప్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్టు నిర్మాణముకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయ భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో కార్యాలయ పనివేళ లలో భూసేకరణాధికారి మరియు సబ్ కలెక్టర్ , మిర్యాలగూడ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- భూసేకరణ అధికారి మరియు సబ్-కలెక్టర్, మిర్యాలగూడ.
సం/- అదనపు కలెక్టర్, నల్లగొండ జిల్లా.
సం/- జిల్లా కలెక్టర్, నల్లగొండ.
DIPR RO NO. 1222/LA/PP/Advt/Pub/2025-26

GHMC
గ్రేటర్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం, శేరిలింగంపల్లి సర్కిల్-49, ఎస్ఎల్‌పి జోన్ : జిహెచ్ఎంసి
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు
NIT No. 52/EE/CIR-49/SLPZ/GHMC/2025-26 తేదీ: 24.02.2026
**పని పేరు:** సివిల్ పనులు, **అంచనా విలువ:** రూ.49.00 లక్షలు, **బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ / ఆఖరి తేదీ & సమయం:** 25.02.2026న మ.01.30గం.ల నుండి 04.03.2026న మ.01.30గం.ల వరకు, **అధికారి పేరు & చిరునామా:** ఇఇ, సర్కిల్-49, ఎస్ఎల్‌పిజెడ్, జిహెచ్ఎంసి. సెల్ నెం. 9000115410.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-49, జిహెచ్ఎంసి.
DIPR R.O. No. : 15911-PP/CL/ADVT/1/2025-26, Date: 24-02-2026

తెలంగాణా ప్రభుత్వం
జిల్లా పంచాయత్ రాజ్ ఇంజనీర్ కార్యాలయము, (పి.ఆర్) పి.ఐ.యు మేడ్చల్ - మల్కాజ్‌గిరి
టెండర్ నోటీస్ సంఖ్య: T5/05/2025-26, తేది. 23.02.2026
మేడ్చల్ జిల్లాలో (45) పనులకు రిజిస్టర్డ్ కాంట్రాక్టర్లు నుండి టెండర్లు ఆహ్వానిన్పనైనది. **పనులు :** 45, **అంచనా విలువ :** రూ.213.72 లక్షలు, **దరఖాస్తు తీసుకొనుటకు చివరి తేదీ :** 06.03.2026 సాయంత్రం 5.00 గంటల వరకు, **టెండర్ షెడ్యూల్ పొందుటకు చివరి తేదీ:** 07.03.2026, **టెండర్ వేయు తేదీ :** 09.03.2026 సాయంత్రం 3.00 గంటల వరకు, **టెండర్ తెరచు తేదీ :** 09.03.2026 సాయంత్రం 3.30 గంటలకు, మరిన్ని వివరాలు ఈ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రదర్శించబడిన టెండర్ నోటీస్‌లో లభించును.
సం/- జిల్లా పంచాయత్ రాజ్ ఇంజనీర్ (పి.ఆర్) పి.ఐ.యు మేడ్చల్ - మల్కాజ్‌గిరి
DIPR R.O. No. : 15916-PP/CL/ADVT/1/2025-26, Date: 24-02-2026



## మదర్ డెయిరీకి ప్రభుత్వ అండ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ

**ప్రజాపక్షం/యాదాద్రి :** రాష్ట్రంలోని పాడి రైతుల సంక్షేమానికి, మదర్ డెయిరీ బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మదర్ డైరీ పాలక వర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేల్, వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి, బాలు నాయక్, జైవిర్ రెడ్డిలతో పాటు మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ భేటీలో నార్ముల్ మదర్ డెయిరీ ప్రస్తుత స్థితిగతులు, సంస్థ ఎదుర్కొంటున్న సవాళ్లపై ముఖ్యమంత్రి సుదీర్ఘంగా చర్చించారు. రైతు సంక్షేమం, పాలు పోసే రైతులతో అనుసంధానం, వారికి అందుతున్న ప్రోత్సాహకాలు, పాల సేకరణ వ్యవస్థను మరింత పటిష్టం చేయడం, డెయిరీ ఉత్పత్తుల విస్తరణ, కొత్త మార్కెటింగ్ వ్యూహాల అమలు, సంస్థను లాభాల బాటలో నడిపిం చేందుకు భవిష్యత్ కార్యాచరణ, అభివృద్ధి ప్రణాళికలు గురించి ముఖ్య మంత్రి ఆరా తీశారు. సంస్థ వివరాలను సావధానంగా విన్న ముఖ్యమంత్రి, మదర్ డైరీ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. పాడి రైతుల ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## సిపిఐకి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సిపిఐ నాయకులు



**ప్రజాపక్షం/నలగొండ టౌన్:** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా సిపిఐకి ఇస్తామన్న కోఆప్షన్ హామీని తప్పకుండా అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి కోరారు.నల్లగొండ మేయర్‌గా ఎన్నికైన బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డిని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ నగరాభివృద్ధి కోసం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సిపిఐ మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ సమయంలో సిపిఐకి కోఆప్షన్ ఇస్తామని హామీని ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కోఆప్షన్ హామీని అమలు చేయడం రాజకీయ నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు.అదేవిధంగా నగరంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవడం,డ్రైనేజ్ వ్యవస్థ,రహదారులు, పారిశుధ్యం వంటి అంశాల్లో మెరుగైన పనితీరు కనబరచాలని సూచించారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి విశ్వనాథం లెనిన్, ముండ్ల ముత్యాలు,బసాని వెంకటయ్య పాల్గొన్నారు.

## దేశం ఐక్యతకు మూల స్తంభాలు ఆధ్యాత్మిక క్షేత్రాలు

మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** దేశ ఐక్యతకు ఆధ్యాత్మిక క్షేత్రాలే మూల స్తంభాలనీ ఎన్ని చట్టాలున్నా ప్రజలను నియంత్రించడానికి సంస్కృతి సంప్రదాయాలు సామాజిక కట్టుబాట్లే ప్రధాన భూమిక పోషిస్తున్నాయని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. పోచంపల్లి మండలం కనుముక్కల గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో మంగళవారం జరిగిన శ్రీహరి తిరు కళ్యాణ కార్యక్రమానికి ఆయన భువనగిరి నియోజకవర్గం ఇంచార్జ్ క్యామ మల్లేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిలతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై కళ్యాణాన్ని తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అతిథిగా తెలుగు సినిమా నటులు శివాజీ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భారతదేశం సంఘటిత ఎదురులేని శక్తిగా ఎదగడానికి కారణం సనాతన ధర్మమే అనీ దాన్ని భావితరాలకు అందించడం మన కర్తవ్యమని నటులు శివాజీ తెలిపారు. వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి గౌరవాధ్యక్షులు గట్టు పాండురంగారెడ్డి పడమటి మహిపాల్ రెడ్డి, కోట అజిత్ రెడ్డి, నూకల లింగ స్వామి యాదవ్, రంగ మధు గుప్తా, కోట భూపాల్ రెడ్డి, కోట సత్తిరెడ్డి, భోగ చంద్రశేఖర్, సిరిపంగి రాములు పాల్గొన్నారు.

## మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు

సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె నరసింహ్మా

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. జీవితంలో క్రమశిక్షణ ఉంటే ఉన్నత స్థానాలకు చేరుతారు, రోడ్డుపై క్రమశిక్షణ ఉంటే సురక్షితంగా గమ్యానికి చేరుతారన్నారు. విద్యార్థులు బాధ్యతగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో విద్యార్థులు ఆదర్శంగా, ప్రచార కర్తలుగా ఉండాలని సూచించారు. ఏ ఒక్కరూ రోడ్డు ప్రమాదంలో ప్రాణం కోల్పోకూడదనేది పోలీసు శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్‌ఐ సాయిరాం, కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాలరావు, కళాశాల సిబ్బంది శ్రీనివాస్, వెంకన్న, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి చేతుల మీదుగా

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

వచ్చే నెలలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

మొదటగా 1000 మందికి లబ్ధిదారులకు ఇళ్లు పంపిణీ

లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలి

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** రాష్ట్ర చరిత్రలో ఒకే చోట 2160 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి పేదలకు అందిస్తున్నామని, మార్చి మొదటి వారంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా 1000 మంది లబ్ధిదారులకు జిప్లస్ వన్ ఇండ్లను అందజేయనున్నామని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో 125 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 2160 ఇందిరమ్మ ఇండ్ల ప్లాటన్లను రాష్ట్ర హౌజింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ 2011లో నాడు గృహనిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నిరుపేదలు, వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లులో పనిచేసే వారికి ఆశ్రయం కల్పించాలన్న లక్ష్యంతో 110 ఎకరాల దేవాలయ భూములను మార్కెట్ రేటుకు కొనుగోలు ఏసి పనులు ప్రారంభించడం జరిగిందని, కాని రాష్ట్ర విభజన తర్వాత ఆనాటి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మద్యలోనే నిలిపివేసి డంపింగ్ యార్డు మాదిరిగా మార్చిందని మండిపడ్డారు. తిరిగి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 14 సంవత్సరాల నా పట్టుదల, కృషి, ఆకాంక్షలతో తిరిగి పనులను ప్రారంభించి ప్రాజెక్టును పూర్తి చేసి పేద ప్రజలకు అందించడం నా చిరకాల స్వప్నం నెరవేరుతుందన్నారు. దీనిని నా అదృష్టంగా భావిస్తున్నానని, 1 ప్లాట్‌కు రూ. 6 లక్షలు ఖర్చు చేయడం జరిగిందని, ఒక ప్లాట్ విస్తీర్ణం 325 స్క్వేర్ పీట్ ఉంటుందని వివరించారు. రూ. 75 కోట్లతో అంతర్గత రోడ్లు, ఎలక్రిసిటి, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ కోసం ప్రభుత్వం నుండి మంజూరు చేయించి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు వెల్లడించారు. మార్చి మొదటి వారంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా మొదటి విడతలో హుజూర్‌నగర్ పట్టణంలోని ఇండ్లులేని వారికి, నిరుపేదలు, తెల్లరేషన్ కార్డు కలిగిన 1000 మంది లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించారు. రెండవ విడతలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పేదలకు అందించడం జరుగుతుందని ఎంపిక ప్రక్రీయలో ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, తహసిల్దార్ లు పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని అదేశించారు. ఎంపిక విషయంలో ఎలాంటి అవినీతికి, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి కె.నర్సింహా, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ బండ కవిత, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లిఖార్జున్‌రావు, మార్కెట్ కమిటి చైర్మన్ రాధిక అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కెటిఆర్ అహంకారపు మాటలు కట్టిపెట్టాలి

భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/యాదాద్రి :** చట్టాలు, నిబంధనల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గానీ, డీజీపీ శివధర్ రెడ్డికి గానీ క్లాసులు తీసుకోవాల్సిన అవసరం కేటీఆర్‌కు లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రెడ్ బుక్, ఖాకీ బుక్ అంటూ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఖాకీ బుక్ అనేది చట్టబద్ధమైనదని, అది ఎప్పటికీ ఉంటుందని స్పష్టం చేశారు. గత బిఆర్‌ఎస్ పాలనలో పోలీసు వ్యవస్థను ఏ విధంగా దుర్వినియోగం చేశారో కేటీఆర్ గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. బిఆర్‌ఎస్ హయాంలో పోలీసులను ఏ విధంగా వాడుకున్నారో కేటీఆర్ సొంత చెల్లెలు కవిత గారే చెప్పారని, చివరకు ఇంటి అల్లుడి ఫోన్ను కూడా ట్యాప్ చేశారంటే అప్పటి అధికార దుర్వినియోగం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. రెడ్ బుక్, పింక్ బుక్ అంటూ కాలక్షేపం చేయడం మానేసి, మళ్లీ అధికారంలోకి వస్తామనే భ్రమల నుంచి కేటీఆర్ బయటపడాలని చామల సూచించారు. పదేళ్ల అరాచక పాలనను చూసే ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీని పర్మినెంట్ గా ఇంటికి పంపించారని గుర్తు చేశారు. కేటీఆర్ లాగా తాము చట్టాన్ని చుట్టంలాగా వాడుకోవడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజ్యాంగంపై పూర్తి నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు.

# యాదాద్రిలో వైభవంగా ఎదుర్కోళ్లోత్సవం



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరి జన సంద్రమైంది. భక్తజన హృదయాలు గోవింద నామస్మరణతో పులకించాయి. శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మంగళవారం రాత్రి అత్యంత వేడుకగా 'ఎదుర్కోళ్లోత్సవం' నిర్వహించారు. స్వామివారు వరుడిగా, అమ్మవారు వధువుగా పరస్పరం పరిచయం చేసుకునే ఈ అపురూప ఘట్టాన్ని కళ్ళారా వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

**జగన్మోహినిగా మాయా విలాసం..**

**అశ్వవాహనంపై వీర విహారం**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామి వారు జగన్మోహిని అవతారంలో దర్శనమిచ్చారు. రాక్షసులను మోహింపజేసి అమృతాన్ని దేవతలకు దక్కించిన ఆ మాయా విలాస రూపం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. అనంతరం సాయంత్రం వేళలో స్వామివారు శౌర్యానికి ప్రతీకగా అశ్వవాహనంపై అధిష్ఠించి ఆలయ మాడవీధుల్లో ఊరేగారు. భక్తజన కోలాహలం మధ్య సాగిన ఈ సేవలో స్వామివారి రాజసం ఉట్టిపడింది.

**సాక్షాత్తూ భగవంతుడే 'వరుడై' వస్తే..**

బ్రహ్మోత్సవాలలో కల్యాణానికి ముందు జరిగే ఎదుర్కోలు ఘట్టం భక్తిరసంతో పాటు లౌకిక సంప్రదాయాల మేళవింపుగా సాగుతుంది. పెళ్లికి ముందు వధూవరుల వైపు వారు ఒకరి వంశ గోత్రాలను, గొప్పతనాన్ని మరొకరు చాటిచెప్పుకునే అద్భుత ఘట్టమిది. పరమాత్మ (స్వామి వారు) జీవాత్మ (అమ్మవారు)ను చేరుకోవడానికి చేసే సంధి ప్రయత్నమే ఈ ఎదుర్కోలు. అర్చక స్వాములు రెండు పక్షాలుగా విడిపోయి, స్వామివారి వైభవాన్ని, అమ్మవారి సౌశీల్యాన్ని కీర్తిస్తూ సాగించిన సంవాదం భక్తులను అలరించింది.

**హాజరైన ప్రముఖులు :** ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు బీర్ల ఐలయ్య దంపతులు, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితో పాటు ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్ దంపతులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. ఎదుర్కోలు ముగియడంతో ఇప్పుడు అందరి కళ్లు నేడు జరగనున్న మహా కల్యాణ మహోత్సవంపైనే ఉన్నాయి. యాదాద్రి క్షేత్రం కళ్యాణ వేడుక కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.



## నక్షతో ఆస్తులు సురక్షితం

సబ్ కలెక్టర్ సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నక్షా (నేషనల్ జియో స్పెషియల్ నాలెడ్జి బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్స్) అనేది పట్టణ ప్రాంత భౌగోళిక సమాచారం, పట్టణ భూముల, ఆస్తుల సర్వే నిర్వహించి రికార్డుల హక్కులు కల్పించడానికి సమర్థవంతంగా నిర్వహించాలని, నక్షతో ఆస్తులు సురక్షితంగా ఉంటాయని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్అమిత్ అన్నారు. నక్ష గురించి రెవెన్యూ, ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్, మున్సిపల్ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపడుతున్న ఒక ఫ్లాగ్‌షిప్ పథకం అన్నారు. ఈ పథకం ద్వారా పట్టణ ప్రాంతాల్లోని భూములు, ఆస్తులపై భౌగోళిక సమాచార ఆధారిత కడాస్ట్రల్ సర్వే నిర్వహించి వ్యవసాయ భూముల తరహాలోనే పట్టణ భూములకు కూడా హక్కుల రికార్డు( రికార్డ్ ఆఫ్ రైట్స్ ఆర్‌వోఆర్) ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పట్టణానికి సంబంధించిన 2డీ ఆర్థో రెక్టిఫైడ్ చిత్రాలు, 3డి భౌగోళిక డేటా రూపొందించబడుతుందన్నారు. సర్వేను పూర్తి చేయడానికిగాను 5 టీంలు ఏర్పాటు చేశారన్నారు. సర్వేలో మండల సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ అధికారులు వస్తారన్నారు. సమావేశంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ దేవరాజు, డీఏవో శ్రీనివాస్‌శర్మ, తహసీల్దార్ పి.శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, టీపీఎస్ కె.అంజయ్య, టీపీబీవో చరణ్, ఆర్ఐలు రామకృష్ణ, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

## నేటికీ పర్మినెంట్‌కు నోచుకోని ఆసుపత్రి కార్మికులు

28న మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపు



**ప్రజాపక్షం/దేవరకొండ:** ఈనెల 28న వరంగల్‌లో జరిగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటి గార్డ్ కార్మికుల రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియర్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం దేవరకొండ ప్రభుత్వాసుపత్రిలో జరిగిన మెడికల్ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో పల్లా దేవేందర్‌రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులుగా పనిచేస్తున్నా నేటికి పర్మినెంట్‌కు నోచుకోలేదని, శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆసుపత్రికార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేకున్నా అరకొర వేతనాలతో ఏజెన్సీ కాంట్రాక్టర్ల శ్రమ దోపిడికి గురవుతున్న ప్రభుత్వ ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ కార్మికులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించడమే కాకుండా ఆసుపత్రి స్వచ్ఛతకు చిహ్నంగా నిలుస్తున్నారని అన్నారు. ఇలాంటి సిబ్బంది జీవితాలకు భరోసాగా నిలవాల్సిన ప్రభుత్వ అధినేతలు నోటితో పొగుడుతూ నొసటితో వెక్కిరించే ద్వంద ఆర్థిక విధానాలను అవలంభిస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుత ప్రభుత్వ వైద్యరంగంలో ఏజెన్సీల విధానం ద్వారా కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతానాలు అందిస్తున్నారని దీని ద్వారా ఏజెన్సీల కాంట్రాక్టర్లు లబ్ది పొందుతన్నారే తప్ప ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు వారి సంక్షేమం ప్రభుత్వ ఖజానా గణాంకాల్లో లెక్కలు తప్ప క్షేత్రస్థాయిలో కాంట్రాక్టు సిబ్బంది జీవన విధానం విధ్వంసం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసమావేశంలో ఏఐటీయూసీ డివిజన్ కోశాధికారి వెంకట్రాములు, మండల కార్యదర్శి మల్లయ్య, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు రామేశ్వరమ్మ, ప్రణయ్, పద్మ, లింగమ్మ, వెంకటమ్మ, గౌతమ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జోడెడ్లలా ముందుకెళ్ళినప్పుడే గ్రామాల అభివృద్ధి : కలెక్టర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గ్రామాభివృద్ధి సర్పంచులపైన ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అభివృద్ధి, సంక్షేమం జోడేడ్లలా ముందుకెళ్ళినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని, అది సర్పంచులపై ఆధారపడి ఉంటుందని కలెక్టర్ అన్నారు.గ్రామంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సర్పంచులు కృషి చేయాలని చెప్పారు. సర్పంచులు చట్టాలు, హక్కులు, బాధ్యతలతో పాటు, ప్రభుత్వ అమలు చేసే అన్ని పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, తెలియని అంశాలను నేర్చుకోవాలని,నేర్చుకోవడం ద్వారానే అన్ని అంశాలలో ముందు ఉండవచ్చని తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్ ,డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి ఉన్నారు.

## సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పరీక్షా కేంద్రాలు

నిఘా నీడలో...

నేటి నుండి ఇంటర్ పరీక్షలు



**ప్రజాపక్షం/సూర్యాపేట :** ఇంటర్ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. నిఘా నీడలో నేటి నుండి మార్చి 18 వరకు పరీక్షలు జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 30 పరీక్షా కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేయగా ఇందులో 12 ప్రభుత్వ, 18 ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో కేంద్రాలు ఉన్నాయి. ఇందులో ఒకేషనల్ కోసం ప్రత్యేకంగా 3 కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 86 కళాశాలలు ఉండగా మొత్తం 16,178 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ప్రథమ సంవత్సరంలో 8188 మంది విద్యార్థులు ఉండగా ఇందులో జనరల్ 6,609 మంది, ఒకేషనల్ 1579 మంది, ద్వితీయ సంవత్సరంలో 7990 మంది కాగా జనరల్ 6479, ఒకేషనల్ 1511 మంది విద్యార్థులు ఉన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుండగా ఉదయం 9.05 నిమిషాలు దాటితే విద్యార్థులకు ప్రవేశం లేదని అధికారులు ప్రకటించారు. పరీక్షల నిర్వహణ కోసం 850 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేయగా, 30 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 30 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 17 మంది అదనపు సూపరింటెండెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ 2 టీమ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్స్ 2 టీమ్‌లు పరీక్షల నిర్వహణ కోసం విధులు నిర్వహించనున్నారు.

**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు...**

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేయనున్నారు. సమస్యాత్మక సెంటర్ల సమాచారాన్ని ముందుగా అందిస్తే పరీక్ష కేంద్రం వద్దకు వెళ్ళి పరీక్ష పూర్తయ్యే వరకు పోలీసులు అక్కడే విధులు నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమ్మికూడవద్దని, నిషేధిత వస్తువులతో ఆ ప్రాంతాలలో తిరగవద్దని ముందే తెలియపరిచారు. పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ కేంద్రాలు పరీక్షలు ముగిసేంత వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద మొబైల్ ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధమని చెప్పారు.

## నల్లగొండ జిల్లాలో పరీక్షకు 27,905 మంది విద్యార్థులు

ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు



**ప్రజాపక్షం/నల్లగొండ:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈనెల 25వ తేదీ నుండి మార్చి 13వ తేదీ వరకు జరగనున్నాయి. నల్లగొండ జిల్లాలో 27,905 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నరు.జిల్లాలో మొత్తం 45 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఇంటర్ మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం, జనరల్, ఒకేషనల్ కోర్సులకు చెందిన మొత్తం 27,905 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొదటి సంవత్సరం జనరల్‌లో 11,807 మంది,ఒకేషనల్‌లో 2,117 మంది, రెండవ సంవత్సరం జనరల్‌లో 11,733 మంది,ఒకేషనల్‌లో 2,248 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటికే సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా 45 పరీక్ష కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగును. విద్యార్థులకు ప్రభుత్వం 5 నిమిషాల సడలింపు ఇచ్చిందని,5నిమిషాల తర్వాత ప్రధాన గేట్లు మూసివేస్తామని స్పష్టం చేశారు. ప్రతి పరీక్షా కేంద్రంలో శానిటేషన్, తాగునీరు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతిలేదు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు :డిఐఈఓ దస్రు నాయక్

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఇద్దరు ఫ్లైయింగ్ స్క్వాడ్లు, ముగ్గురు సిట్టింగ్స్ అధికారులను నియమించడంతో పాటు ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్ చెప్పారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ప్రాథమిక చికిత్స సదుపాయాలు కల్పించినట్లు వెల్లడించారు.విద్యార్థులు భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే హెల్ప్‌లైన్ నంబర్ 9848309004 నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరెస్టు

○ నాలుగు రోజుల కస్టడీ విధించిన ఢిల్లీ కోర్టు ○ ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద అర్ధనగ్న ప్రదర్శనకు సూత్రధారి అని పోలీసుల ఆరోపణ, అరెస్టు... ○ నియంతృత్వ ధోరణిలు, పిరికితనాన్ని ప్రతిబింబిస్తుంది : రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని న్యూఢిల్లీలో గత వారం ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ జరిగిన విషయం విదితమే. అయితే సమ్మిట్ సందర్భంగా ఇండియా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. ఈ నిరసనకు ప్రధాన సూత్రధారి, కుట్రదారు ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌గా పేర్కొంటూ ఢిల్లీ పోలీసులు అతన్ని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. భారత్ మండపంలో నిరసనకారులు దేశ వ్యతిరేక నినాదాలు చేస్తూ అల్లర్ల లాంటి పరిస్థితిని ప్రేరేపించడానికి యత్నించారని, చట్టవిరుద్ధ సమావేశానికి ప్రధాన కుట్రదారు, సూత్రధారి చిబ్ అని అరెస్టు మెమోలో పేర్కొన్నారు. కాగా బిబ్‌ను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టగా, అతనికి ఢిల్లీ కోర్టు నాలుగు రోజుల పోలీసు కస్టడీకి పంపింది. చిబ్ అరెస్టు తర్వాత భారీ నిరసనలు జరగవచ్చని అంచనాతో పోలీసులు రాజధానిలోని కీలక ప్రదేశాలలో భద్రతను పెంచారు. దీనితో ఈ కేసులో మొత్తం అరెస్టు చేయబడిన వ్యక్తుల సంఖ్య ఎనిమిదికి చేరుకుంది. పోలీసులు గతంలో మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు చెందిన ముగ్గురు సహా ఏడుగురు ఇండియన్ యూత్ కాంగ్రెస్ (ఐవైసి) కార్యకర్తలను అరెస్టు చేశారు. వీరిలో జితేంద్ర యాదవ్, రాజ్ గుజ్జర్, అజయ్ కుమార్‌లు ఉన్నారు. అదే విధంగా ఐవైసి ఉత్తర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి రితిక్ అలియాస్ మాంటీ శుక్లాను రాష్ట్రంలోని లలిత్‌పూర్ అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యంగా న్యూఢిల్లీలో రాజకీయ ప్రదర్శనలకు ప్రధాన కేంద్రంగా ఉన్న సున్నితమైన ప్రదేశాలలో అదనపు బలగాలను మోహరించినట్లు సీనియర్ అధికారులు తెలిపారు. చిబ్‌ను అదుపులోకి తీసుకున్న తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్ చుట్టూ భద్రతను కట్టుదిట్టం చేశారు, వ్యూహాత్మక ప్రదేశాలలో బారికేడ్లు



ఏర్పాటు చేశారు, అల్లర్ల నిరోధక బృందాలను సిద్ధంగా ఉంచారు.

**నియంతలకు భయపడం**

ఇదిలా ఉండగా, ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ భాను అరెస్టుకు నిరసనగా ఐవైసి, ఇతర పార్టీల కార్యకర్తలు 'శాంతియుత సత్రాగ్రహం' నిర్వహించారు. తాము భారతదేశ గళాలమని, నియంతలకు భయపడేది లేదని, రాజ్యాంగం కోసం పోరాడుతామని, దేశం కోసం జీవిస్తామని పేర్కొన్నారు. తమ జాతీయ అధ్యక్షుడు, కార్యకర్తల అరెస్టుపై పార్టీ కార్యకర్తలు, ఆఫీస్ బేరర్లు శాంతియుత సత్యాగ్రహం పాటిస్తున్నారని యువజన విభాగం ఒక ప్రకటనలో తెలిపింది.

**అరెస్టు పిరికితనాన్ని ప్రతిబింబిస్తుంది : రాహుల్‌గాంధీ**

కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, ఇతర కార్యకర్తల అరెస్టును కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఈ చర్య నియంతృత్వ ధోరణులు, పిరికితనాన్ని ప్రతిబింబిస్తుందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన గురించి, తన పాలన గురించి ప్రజలు గుర్తించిన అసౌకర్యకరమైన సత్యాల నుండి దృష్టిని మళ్లించడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్ష పార్టీ ఆరోపించింది. చిబ్, ఇతర ఐవైసి కార్యకర్తల అరెస్టుపై రాహుగాంధీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాజీపడిన ప్రధానమంత్రికి వ్యతిరేకంగా జాతీయ ప్రయోజనాల కోసం నిర్భయంగా తమ స్వరాన్ని వినిపించిన యువజన కాంగ్రెస్‌లోని తన తోటి కార్యకర్తలను చూసి తాను గర్విస్తున్నానని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. నేడు యువత ఉద్యోగాల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, దేశ వాతావరణం చాలా దిగజారిపోయిందని, మోడీపై ప్రజల్లో తీవ్ర కోపం ఉందని ఖర్గే పేర్కొన్నారు. 'ఆయన (మోదీ) ట్రంప్‌కు లొంగిపోయారు. తన షరతులన్నింటినీ అంగీకరించి, దేశం మొత్తాన్ని ఇబ్బంది పెట్టారు. మన రైతుల సంక్షేమం, ప్రయోజనాల కోసం పనిచేయడానికి బదులుగా, వారికి హాని కలిగించే చర్చలు జరిగాయి' అని ఖర్గే అన్నారు. మోదీ దేశ ప్రయోజనాల కోసం ట్రంప్ తో మాట్లాడుతున్నారని ప్రజలు భావించారు, కానీ వాస్తవానికి, ట్రంప్ మనల్ని బానిసలుగా చేసి, బంధన కార్మికుల వైపు నెట్టివేస్తున్నారని, ఇదంతా మోదీ చేస్తున్న పని అని మండిపడ్డారు. 'మన దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించడానికి అవసరమైన అన్ని త్యాగాలు చేస్తాము. మన దేశాన్ని తాకట్టు పెట్టిన వారిపై పోరాడుతూనే ఉంటాము, మా పోరాటాన్ని కొనసాగిస్తాము అని ఆయన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. శాంతియుత నిరసన కాంగ్రెస్ చారిత్రక వారసత్వమని రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇది మా రక్తంలో ఉంది. ప్రతి భారతీయుడి ప్రజాస్వామ్య హక్కు అని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంలో జాతీయ ప్రయోజనాలకు రాజీ పడ్డారని రాహుల్‌గాంధీ ఆరోపించారు.

# కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్

రాంచీలో టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదం ఏడుగురు మృతి

**రాంచి/శ్రీ విజయ్‌పురం:** జార్ఖండ్‌లో ఘోర విమాన ప్రమాదం సంభవించింది. చత్ర జిల్లాలోని సిమారియా సమీపంలో జరిగిన ఈ ఘటనలో ఎయిర్ అంబులెన్స్‌లో ఉన్న ఏడుగురు దుర్మరణం చెందారు. వారి మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహిస్తున్న బీచ్‌క్రాఫ్ట్ సి90 ఎయిర్ అంబులెన్స్ సోమవారం సాయంత్రం రాంచీ నుండి ఢిల్లీకి వెళుతుండగా దట్టమైన అడవులుగల సిమారియాలోని బరియాటు పంచాయతీ ప్రాంతంలో కూలిపోయింది. ఇద్దరు పైలట్‌లు సహా అందులో ఉన్న ఏడుగురు మరణించారు. మృతులను కెప్టెన్ వివేక్ వికాస్ భగత్, కెప్టెన్ సామ్రాజ్‌దీప్ సింగ్, సంజయ్ కుమార్, డాక్టర్ వికాస్ కుమార్ గుప్తా, సచిన్ కుమార్ మిశ్రా, అర్చన దేవి, ధురు కుమార్‌గా గుర్తించారు. ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోందని ఓ అధికారి పిటిఐ తెలిపారు. రాంచీ విమానాశ్రయం నుండి రాత్రి 7.11 గంటలకు బయలుదేరిన విమానం రాత్రి 7.30 గంటలకు అదృశ్యమైంది. బయలుదేరిన 20 నిమిషాల తర్వాత ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో సంబంధాలు తెగిపోయాయని ఆయన అన్నారు. రాంచీ విమానాశ్రయ డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రమాదానికి ప్రతికూల వాతావరణం ఒక కారణమని, అయితే వివరణాత్మక దర్యాప్తు తర్వాత కచ్చితమైన కారణం తెలుస్తుందని అన్నారు. ప్రతికూల వాతావరణం సమయంలో విమానం ఎగరడానికి అనుమతి ఎలా ఇచ్చారనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం దర్యాప్తు నిర్వహిస్తుందని జార్ఖండ్ ఆరోగ్య మంత్రి ఇర్ఫాన్ అన్సారీ తెలిపారు. మృతుల కుటుంబాలకు సరైన పరిహారం అందిస్తామని కూడా ఆయన అన్నారు. ఈ ప్రమాదం చాలా దురదృష్టకరమని



పేర్కొంటూ, ప్రతికూల వాతావరణం కూడా ఒక కారణమని రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ అన్నారు. దీనిని దర్యాప్తు ద్వారా నిర్ణయిస్తారని ఆయన అన్నారు. జార్ఖండ్ గవర్నర్ సంతోష్ కుమార్ గంగ్వార్ మరణాలకు సంతాపం తెలిపారు. కాగా, చత్రా జిల్లాలో విషాదం నెలకొంది, ప్రమాదంలో మరణించిన వారి సన్నిహితులు, బంధువులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన డాక్టర్ వికాస్ కుమార్ గుప్తా తండ్రి బజరంగీ ప్రసాద్ మాట్లాడుతూ తన కొడుకును రాంచీలోని సదర్ హాస్పిటల్‌లో డాక్టర్‌గా చేయడానికి తన భూమినంతా అమ్మేశానని వాపోయారు.

**సముద్రంలో కూలిన హెలికాప్టర్**

ఉత్తర, మధ్య అండమాన్ జిల్లాలోని రంగట్ నుండి ఇద్దరు సిబ్బందితో సహా ఏడుగురు వ్యక్తులతో ప్రయాణిస్తున్న పవన్ హన్స్ హెలికాప్టర్ మంగళవారం అయిన తర్వాత సముద్రంలో కూలిపోయింది. వారందరినీ రక్షించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని మాయాబందర్‌లో ల్యాండింగ్ చేయడానికి ముందు ఉదయం 9.30 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగిందని వారు తెలిపారు. సముద్రం మధ్యలో నుండి రక్షించబడిన ఐదుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బందిని ఆసుపత్రిలో చేర్చినట్లు అధికారి ఒకరు తెలిపారు. హెలికాప్టర్ ఉదయం 9.30 గంటల ప్రాంతంలో సముద్రంలో కూలిపోయింది. ప్రాథమిక విచారణలో కొంత సాంకేతిక లోపం ఉందని తేలింది. పైలట్ సముద్రంలో క్రాష్‌ల్యాండింగ్ చేసాడు అని సీనియర్ పౌర విమానయాన అధికారి తెలిపారు. ఘటనపై విచారణ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మంగళవారం పిహెచ్‌ఎల్ డౌఫిన్ ఎన్3 హెలికాప్టర్ (విటిపిహెచ్‌వై) ఉదయం 8.30 గంటలకు శ్రీ విజయ పురం (పోర్ట్ బ్లెయిర్) నుండి రంగత్‌కు బయలుదేరింది. హెలికాప్టర్ ఉదయం 9.05 గంటలకు రంగత్ హెలిప్యాడ్‌లో దిగింది. ఇది ఉదయం 9.10 గంటలకు రంగత్ నుండి మాయాబందర్‌కు మరింత ముందుకు ్ధందుకు అయింది. హెలికాప్టర్ ఉదయం 9.30 గంటలకు మాయాబందర్ హెలిప్యాడ్‌కు దాదాపు 300 మీటర్ల దూరంలో సముద్రంలో (నిస్సార నీరు) పడిపోయింది' అని నోయిడాలో ఉన్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ పవన్ హన్స్ లిమిటెడ్ ఎక్స్‌లో తెలిపింది. ఐదుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది విమానంలో ఉన్నారు. ప్రయాణికులు అందరూ సిబ్బందిని (సభ్యులు) సురక్షితంగా వెలికితీశారు. పిహెచ్‌ఎల్ అన్ని సంబంధిత ఏజెన్సీలతో చురుకుగా సమన్వయం చేసుకుంటోంది అని హెలికాప్టర్ ఆపరేటర్ తెలిపారు. సివిల్ ఏవియేషన్ డైరెక్టర్ నితేష్ రావత్ మాట్లాడుతూ 'మేము ఇంకా పైలట్ స్టేట్‌మెంట్ తీసుకోలేదు. గాయపడిన వారందరూ మాయాబందర్‌లోని డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిని శ్రీ విజయ పురంకు తీసుకురావడానికి మేము ప్రయత్నిస్తున్నాము అని అన్నారు. ఉత్తర, మధ్య అండమాన్ డిప్యూటీ కమిషనర్ సుశాంత్ పాధా మాట్లాడుతూ, రెస్క్యూ టీం, పోలీసులు, అటవీ సిబ్బంది, కోస్ట్ గార్డ్ వెంటనే చర్య తీసుకుని ఏడుగురినీ రక్షించారని చెప్పారు. హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న వారిని రజితా దేవి, కమలా చంద్ర దాస్, శిప్రా సాహా, నంబి అమ్మ, ఇద్దరు పైలట్లు, కెప్టెన్ అనిల్ జాను, కెప్టెన్ టిపిఎస్ గులియాగా గుర్తించారు. ఒక బిడ్డను ఇంకా గుర్తించలేదు. అందరూ సురక్షితంగా ఉన్నారు' అని ఆయన అన్నారు.

## నాలుగు రాష్ట్రాల్లో
# మూడు రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం

**న్యూఢిల్లీ:** నాలుగు రాష్ట్రాలలో మూడు రైల్వే ప్రాజెక్టులకు కేంద్రమంత్రివర్గం మంగళవారం ఆమోదముద్ర వేసింది. ప్రధానమంత్రి కొత్త కార్యాలయ భవనం 'సేవా తీర్థ్'లో సిసిఇఎ (ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ కమిటీ) మొట్టమొదటి సమావేశం ప్రధానమంత్రి అధ్యక్షతన ఈ నిర్ణయం తీసుకుంది. దాదాపు రూ.9,072 కోట్ల అంచనావ్యయంతో ఈ ప్రాజెక్టులు చేపడతారు. ఈ నిర్మాణంలో భాగంగా గోండియా–జబల్‌పూర్ సెక్షన్‌ను డబ్లింగ్ చేస్తారు. పునరఖ్–కుయిల్, గమ్హారియా–చాందిల్ సెక్షన్‌లలో మూడు నాలుగు లైన్లు నిర్మిస్తారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, జార్ఖండ్ రాష్ట్రాలలో ఉన్న ఎనిమిది జిల్లాల ప్రజలకు ఈ రైల్వే లైన్లు ఉపయోగపడతాయి. ప్రస్తుతం ఉన్న నెట్‌వర్కును 370 కి.మీ మేరకు పెంచుతారు. దీనివల్ల 5,407 గ్రామాలకు రైల్వే లైన్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. అదేవిధంగా శ్రీనగర్ విమానాశ్రయంలో సివిల్ ఎన్‌క్లేవ్ అభివృద్ధికి రూ.1,677 కోట్లు కేటాయిస్తూ మంత్రివర్గం తీర్మానం చేసింది. అదేవిధంగా ప్రభుత్వరంగసంస్థల పవర్‌గ్రిడ్‌లో ఈక్విటీ పెట్టుబడులను రూ.5,000 కోట్ల నుండి రూ.7,500 కోట్లకు పెంచుతూ సిసిఇఎ (ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ కమిటీ) ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దేశంలో ఉన్న చాలా కాలంగా సేవలు అందిస్తున్న సర్వీస్ ప్రొవైడర్లు, పవర్‌గ్రిడ్‌లకు ఈ ఆమోదం ఉపయోగపడుతుంది.

**పచ్చి జనపనారకు రూ.275లు మద్దతు ధర పెంపు**

గడచిన పంట సీజనుకంటే ఈసారి పచ్చిజనపనారకు కేంద్రం రూ.275లు మద్దతు ధర పెంచింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ కమిటీ క్వింటాలు పచ్చి జనపనార మద్దతు ధరను రూ.5,925 లుగా నిర్ణయించింది. 2026–27 ఆర్థిక సంవత్సరం మార్కెటింగ్ సీజనులో ఈ మద్దతు ధర అందుబాటులోకి వస్తుంది. ఈ పెరుగుదల జనపనార పెంపకందార్లకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని మంగళవారం వెలువడిన ఒక అధికారిక ప్రకటన పేర్కొంది.పశ్చిమ బెంగాల్, అసోం రాష్ట్రాలలో ప్రత్యేకించి జనపనార పెంపకందార్లకు లబ్ధి కలుగుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ సమావేశానంతరం పాత్రికేయులకు చెప్పారు.

అదేవిధంగా గుజరాత్ రాష్ట్రంలో మెట్రోను గిఫ్ట్ సిటీ నుండి షాపూర్ వరకూ పొడిగిస్తూ కేంద్రమంత్రివర్గం తీర్మానం చేసింది. నార్త్–సౌత్ కారిడార్‌లో 3.33 కిమీ నిడివిగల మార్గాన్ని కత్తగా నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టుకోసం రూ.1,067.35 కోట్లు ఖర్చు అవుతుందని అంచనావేశారు. దీనివల్ల దాదాపు 23,702 మంది ప్రయాణికులకు 2029 నాటికి ప్రయోజనం కలుగుతుంది. 2041 నాటికి 58,059 మంది ప్రయాణికులకు మేలు కలుగుతుందని అంచనావేశారు. అహ్మదాబాద్ నుండి గిఫ్ట్ సిటీకి ఇది అనుసంధానంగా ఉపయోగపడుతుంది. అనేక కంపెనీలు, విద్యాసంస్థలు, వాణిజ్య కేంద్రాలు ఈ ప్రాంతంలో ఉన్నాయి.

# షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్నిప్రమాదం

ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి

**మీరట్ :** ఉత్తరప్రదేశ్‌లో విషాద ఘటన జరిగింది. మీరట్‌లోని లిసాడి గేట్ ప్రాంతంలోని ఒక ఇంట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఒక కుటుంబానికి చెందిన ఆరుగురు మృతి చెందారు. వీరిలో నాలుగు నెలల వయసున్న ఇద్దరు కవల సోదరీమణులు, 4, 12 సంవత్సరాల వయస్సు గల ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇక్బాల్ అహ్మద్ ఇంట్లో సోమవారం రాత్రి చెలరేగిన మంటలు వేగంగా వ్యాపించాయని, ఆ సమయంలో కుటుంబంలోని చాలా మంది పురుషులు రంజాన్ నమాజ్ చేయడానికి బయటకు వెళ్లారని అధికారులు చెప్పారు. ఇంట్లో ఉన్న తప్పించుకోవడానికి చాలా తక్కువ సమయం మిగిలిందని అధికారులు తెలిపారు. బాధిత కుటుంబం టైలరింగ్, ఆన్‌లైన్ దుస్తుల వ్యాపారంలో నిమగ్నమై ఉందని, దీని కోసం మూడు అంతస్తుల ఇంటి గ్రౌండ్ ఫ్లోర్‌లో పెద్ద మొత్తంలో వస్త్రాలు నిల్వ చేయబడిందని, మంటలు వేగంగా వ్యాపించాయని పోలీసులు తెలిపారు. తాను నమాజ్ చేయడానికి వెళ్లానని కుటుంబ సభ్యుడు మహ్మద్ ఫరూఖ్ చెప్పారు. 'నేను తిరిగి వచ్చే సమయానికి, ఇంటి బయట భారీ జనసమూహం గుమిగూడింది. నా కుమార్తె, నా కొడుకు, నా తమ్ముడి కవల కుమార్తెలు, అతని కొడుకు మంటల్లో కాలిన గాయాలతో పడి ఉన్నారన్నారు. నా వృద్ధ తల్లి మంటల నుండి బయటపడింది. అయితే షాక్ కారణంగా ఆమె రక్తపోటు పెరిగిందని ఫరూఖ్ చెప్పారు. మృతులను రుఖ్సర్ (25), మహ్‌విష్ (12), హమ్మద్ (4), అక్సాస్ (4), నబియా (4 నెలలు), ఇనాయత్ (4 నెలలు)గా గుర్తించారు, వీరందరూ కిద్వాయ్ నగర్‌లోని సురాహి వాలి మసీదు సమీపంలోని గలి నంబర్ 3 నివాసితులు అని పోలీసులు తెలిపారు. గాయపడిన అమీర్ బానో (55) అనే



మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వారు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం బాధితులను నౌచండిలోని బాలే మియాన్ శ్మశానవాటికలో ఖననం చేశారు. శవపేటికలను ఇంటి నుండి బయటకు తీసుకెళ్తున్నప్పుడు హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి, అక్కడ కుటుంబ సభ్యుల నష్టానికి సంతాపం తెలిపేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడారు. సోమవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో కిద్వాయ్ నగర్‌లో ఈ సంఘటన జరిగింది. ఏడుగురు కాలిన గాయాలతో ఆసుపత్రిలో చేరారు. వారిలో ఆరుగురు మరణించారని మీరట్ ఎస్ఎస్‌పి అవినాష్ పాండే విలేకరులకు తెలిపారు. రాత్రి తర్వాత పోలీసులు మరణాలను నిర్ధారించారు. మంటల గురించి సమాచారం అందిన మూడు నిమిషాల్లోనే డయల్ 112 రెస్పాన్స్ వాహనం, ఆ తర్వాత అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారని పాండే చెప్పారు. ఈ ప్రాంతంలోని ఇరుకైన దారులు అగ్నిమాపక సిబ్బందికి పెద్ద సవాలుగా మారాయని, దీనివల్ల వారు మోటార్ సైకిళ్లను మోహరించి, తరువాత పక్కనే ఉన్న పైకప్పుల నుండి ఇంటికి చేరుకోవలసి వచ్చిందని అధికారులు తెలిపారు. భవనంలోకి ప్రవేశించడానికి అగ్నిమాపక సిబ్బంది గోడను పగలగొట్టాల్సి వచ్చిందని చెప్పారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా మేజిస్ట్రేట్ వికె సింగ్ ఈ సంఘటనను హృదయ విదారకమైనది మరియు చాలా దురదృష్టకరం అని అభివర్ణించారు.

# ఓటింగ్ రోజున పోలీసుల ర్యాండమైజేషన్

**న్యూఢిల్లీ :** పారదర్శకతను పెంపొందించే లక్ష్యంతో, ఇకపై పోలింగ్ కేంద్రాలలో మోహరించాల్సిన రాష్ట్ర పోలీసు సిబ్బందిని నియోజకవర్గాలలో మోహరించిన కేంద్ర పోలీసు పరిశీలకుల సమక్షంలో ర్యాండమైజేషన్ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. పోల్ డ్యూటీలో మోహరించిన పోలీసు సిబ్బందిని ర్యాండమైజేషన్ చేయడం తటస్థతను నిర్ధారిస్తుంది. స్థానిక పోలీసులను వారి ప్రస్తుత స్టేషన్ ప్రాంతాల వెలుపల పక్షపాతాన్ని నివారించడానికి మోహరించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులు, డిజిపిలకు రాసిన లేఖలో భవిష్యత్తులో జరిగే అన్ని లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు, 'పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో మోహరించిన రాష్ట్ర పోలీసు సిబ్బందిని ర్యాండమైజేషన్ చేయడం ఆ జిల్లాలోని నియోజకవర్గాలకు మోహరించిన పోలీసు పరిశీలకుల సమక్షంలో జరుగుతుంది' అని ఇసి సోమవారం పేర్కొంది. జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు రాష్ట్ర పోలీసు సిబ్బందిని ర్యాండమైజేషన్ చేస్తారని ఒక అధికారి తెలిపారు.

# తమిళనాట మరో కొత్త పార్టీ?

కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నట్లు వి.కె. శశికళ సంకేతాలు
దివంగత సిఎం జయలలిత జయంతి వేడుకలకు ముందు శుభవార్త వస్తుందని వ్యాఖ్య

**చెన్నై :** తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత జయంతి వేళ ఆమె స్నేహితురాలు, అన్నాడింకె బహిష్కృత నాయకురాలు వికె శశికళ కీలక ప్రకటన చేశారు. జయలలిత జయంతి వేడుకలకు ముందు శుభవార్త వస్తుందని వ్యాఖ్యానించారు. అన్నాడింకె నుంచి బహిష్కరణకు గురైన నేపథ్యంలో శశికళ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో శశికళ తాజాగా చేసిన వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. జయలలితకు నివాళులర్పించిన అనంతరం శశికళ చేసిన వ్యాఖ్యలు తాను కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నానని ఆమె పరోక్షంగా సంకేతాలు ఇచ్చినట్లు అయ్యింది. మంగళవారం మిళనాడు మాజీ సిఎం జయలలిత జయంతి. ఈ క్రమంలో శశికళ అన్నాడీఎంకే వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎంజీ రామచంద్రన్, జయలలిత స్మారక మందిరాల వద్ద పుష్పగుచ్ఛాలు పెట్టి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తన రాజకీయ అరంగేట్రం గురించి శశికళ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 'ఈ రోజు అమ్మ (జయలలిత) పుట్టినరోజు సందర్భంగా ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

**పార్టీ నుంచి సస్పెన్షన్**

మాజీ సిఎం జయలలిత 2016 డిసెంబర్‌లో మరణించడంతో, అప్పట్లో ఆమె నెచ్చెలి శశికళ అన్నాడింకె ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. అంతలోనే శశికళ అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్లారు. దీంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.

**CHANGE OF NAME**

I, Thaslim Bhanu W/o Syed Aviz, R/o. H. No. 2-93/1, Chincholi B (V), Sarangapur (M), Nirmal (Dist.) T.S have changed my name from **"THASLIM"** to **"THASLIM BHANU"** For all Records purposes.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 461 of 2025**
Between:
**M/s. Shubhanandini Chit Funds Pvt Ltd., Narsampet- Branch.** ..... Disputant.
And
**SMT. GIRAGANI KAVITHA & Others** .....Opponents
1. Smt. Giragani Kavitha, D/o. Kattaswamy, Age: 48 Years, Occ: Business, R/o: H.No: 19-198/3, Warangal Road, Narsampet, Warangal.
2. Sri. Pulsam Paparao, S/o. Ramachandraiah, Age: 45 Yrs, Occ: SGT, O/o. GPS, Erupavanigudem, Kothaguda, R/o: H.No: 2-385, Gandhinagar, Narsampet, Warangal.
3. Sri. Pulsam Saraiah, S/o.Ramachandraiah, Age: 51 Yrs, Occ: SA, O/o. MPPS, Epur,
4. Gudur, R/o. H.No: 7-26, Gandrapalle, Hanumakonda.
5. Sri. Maddela Saraiah, S/o. Paparao, Age: 48 Years, Occ: SGT, O/o. TWAHS, Seethanagaram, Gudur, R/o: H.No: 1-89, Marriguda, Kothaguda, Mahabubabad.
6. Sri. Easam Surender, S/o, Saraiah, Age: 45 Yrs, Occ: SGT, O/o. TWAHS, Madaguda, Gudur, R/o: H.No:1-6, Bhattula Pally, Kothaguda, Mahabubabad.
7. Sri. Kannanadem Pradeep, S/o Sammaiah, Age 39 Years, Occ: Bussiness, R/o. H.No: 17-28, Sarojinidevi Road, Narsampet, Warangal.
8. Sri. Giragani Kattaswamy, S/o Ramulu, Age 53 Years, Occ:Bussiness, R/o. H.No:19-199/1, Warangal Road, Narsampet, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**13-03-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided exparte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 998 of 2021**
Between:
**M/s. Shubhanandini Chit Funds Pvt Ltd., Hanamkonda- Branch.** ..... Disputant.
And
**SRI. DUDARA.SATYANARAYANA & Others** .....Opponents
1. Sri. Dudara. Satyanarayana, S/o. Chandraiah, Aged: 43 Years, Occ: Business, R/o: H.No. 6-17, Velair, Dharmasagar, Hanumakonda.
2. Sri. Ravula. Venkatesham, S/o. Mallaiah, Age: 43 Years, Occ: Line Men, O/o. TS NPDCL, Thadikal, Emp.Code. 4004732,R/o: H.No: 11-210, KakathiyaColony,Huzurabad, Karimnagar.
3. Sri. Chintha. Ramesh, S/o. Chandraiah, Age: 46 Years, Occ: Line Men, O/o. TS NPDCL, Thadikal, E.Id. 40004928, R/o: H.No. 2-56/1, Dharmaram, Kothakonda, Bheemadevarapally, Hanumakonda.
4. Sri. Jogula. Ram Mohan, S/o. Ramesh Babu, Age: 43 Years, Occ: Junior Asst, TSNPDCL, Karimnagar, E.Id.40004957, R/o: H.No: 9-5-186/3, Shiva Nagar, Sapathagiri Colony, karimnagar.
5. Sri. Bokkala. Hamsa Reddy, S/o. Linga Reddy, Age: 56 Years, Occ: Junior Asst, O/o. Veerabhadra Swamy, Devasthanam, Kothakonda, R/o: H.No: 1-113,Mustafapur, Karimnagar.
6. Sri. Panjala. Sandeep, S/o. Prabhakar, Age: 32 Years, Occ: Conductor, O/o. TS RTC, Huzurabad Depo, R/o: H.No: 1-189/1, Pathawada, Erukalagudem, Huzurabad, Karimnagar.
7. Sri. Doodala. Thirupathi, S/o. Venkataiah, Age: 50 Years, Occ: Conductor, O/o. TS RTC Jangaon, R/o: H.No: 5-59/55, Kothakonda, Bheemadevarapally, Hanumakonda.
8. Sri. Jella. Suresh, S/o. Meenaiah, Age: 35 Years, Occ: Asst. Div. Engineer, O/o. TS GENCO,Chelpur,Emp.Code.01074247,R/o: H.No:8-24/1, Kothakonda,Bheemadevarapally, Hanumakonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**13-03-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided exparte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 1003 of 2021**
Between:
**M/s. Shubhanandini Chit Funds Pvt Ltd., Mulugu- Branch.** ..... Disputant.
And
**SMT. EMPALLY NAGAMANI & Others** .....Opponents
1. Smt. Empally Nagamani, W/o. Muthesh, Aged: 33 Years, Occ: Anganwadi Teacher, R/o: H.No. 4-2/3, Eturunagaram, Mulugu.
2.
3. Sri. Chekkari. Jeevaratnam, S/o. Venkaiah, Age: 53 Years, Occ: Horticulture Mali, I.T.D.A., Eturunagaram, R/o: H.No. 12-586/11, Akulavari Ghanpur, Eturunagaram, Mulugu.
4. Sri. Esam Vishvanadam S/o. Yellaiah, Age: 56 Years, Occ: Mali, HNTC, O/o: I.T.D.A., Eturunagaram, R/o: Q.No. C-16, Akulavari Ghanpur, Eturunagaram, Mulugu.
5. Sri. Yempelli Muthesh, S/o. Sammaiah, Age: 46 Years, Occ: Private Employee, O/o: Gemini Reporter. R/o: H.No. 4-69/2, Eturunagaram, Mulugu.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**13-03-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided exparte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 338 of 2025**
Between:
**M/s. Shubhanandini Chit Funds Pvt Ltd., Hanamkonda- Branch.** ..... Disputant.
And
**SRI. SYED KHASIM & Others** .....Opponents
1. Sri. Syed Khasim, S/o Afzal, Age: 42 Years, R/o: P. No. 505, Victory Residency, 5th Floor, Rung Bar Line, Naimnagar, Hanamkonda, Hanumakonda.
2. Sri. Kodiripaka Upender, S/o Venkataiah, Age: 49 Years, Occ: Head Constable, R/o: H.No. 2-4-997, Gokul Nagar, Hanamkonda, Hanumakonda.
3. Sri. Porika Venkataswamy, S/o Bhikya Naik, Age: 51 Years, Occ: Head Constable, R/o: H.No: 1-146/1, Wivers Colony, Mulugu, Mulugu.
4. Sri. Malothu Jawahar, S/o. Lalu Naik, Age: 34 Years, Occ: Police Constable, R/o: H. No:2-68, Suryanaik Thanda, Gangireni Gudem, Shyampet, Hanumakonda.
5. Sri. Akkati Venu , S/o. Thirupathaiah, Age: 50 Years, Occ: Head Constable R/o: H.No: 32-3-169/1, Palivelpula Road, Durganagar, Road No: 6, Hanamkonda, Hanumakonda.
6. Sri. Mamidala. Ramesh, S/o.Raghupathi, Age: 49 Years, Occ: Head Constable,Emp Id: 2915, O/o.CAR Warangal City, R/o.H-No: 16-4-748, Shivanagar, Warangal
7. Sri, Sandeep Reddy Gangasani, S/o Subba Reddy, Age: 34 Years, Occ: Business, R/o: H.No: 2-9-662, TNGOS Colony. Waddepally, Hanamkonda.
8. Sri .Allampelly Ramesh, S/o. Raghupathi, Age: 48 Years, Occ: Head Constable R/o: H.No: 6-2-6/11/A, Jyothi Nagar Colony, Near Hero Honda Show Room, Jangoan.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**13-03-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided exparte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 339 of 2025**
Between:
**M/s. Shubhanandini Chit Funds Pvt Ltd., HANUMAKONDA- Branch.** ..... Disputant.
And
**SRI. BHUKYA SATHULAL & Others** .....Opponents
1. Sri.Bhukya.. Sathulal, S/o.MangiLal, Aged: 41 Years, Occ: SGT, Emp Id:1640901, O/o. MPPS, Kistapuram,Gundala, R/o: H.No. 11-49, Patha Rompaid, Yellandu, Badradhri Kothagudem.
2. Sri. Gangavathi. Ravi, S/o. Samya, Age: 33 Years, Occ: SGT, Emp Id:1644724, O/o.MPPS, peddathogu,R/o: H.No: 1-331, Survey Thanda,Komararam, Khammam.
3. Sri. Gugulothu. Shankar, S/o. Lachi Ram, Age: 43 Years, Occ: LP Gr-II,E.Id:1638238, O/o. ZPSS Ramanujavaram, Manuguru, R/o: H.No.1-117,Hubla Thanda, Yellandu, Badradhri Kothagudem.
4. Sri. Azmeera.Devalal, S/o. Chanoya, Age: 42 Years, Occ: SGT, E.Id:1641114, O/o. MPPS, jagya Thanda,Chandrapuram, R/o: H.No. 11-107, Rompaid, Yellandu, Badradhri Kothagudem.
5. Sri. Neerati.Shiva Kumar, S/o. Ilaiah, Age: 35 Years, Occ: Business, R/o: H.No.1-12, Konapuram, Chennaraopet, Warangal.
6. Sri. Veggalam.JayaKrishna, S/o. Venkateshwara Chary, Age: 45 Years, Occ: Business, R/o: H.No.C-1, Chandrugudem, Warangal.
7. Sri.Polavarapu. Venkata Ramana, S/o. Narasimha Rao. Age: 57 Years, Occ: Business, R/o: H.No.13-3-50,Mattewada, Opp: Police Station,Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**13-03-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided exparte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 340 of 2025**
Between:
**M/s. Shubhanandini Chit Funds Pvt Ltd., Hanamkonda- Branch.** ..... Disputant.
And
**SRI. KARNE SOMESHWAR & Others** .....Opponents
1. Sri. Mekala Bikshapathi, S/o, Mallaiah, Aged: 32 Years, Occ: AR Police Constable, .No.401, Head Quarters Warangal, R/o: H.No: 6-37/1, Yadav Nagar, Darmasagar, Hanumakonda.
2. Sri. Pallela Bala Raju, S/o. Narayana, Age: 35 Yrs, Occ: Mechanic-1,Id No,2421E0902276, South Central Railway, Kazipet, R/o: Q.No: 30/1, Railway Quarters, Kazipet, Kazipet.
3. Sri. Pittala Nagesh, S/o, Mallesham, Age: 48 Yrs, Occ: Mechnic-1, I.D.No. 2421604505., South Central Railway, Kazipet, R/o: H.No: 3-48A, Rampur, Darmasagar, Hanumakonda.
4. Sri, Bathula Yakaiah, S/o, Yellaiah, Age: 42, Years, Occ: Mechnic-1, I.D.No. 24211601267, South Central Railway, Kazipet, R/o: H.No: 69/6, Diesel Colony, Kazipet, Kazipet.
5. Sri. Gangarapu Arun Kumar, S/o, Asheervadam, Age: 35 Years, Occ: Police Constable I.D No,1527, Head Quarters, Warangal. R/o: H.No: H.No. 8-89, Darmasagar, Hanumakonda.
6. Sri. Mahammed Sattar, S/o, Sikender, Age: 52 Years, Occ: Mechanic-1, IDNO., 242IE140918, SC Railway, Kazipet. R/o: H.No:2-65/1/33, Model Colony Dharmasagar, Hanumakonda.
7. Sri. Shada Pochaiah, S/o, Rajaiah, Age: 36 Years, Occ: AR Police Constable, .No.498, Head Quarters Warangal,. R/o: H.No:6-9, Katkoor, Bachannapet, Jangaon.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**13-03-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided exparte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 341 of 2025**
Between:
**M/s. Shubhanandini Chit Funds Pvt Ltd., Hanamkonda- Branch.** ..... Disputant.
And
**SRI. GURRAM SRINIVAS & Others** .....Opponents
1. Sri. Gurram.Srinivas, S/o Sharavaiah, Age: 56 Years, Occ: Lecturer, O/o: Govt. Polytechnic Koratla , R/o: H.No: 19-10-58, Rangashaipet, Warangal.
2. Sri. Barigala. Sundaraiah, S/o. Narsaiah, Age: 54 Years, Occ: Dy. P.M.O, E.Id. 2130452. O/o:DM & HO Warangal, R/o: H.No: 2-1-1203/A, Lashkar Singaram, Boring Office, Naimnagar, Hanamkonda.
3. Sri. Shaga. Swamy, S/o. Mallaiah, Age: 51 Years, Occ: Teacher, O/o: AP-SWRJC(B) Sirpur. R/o: H.No: 8-179/3, Quilashapur, Raghunathpally, Jangaon.
4. Sri. Mulaparthy. Joseph, S/o. Sundara Murthy, Age: 42 Years, Occ: Jr.Asst, E.Id: 2110714, O/o: Govt. Jr.College , Mahabubabad, R/o: H.No: 45-6-550, Hari Hara Estate, Aparna Colony, Geesugonda, Warangal.
5. Sri. Ajmeera. Sammu S/o. Mothiram, Age: 50 Years, Occ: Jr.Lecturer, E.Id: 5190125, O/o. T.S.W.R.S/JC, Garepally, R/o: H.No: 31-6-47/2, Komatipally, Bheemaram, Hasanparthy, Hanumakonda.
6. Sri. Doddipati. Sudhakar, S/o. Komuraiah, Age: 47 Years, Occ: Sr.Asst, E.Id: 2108473, O/o. Govt. Polytechnic, Parkal, R/o. H.No: 5-11-826, Nayeem Nagar, Kumarpally, Hanamkonda.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**13-03-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided exparte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 459 of 2025**
Between:
**M/s. Shubhanandini Chit Funds Pvt Ltd., Thorrur- Branch.** ..... Disputant.
And
**SRI. KARNE SOMESHWAR & Others** .....Opponents
1. Sri. Karne. Someshwar, S/o. Shankaraiah, Aged: 42 Years, Occ: Business, R/o: H.No: 4-1, SVN Road, Thorrur, Mahabubabad.
2. Sri. Bhusani. Uppalaiah, S/o. Mallaiah, Aged: 41 Years, Occ: Business, R/o: H.No:15-103/B, Opp: Bus Stand, Thorrur, Mahabubabad.
3. Sri. Aluvala. Mahesh, S/o. Mallaiah, Aged: 34 Years, Occ:Police Constable (AR), O/o: DAR Mahabubabad, R/o:H.No:3-135, SVN Road, Thorrur, Mahabubabad.
4. Sri. Boga. Kumara Swamy, S/o. Venkata Mallaiah, Aged: 41 Years, Occ: Business, R/o: H.No: 16-75, Prathibha Nagar, Thorrur, Mahabubabad.
5. Sri. Jalagam.Sateesh Goud, S/o. Soma Narsaiah, Aged: 30 Years, Occ:Police Constable, O/o: Greyhounds Hyderabad, R/o: Q.No: 25, Mohin Quartors, Wyas Nagar, Rajendranagar, Hyderabad.
6. Sri. Aluvala. Yakender, S/o. Chinna Mallaiah, Aged: 39 Years, Occ:Police Constable-3374, O/o: PS, Parwathagiri, R/o: Q.No:2, PS, Parwathagiri, Warangal.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**13-03-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided exparte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 460 of 2025**
Between:
**M/s. Shubhanandini Chit Funds Pvt Ltd., Thorrur- Branch.** ..... Disputant.
And
**SRI. KARNE SOMESHWAR & Others** .....Opponents
1. Sri. Karne. Someshwar, S/o. Shankaraiah, Aged: 42 Years, Occ:Business, R/o: H.No: 4-1, SVN Road, Thorrur, Mahabubabad.
2. Sri. Aluvala. Yakender, S/o. Chinna Mallaiah, Aged: 39 Years, Occ:Police Constable-3374, O/o: PS, Parwathagiri, R/o: Q.No:2, PS, Parwathagiri, Warangal.
3. Sri. Putta Rajkumar, S/o. Katta Mallaiah, Aged: 36 Years, Occ: Police Constable, O/o: Thorrur, R/o: H.No:15-156, Manjunadha Colony, Thorrur, Mahabubabad.
4. Sri. Jalagam.Sateesh Goud, S/o. Soma Narsaiah, Aged: 30 Years, Occ:Police Constable, O/o: Greyhounds Hyderabad, R/o: Q.No: 25, Mohin Quartors, Wyas Nagar, Rajendranagar, Hyderabad.
5. Sri. Kamboji Ramesh, S/o. Yakaiah, Aged: 32 Years, Occ: Business . R/o: H.No: 15-103/B, Bhusani Colony, Thorrur, Mahabubabad.
6. Sri. Bhusani. Uppalaiah, S/o. Mallaiah, Aged: 41 Years, Occ: Business, R/o: H.No:43-103/B, Opp: Bus Stand, Thorrur, Mahabubabad.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**13-03-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided exparte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT WARANGAL**
**ARB.NO. 463 of 2025**
Between:
**M/s. Shubhanandini Chit Funds Pvt Ltd., Bhupalpally- Branch.** ..... Disputant.
And
**SRI. CHITYALA SRIDHAR & Others** .....Opponents
1. Sri. Chityala Sridhar, S/o.Bakkaiah, Age: 37 Years, Occ: Business. R/o: H.No: 11-11,Kakatiya Colony, Jangedu, Bhupalpally, Jayashankar Bhupalpally.
2. Sri. Banda Ramchandar, S/o, Posham, Age: 38 Yrs, I.D.No.01076928, Occ: Junior Plant Attendnat,O/o:KTPP,Chelpur,R/o.H.No:11-13, Kakatiya Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.
3. Sri. Eligeti Saraiah, S/o. Komuraiah, Age: 49 Yrs, Occ: PlantAttendnat, O/o. KTPP, Chelpur, R/o: H.No:9-3, Kakatiya Colony, Bhupalpally, Bhupalpally.
4. Sri. Sirikonda Mahesh, S/o. Pochalu Age: 34 Years, Occ: Junior Plant Attendnat, O/o. KTPP, Chelpur, R/o.H.No. 11-13, Kakatiya Colony, Bhupalpally, Jayashankar Bhupalpally.
5. Sri. Morey Sampath, S/o. Mallaiah, Age: 35 Years, ID.NO.01076776, Occ: Junior Plant Attendnat,O/o. KTPP, Chelpur, R/o.H.No. 4-109, Kompalli, Bhupalpally, Jayashankar Bhupalpally.
6. Sri. Chityala Odelu, S/o. Komuraiah Age: 49 Years, ID.NO.02346559, Occ: Colcutter, O/o. KTK-I, Bhupalpally, R/o. Plot.No. 272, Subash Colony, , Jayashankar Bhupalpally.
7. Sri. Kanaparthi Krishnam Raju, S/o. Thirupathaiah, Age: 40 Years, ID.NO.01239068, Occ: General Mazdoor, O/o. GDK-7 LEP, Ramagundam, R/o.H.No. 4-12/2, Krishna Colony, Jayashankar Bhupalpally.

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on.**13-03-2026** for your appearance. On that day you have to appear in person at **11.00 A.M.** Before the Deputy Registrar referred above. Other wise the case will be decided exparte.
**DEPUTY REGISTRAR OF CHITS WARANGAL**

# మావోయిస్టు పార్టీ చరమాంకం

దాదాపు ఐదు దశాబ్దాలుగా 'బూర్జువా–భూస్వామ్య పాలనకు వ్యతిరేకంగా' ఎత్తిన తుపాకీ దించకుండా ఎన్నో కష్టనష్టాలు భరిస్తూ, ప్రాణాలు ఇస్తూ, తీస్తూ పోరాటాలు సాగించిన సిపిఐ (మావోయిస్టు) ప్రయాణం చరమాంకంలో ప్రవేశించింది. నక్సల్‌బరీ రైతాంగ విప్లవం, శ్రీకాకుళం తిరుగుబాటు, పీపుల్స్‌వార్ ఇత్యాది అనేక నామాంతరాలతో పనిచేసిన విప్లవ గ్రూపుల్లో కొన్ని అంతరించిపోవటం, మరికొన్ని నామమాత్రావశిష్టం కాగా రెండు ప్రధాన గ్రూపులు – కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు–లెనినిస్టు) పీపుల్స్ వార్ గ్రూపు (పిడబ్ల్యుజి), మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ ఆఫ్ ఇండియా (ఎంసిసిఐ) 2004 సెప్టెంబర్ 9న విలీనమై సిపిఐ(మావోయిస్టు)ను ప్రకటించాయి. పిడబ్ల్యుజి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ 2004 అక్టోబర్ 14న ఈ విలీనాన్ని బహిరంగంగా ప్రకటించారు. సాయుధ పోరాటం ద్వారా భారత ప్రభుత్వాన్ని కూలద్రోయటం ఈ పార్టీ రాజకీయ ధ్యేయం కాగా, భారత ప్రభుత్వం చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం కింద దాన్ని టెర్రరిస్టు సంస్థగా పరిగణించింది. వ్యక్తుల హత్యలనుంచి సామూహిక హత్యలు, మందుపాతర్లు, బాంబుప్రేలుళ్లు, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం వగైరాలు 'విప్లవ మార్గం'గా మావోయిస్టుల ప్రయాణం సాగింది. మావోయిస్టుపార్టీ పేరుతో ప్రయాణం 22 ఏళ్లే అయినా దాని పునాదులు 1969 నాటి నక్సల్‌బరీ రైతాంగ తిరుగుబాటులో ఉన్నాయి. దాదాపు 12 రాష్ట్రాల్లోని 50–60 జిల్లాలకు విస్తరించిన సిపిఐ(మావోయిస్టు) ఈనాడు చేతివ్రేళ్లపై లెక్కించదగిన నాయకులు, కొద్దిమంది పార్టీ అనుచరులకు పరిమితమైన వాస్తవం ఆ పార్టీ చరమాంకాన్ని సూచిస్తున్నది. 1961దరిమిలా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో మావో నాయకత్వంలో చైనా కమ్యూనిస్టు పార్టీ సృష్టించిన సైద్ధాంతిక చీలిక ప్రధాన హేతువుగా 1964లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో చీలిక దరిమిలా సిద్ధాంత రాద్ధాంతాలనుంచి తలెత్తిన అతివాద తీవ్రవాదం సాయుధ పోరాట మార్గానికి బాటవేసింది. సిద్ధాంతరీత్యా ఈ మార్గాన్ని అంగీకరించని కమ్యూనిస్టు పార్టీలను రివిజనిస్టులు, నయా రివిజనిస్టులుగా నిందించారు. అయినా ఆ పార్టీలు 'విప్లవ గ్రూపుల' అసమాన త్యాగాలను చిన్నచూపు చూడలేదు. సిపిఐ (మావోయిస్టు) అగ్రనాయకుడు తిప్పిరి తిరుపతి అకా దేవ్‌జీ, కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి చొక్కారావు అకా దామోదర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు నూనె నర్సింహారెడ్డి అకా గంగన్న, మరో 15మంది దళ సభ్యులు రెండ్రోజుల క్రితం తెలంగాణ పోలీసులకు లొంగిపోయారు. డిజిపి శివధర్‌రెడ్డి వారిని మంగళవారం మీడియా ముందు హాజరుపరిచి, ఆర్థిక సహాయం చెక్కులు అందజేశారు. అగ్రనాయకుడు గణపతి ఎక్కడో చికిత్సలో ఉన్నట్లు తెలియజేస్తూ తెలంగాణ నాయకత్వం దాదాపు ముగిసినట్లు ప్రకటించారు. మిగిలిఉన్న 10–11 మంది కూడా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు.

మావోయిస్టు ఉద్యమం ఎదుగుదల స్తంభించిపోవటానికి, లొంగుబాట్లకు కారణాలనేకం. కొత్తవారు పార్టీలోకి రాకపోవటం, నాయకులు వృద్ధులై ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ ఉండటం, ఆదరించిన ఆదివాసీ తండాలే ప్రభుత్వ అభివృద్ధి పథకాలకు లోబడి దూరం కావటం, ఇన్‌ఫార్మర్‌లు పెరగటం, అన్నిటికీ మించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మావోయిస్టులను అంతం చేయటానికి 2026 మార్చి 31గడువుగా నిర్ణయించి, ఆపరేషన్ కగార్ పేరుతో గడ్చిరోలీ(మహారాష్ట్ర) నుంచి అంబుజ్‌మడ్ (చత్తీస్‌ఘడ్ కీకారణ్యం) వరకు అదనపు బలగాలను మోహరించి బూటకపు ఎన్‌కౌంటర్లకు పాల్పడటంతో పలువురు అగ్రనాయకులు, కేడర్లు లొంగుబాటు బాటపట్టారు. కేంద్రప్రభుత్వం ఎంతగా కక్షగట్టిందంటే, ఆపరేషన్ కగార్ ఆపుచేసి, మావోయిస్టులతో చర్చలు జరపాలని సిపిఐ తదితర పార్టీ లు ప్రజాస్వామిక వాదులు చేసిన విజ్ఞప్తులను చెవిన పెట్టలేదు. ప్రభుత్వంతో చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, తమది అజ్ఞాతవాసంలో ఉన్న పార్టీ కాబట్టి తమ వేగుల వ్యవస్థ ద్వారా ఎక్కడెక్కడో ఉన్న నాయకుల మధ్య చర్చలకు రెండు నెలల వ్యవధి కావాలని, అంతవరకు ఎన్‌కౌంటర్లు ఆపుచేయాలని మావోయిస్టు పార్టీ స్వయంగా విజ్ఞప్తి చేసినా హోంమంత్రి అమిత్ షా మొండిగా తిరస్కరించారు. ఆయుధాలతో సహా లొంగిపోండి – ప్రభుత్వ పునరావాస ప్యాకేజి తీసుకోండి అంటూ ఎన్‌కౌంటర్లు కొనసాగించారు. సీనియర్ నాయకుల్లో ఒకరైన మల్లోజుల వేణుగోపాలరావు ఆర్నెల్లక్రితం మహారాష్ట్ర పోలీసులకు లొంగిపోయి ఆయుధం అప్పగించి, అడవుల్లోని అన్నలకు లొంగిపొమ్మని విజ్ఞప్తి చేసిన సందర్భం రానున్న పరిణామాలకు సంకేతమైంది. ఆ తదుపరి ఎన్నో బూటకపు ఎన్‌కౌంటర్లు, డజన్‌లకొద్దీ కేడర్ల లొంగుబాటు జరిగింది. ఆదివాసీ పోరాట యోధుడైన హిడ్మాను బూటకపు ఎన్‌కౌంటర్‌లో ఆంధ్ర పోలీసులు మట్టుపెట్టిన తదుపరి లొంగుబాట్లు పెరిగాయి. గత సంవత్సరంన్నర కాలంలో 500 మందికి పైగా లొంగిపోయారు.

అమిత్ షా ప్రత్యేక సాయుధ బలగాలను ప్రయోగించి మావోయిస్టులను ఏరివేయటంలో కృతకృత్యం కావచ్చు. కాని కమ్యూనిజాన్ని అంతం చేయలేరు. అడవిబాటవీడి జనజీవన స్రవంతిలోకి వచ్చిన మావోయిస్టు నాయకులు, కేడర్లు కూడా నింపాదిగా ఆలోచించుకుని, ప్రపంచవ్యాప్తంగా మారిన పరిస్థితుల్లో మార్క్సిజం వెలుగులో అనుసరించదగ్గ మార్గమేదో సరైన నిర్ణయాలకు రావాలి. సిపిఐ కమ్యూనిస్టుల పునరేకీకరణను కోరుకుంటోంది. దీనిపై కమ్యూనిస్టుపార్టీల్లో, మధ్య చర్చలు జరగాలి. మావోయిస్టులు కూడా భాగస్వాములు కావాలి. ఇవాళ ద్రవ్యపెట్టుబడి దోపిడీ దాని కొమ్ముగాసే బూర్జువా పార్టీలను కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత మాత్రమే సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతుంది. ●



## నా స్థాయి ఏమిటో నాకు తెలుసు

**'భవిష్యత్తులో జాతీయస్థాయిలో పాత్ర పోషించడంలో 'నా స్థాయి ఏమిటనేది నాకు తెలుసు'. 1997లో నా తండ్రి దివంగత ముఖ్యమంత్రి 'కలైంజర్' కరుణానిధికి ప్రధానమంత్రి పదవికోసం వచ్చిన ప్రతిపాదనను తిరస్కరించినపుడు 'నా స్థాయి నాకు తెలుసు' అన్నారు. అప్పడు ఆయన వారి స్థాయికి అనుగుణంగా రాష్ట్ర రాజకీయాలపై దృష్టి పెడతానని స్పష్టం చేశారు. నేను కూడా నా తండ్రి మాటలకు అనుగుణంగానే నడుచుకుంటాను. ఎన్నికైన ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు బిజెపి ప్రయత్నిస్తోంది. ద్రావిడ నమూనా తమిళనాడులో ప్రభుత్వం సమ్మిళిత వృద్ధిని, రికార్డు స్థాయిలో పురోగతిని ప్రజలకు అందించింది'.**

- తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్




# యుద్ధ నౌకల ప్రదర్శన వేదిక 'అభ్యాస మిలన్-2026'

భారత నావికాదళం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 13వ ఎడిషన్ 'ఎక్సర్‌సైజ్ మిలన్–2026'కు ఏపిలోని విశాఖపట్నం వేదిక కావడం మన తెలుగు వారికి హర్షదాయకం. అంతర్జాతీయ నౌకాదళ సమీక్షతో పాటు 72కు పైగా దేశాలు, 60కి పైగా యుద్ధనౌకలతో కూడిన కాన్‌క్లేవ్ మిలన్ 2026కు ప్రత్యేకం. భారత నావికాదళం ఫిబ్రవరి 15–25, 2026 వరకు విశాఖ రేవులో జరుగుతున్న 13వ ఎడిషన్ ఎక్సర్‌సైజ్ మిలన్ 2026 ద్వారా మహాసాగర్ దార్శనికత కింద భారతదేశ నావికా దౌత్యపు పరాకాష్టను సూచిస్తున్నది ఈ మహా వేదిక. ఫిబ్రవరి 2026 మాసం ప్రపంచ సముద్ర నావికా సమాజానికి చారిత్రాత్మక నెలగా గుర్తుండిపోతుంది. ఈ విన్యాసం ద్వారా అంతర్జాతీయ నావికా దళాల కామ్రేడరీ, సమన్వయం, సహకారం లాంటి అంశాలపై దృష్టి సారించబడుతున్నది. ఇండో–పసిఫిక్ ప్రాంత సముద్ర జలాల్లో జలాంతర్గామి యుద్ధ వ్యతిరేకత, గగన రక్షణ, సముద్ర భద్రతలను కూడా నొక్కి చెప్పడం జరుగుతుంది.

**అభ్యాస మిలన్ 2026 మహోన్నత లక్ష్యాలు :**

అభ్యాస మిలన్–2026 కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదు, ఇది ఒక అధిక తీవ్రత కలిగిన కార్యాచరణ ప్రయోగశాల. అమెరికా, రష్యా, జపాన్, ఆస్ట్రేలియా వంటి విభిన్న నావికాదళాలు ఒకే చోట సంఘటిత శక్తిగా పనిచేయగల సామర్థ్యాన్ని పరీక్షించడం అనే మహత్తర లక్ష్యాన్ని తీసుకున్నారు. సముద్ర జలాలపై ఆధునిక యుద్ధ శిక్షణలో భాగంగా లైవ్‌ఫైర్ డ్రిల్, యాంటీసబ్‌మెరైన్ వార్‌ఫేర్, సంక్లిష్ట ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ విన్యాసాలు కూడా ప్రదర్శించబడుతున్నాయి. పైరసీ, డ్రోన్ సమూహాలు, సముద్ర ఉగ్రవాదం లాంటి సాంప్రదాయేతర సవాళ్లకు సమిష్టిగా సమాధానాలు అన్వేషించడం జరుగుతుంది. శోధన, రక్షణ, విపత్తు సహాయ ప్రోటోకాల్స్ క్రమబద్ధీకరణకు నిపుణుల అభిప్రాయ మార్పిడి కూడా లక్ష్యంగా తీసుకోబడింది.

అభ్యాస మిలన్–2026లో పాల్గొనాల్సిందిగా 135 దేశాలకు ఆహ్వానాలు పంపించగా 72 దేశాలు పాల్గొంటున్నాయి. భారత నావికాదళం మిలన్–2026లో భాగంగా తూర్పు నావల్ కమాండ్‌లో మిలన్ విలేజ్‌ను కూడా ప్రారంభించడం ముదావహం. బంగాళాఖాతం నేడు 60కి పైగా యుద్ధనౌకల నిలయంగా మారిన అపురూప సందర్భం ఇది. భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విమాన వాహన నౌక ఐఎన్‌ఎస్ విక్రాంత్, డిస్ట్రాయర్లు, స్టెల్త్ ఫ్రిగేట్లు లాంటివి ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాయి. వీటితో పాటు వివిధ దేశాల అత్యాధునిక నావికాదళ సామర్థ్యాలకు కూడా వేదిక అవుతున్నది. మన దేశ భద్రతలో నిరంతరం డేగ కన్నేసి కాపాడుతున్న నావికా, గగన, ఆర్మీ దళాల సేవలను గుర్తిస్తూ వారందరికీ మన కృతజ్ఞతలు తెలియజేద్దాం. జై జవాన్ జై కిసాన్ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా గొంతులు కలుపుదాం.

**(భారత నావికాదళం 15–25 ఫిబ్రవరి 2026 వరకు నిర్వహిస్తున్న 'ఎక్సర్‌సైజ్ మిలన్ 2026' శుభ సందర్భంగా)**

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి,** 9949700037

# వంద రూపాయల కోసం... కుల ఆధిపత్యానికి పసిప్రాణాన్ని తీస్తారా?



**మన్నారం నాగరాజు**
**సామాజిక రాజకీయ విశ్లేషకులు**

నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటన ఒక గ్రామంలో జరిగిన చిన్న ఘర్షణ కాదు; అది తెలంగాణ సమాజానికి ఎదురుగా నిలబెట్టిన ఒక నైతిక అద్దం. వంద రూపాయల కోసం, కుల ఆధిపత్యం పేరుతో, ఒక పసిప్రాణాన్ని బలిగొనడం మన సమాజం ఎంత లోతుగా కుల ద్వేషంలో, అమానుష భావజాలంలో, క్రూరమైన అధికార సంబంధాల్లో చిక్కుకుపోయిందో చూపించే నగ్న సత్యం. దేవుడి దర్శనానికి వచ్చిన ఒక చాకలి కుటుంబాన్ని తక్కువ జాతి అంటూ అవమానించడం, మహిళలను తోసేయడం, చిన్న పిల్లవాడిని కొట్టడం, చివరకు ఒక చిన్నారి ప్రాణం పోవడం — ఇవి ఒక్కో నేరం మాత్రమే కాదు, ఇవి మన సామాజిక నిర్మాణం ఎంత పతన స్థితిలో ఉందో తెలియజేసే సంకేతాలు.

ఈ సంఘటనను కేవలం క్రిమినల్ కేసుగా చూడటం మన సామాజిక అజ్ఞానానికి నిదర్శనం. ఇది ఒక వ్యవస్థాగత వైఫల్యం. మనం దేవుడి ముందు అందరూ సమానమని మాట్లాడతాం, కానీ దేవుడి సన్నిధిలోనే కులం ఆధారంగా మనుషులను వేరుచేస్తాం. భక్తి, ఆధ్యాత్మికత, సంస్కృతి గురించి పెద్దపెద్ద మాటలు మాట్లాడే సమాజం, అదే సంస్కృతి పేరుతో ఒక కుటుంబాన్ని నరికి వేయగలిగే స్థితికి చేరుకోవడం మన నైతిక విరూపం. మతం మానవత్వాన్ని బోధించాల్సింది పోయి, సామాజిక హింసకు ఒక కవచంలా మారుతున్న దురదృష్టకర పరిణామం ఇది.

కులం అనేది కేవలం ఒక గుర్తింపు కాదు. అది ఒక శక్తి వ్యవస్థ. ఎవరు ఆధిపత్యంలో ఉండాలి, ఎవరు ఆదేశాలు పాటించాలి, ఎవరు మౌనంగా ఉండాలి అనే సామాజిక శ్రేణిని అది నిర్దేశిస్తుంది. కుమ్మెర ఘటనలో కనిపించిన హింస వ్యక్తిగత కోపం కాదు, అది శతాబ్దాలుగా నిర్మితమైన ఒక అధికార సంబంధాల ఫలితం. బాధితులు కాళ్లపై పడి వేడుకున్నా కనికరం చూపకపోవడం, చిన్న పాపను కాళ్లతో తన్నడం, ఆయుధాలతో దాడి చేయడం — ఇవి ఒక వ్యక్తి మానసిక వికృతి మాత్రమే కాదు, ఇది సమాజం న్యాయంగా భావించే ఒక క్రూరమైన నైతిక నిర్మాణం.

గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం— అందరూ ఈ ఘటనలో ఒక స్థాయిలో బాధ్యత వహించాల్సిందే. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు వేయడం కాదు, ప్రజాస్వామ్యం అంటే ప్రతి పౌరుడికి భద్రత, గౌరవం, సమాన హక్కులు. ఒక చిన్న పాపను కాపాడలేని వ్యవస్థను ప్రజాస్వామ్యం అని పిలవగలమా? లేక అది కులాధిపత్య ప్రజాస్వామ్యమా? శక్తివంతమైన కుల సమూహాలను ఎదుర్కొనే ధైర్యం లేకపోతే ప్రజాస్వామ్యం ఒక ఖాళీ నాటకంగా మారుతుంది.

రాజకీయ వ్యవస్థ కులాన్ని ఒక రాజకీయ మూలధనంగా మార్చుకుంది. ఓటు బ్యాంక్ రాజకీయాలు కులాన్ని విభజన సాధనంగా ఉపయోగిస్తున్నాయి. బలమైన కుల సంఘాలను వ్యతిరేకిస్తే ఓట్లు పోతాయనే భయం నాయకులను మౌనంగా మారుస్తోంది. పాలక పక్షాలు కఠిన చట్ట అమలు చేయడంలో వెనుకడుగు వేస్తున్నా యి, ప్రతిపక్షాలు సంఘటనలను రాజకీయ లాభాల కోసం వినియోగించుకుంటున్నా యి. కానీ వ్యవస్థాగత మార్పులపై నిజమైన రాజకీయ సంకల్పం లేదు. ఇది రాజకీయ నైతిక పతనానికి స్పష్టమైన ఉదాహరణ.



మీడియా కూడా తన బాధ్యతను విస్మరిస్తోంది. కుల దురహంకార హింస జరిగినప్పుడు కొన్ని రోజులు సంచలనం సృష్టించి, తర్వాత మరచిపోవడం సాధారణం. టిఆర్‌పి కోసం బాధితుల కన్నీళ్ల ను వినియోగించుకోవడం, కానీ విధాన మార్పులపై నిరంతర చర్చ చేయడంలో విఫలమవడం మీడియా వైఫల్యం. మేధావులు, అకాడమికులు, పౌర సంఘాలు కూడా చర్చల పరిమితిలోనే ఉండిపోతున్నారు. నిరంతర ఉద్యమం లేకుండా సమాజ మార్పు సాధ్యం కాదు. కుల దురహంకార హింసను చట్టం ద్వారా మాత్రమే నిర్మూలించడం అసాధ్యం. ఇది మానసిక, సామాజిక, సాంస్కృతిక విప్లవాన్ని కోరుతుంది. మన మనసుల్లో ఉన్న కుల భావజాలం, కుటుంబాల్లో ఉన్న కుల గర్వం, గ్రామాల్లో ఉన్న కుల ఆధిపత్యం, అన్నీ ప్రశ్నించబడాలి, సవాలు చేయబడాలి, కూల్చివేయబడాలి. విద్యా వ్యవస్థలో సమానత్వం, మానవ హక్కులు, సామాజిక న్యాయం వంటి విలువలను బలంగా చేర్చాలి. పిల్లలు చిన్నప్పటి నుంచే అందరూ సమానమే అనే భావనతో పెరగాలి.

గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, యువతకు చట్టపరమైన రక్షణ, ఆశ్రయ కేంద్రాలు, హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయాలి. కులాంతర ప్రేమ, వివాహం చేసే యువతకు భద్రత కల్పించడం రాష్ట్రం బాధ్యత. ప్రేమ వ్యక్తిగత నిర్ణయం, అది కుల పెద్దల పంచాయితీలకు సంబంధించిన విషయం కాదు. ప్రతి కుల దురహంకార కేసును రాష్ట్ర స్థాయి పర్యవేక్షణలో విచారణ చేయాలి. ప్రత్యేక పోలీసు సెల్‌లు, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, సాక్షుల రక్షణ పథకాలు అమలు చేయాలి.

కులాంతర వివాహాలను ప్రోత్సహించే పథకాలను కేవలం ఆర్థిక ప్రోత్సాహకాలకే పరిమితం చేయకుండా సామాజిక గౌరవం కలిగించే విధంగా అమలు చేయాలి. ఇలాంటి జంటలను సమాజం గౌరవించేలా ప్రచారం చేయాలి. సినిమా, సాహిత్యం, కళలు, సోషల్ మీడియా— అందరూ కుల దురహంకారాన్ని సవాలు చేయాలి మరియు సమానత్వాన్ని జరుపుకోవాలి. యువత ఈ మార్పులో కీలక పాత్ర పోషించాలి. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో, ప్రతి కళాశాలలో కుల వ్యతిరేక సంభాషణ జరగాలి. సంభాషణ లేకుండా మార్పు జరగదు, విమర్శ లేకుండా సంస్కరణ సాధ్యం కాదు.

కుల దురహంకార హింస కేవలం దళితుల సమస్య కాదు, ఇది సమాజం మొత్తానికి సంబంధించిన నైతిక సంక్షోభం. ఒక సమాజం తన యువతను ప్రేమించినందుకు చంపితే, ఆ సమాజానికి భవిష్యత్తు లేదు. అభివృద్ధి అనేది కేవలం ఆర్థిక సూచికలు కాదు; అది మానవ గౌరవం, సమానత్వం, న్యాయంపై ఆధారపడిన సామాజిక స్థితి.

కుల గౌరవం అనే భావన ఒక భ్రమ. నిజమైన గౌరవం ఇతరులను సమానంగా చూడటం ద్వారా వస్తుంది. కులం ఆధారంగా గౌరవం అనే భావన మన సమాజాన్ని విభజించి, హింసకు దారి తీస్తోంది. కుమ్మెర ఘటన మనకు ఒక హెచ్చరిక. మౌనం అపరాధం. నిర్లక్ష్యం సహకారం. తటస్థత అన్యాయం. మనం మాట్లాడాలి, మనం ప్రశ్నించాలి, మనం మారాలి. కుల గౌరవం కాదు— మానవ గౌరవమే తెలంగాణ సమాజానికి భవిష్యత్తు.

# క్వాంటం కంప్యూటింగ్ యుగం - ఇంజనీరింగ్ విద్యలో అవసరమైన మార్పులు

ప్రపంచం, ప్రస్తుతం డిజిటల్ విప్లవాన్ని అనుభవిస్తోంది. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల మధ్య మరో విప్లవాత్మక మార్పు క్వాంటం కంప్యూటింగ్ రూపంలో ముందుకు వస్తోంది. భవిష్యత్తులో కంప్యూటింగ్ వ్యవస్థలను పూర్తిగా మార్చగల సామర్థ్యం ఉన్న ఈ సాంకేతికతలో గణితం కీలక పాత్ర పోషిస్తోంది. క్వాంటం కంప్యూటింగ్ అభివృద్ధి చెందుతున్న ఈ సమయంలో, ఇంజనీరింగ్ విద్యాసంస్థలు తమ బోధన విధానాలను మరియు కోర్సు నిర్మాణాలను సమకాలీన అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడం అత్యవసరం అయింది.

సాధారణ కంప్యూటర్లు బిట్లపై పనిచేస్తాయి. ప్రతి బిట్ 0 లేదా 1 అనే రెండు స్థితుల్లో మాత్రమే ఉంటుంది. అయితే, క్వాంటం కంప్యూటర్లు క్యూబిట్లను ఉపయోగిస్తాయి. క్యూబిట్లు ఒకేసారి 0 మరియు 1 రెండూ ఉండే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. దీనిని సూపర్‌పొజిషన్ అంటారు. అలాగే క్యూబిట్ల మధ్య ఉండే అనుసంధానాన్ని ఎంటాంగిల్మెంట్ అని అంటారు. ఈ రెండు లక్షణాలు క్వాంటం కంప్యూటింగ్‌కు అసాధారణ శక్తిని అందిస్తున్నాయి. క్వాంటం కంప్యూటర్లు క్లిష్టమైన గణనలను తక్కువ సమయంలో పూర్తి చేయగలవు. ఔషధ పరిశోధన, క్రిప్టోగ్రఫీ, వాతావరణ అంచనాలు, మెటీరియల్ సైన్స్ వంటి అనేక రంగాల్లో ఇవి విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు.

**గణితం ప్రాముఖ్యత**

క్వాంటం కంప్యూటింగ్ పూర్తిగా గణిత సూత్రాలపై ఆధారపడి ఉంటుంది. ఇది కేవలం కంప్యూటర్ సైన్స్ లేదా ఫిజిక్స్‌కు మాత్రమే పరిమితం కాదు. గణితం ఈ రంగానికి పునాది లాంటిది.క్వాంటం కంప్యూటింగ్‌లో లీనియర్ ఆల్జీబ్రా ప్రధాన పాత్ర పోషిస్తుంది. క్యూబిట్ల స్థితులను వెక్టర్ల రూపంలో సూచిస్తారు. మ్యాట్రిక్స్ ద్వారా క్యూబిట్లపై జరిగే ఆపరేషన్లు వివరించబడతాయి. క్వాంటం గేట్లు అన్నవి మ్యాట్రిక్స్ ఆపరేషన్లుగా పనిచేస్తాయి. కాబట్టి లీనియర్ ఆల్జీబ్రా మీద పట్టు లేకుండా క్వాంటం కంప్యూటింగ్‌ను అర్థం చేసుకోవడం అసాధ్యం. క్వాంటం వ్యవస్థల ప్రవర్తన ప్రాబబిలిటీ ఆధారంగా ఉంటుంది. క్యూబిట్ల స్థితులను కొలిచినప్పుడు ఫలితాలు నిర్దిష్టంగా ఉండవు. అవి సంభావ్యతల ఆధారంగా వస్తాయి. అందువల్ల ప్రాబబిలిటీ సిద్ధాంతం క్వాంటం ఆల్గోరిథంలలో కీలకంగా ఉపయోగపడుతుంది. క్వాంటం కంప్యూటింగ్లో సాధారణ సంఖ్యలు సరిపోవు. కాంప్లెక్స్ సంఖ్యలు విస్తృతంగా ఉపయోగించబడతాయి. క్యూబిట్ల స్థితులు మరియు వాటి మార్పులు కాంప్లెక్స్ సంఖ్యల ద్వారా వ్యక్తీకరించబడతాయి. క్వాంటం ఆల్గోరిథంల రూపకల్పనలో గ్రూప్ థియరీ ముఖ్య పాత్ర పోషిస్తుంది. సిమెట్రీలు మరియు నిర్మాణాత్మక విశ్లేషణల కోసం ఈ గణిత విభాగాలు అవసరం. క్వాంటం వ్యవస్థల డైనమిక్సును వివరించడానికి డిఫరెన్షియల్ సమీకరణాలు ఉపయోగిస్తారు. ముఖ్యంగా శ్రోడింగర్ సమీకరణ క్వాంటం మెకానిక్సుకు పునాది.



**భవిష్యత్ అవకాశాలు:**

క్వాంటం కంప్యూటింగ్ సైబర్ సెక్యూరిటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చు. ప్రస్తుత ఎన్క్రిప్షన్ విధానాలను ఇది సులభంగా ఛేదించే అవకాశం ఉంది. అదే సమయంలో మరింత భద్రమైన క్వాంటం క్రిప్టోగ్రఫీ పద్ధతులను అభివృద్ధి చేయగలదు.మెడికల్ రంగంలో కొత్త ఔషధాల రూపకల్పన వేగవంతం అవుతుంది. వాతావరణ మార్పులపై ఖచ్చితమైన అంచనాలు చేయడం సులభమవుతుంది. ఫైనాన్స్ రంగంలో రిస్క్ విశ్లేషణ మెరుగుపడుతుంది.

**ఇంజనీరింగ్ విద్య అప్డేట్ ప్రాముఖ్యత:**

ప్రపంచం వేగంగా మారుతున్న ఈ సమయంలో విద్యా వ్యవస్థ కూడా మారాలి. ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యాసంస్థలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలి. లేకపోతే విద్యార్థులు ఉద్యోగ రంగంలో పోటీ పడలేరు. కావున పాఠ్యాంశాలలో మార్పులు అవసరం. ప్రస్తుత ఇంజనీరింగ్ కోర్సుల్లో క్వాంటం కంప్యూటింగ్‌కు తగిన ప్రాధాన్యం లేదు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని క్వాంటం కంప్యూటింగ్, డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి కోర్సుల ను ప్రవేశపెట్టాలి.క్వాంటం కంప్యూటింగ్ అనేది ఫిజిక్స్, గణితం, కంప్యూటర్ సైన్స్ కలయిక. అందువల్ల అంతరశాఖ బోధన అవసరం. విద్యార్థులకు విభిన్న రంగాల పరిజ్ఞానం అందించాలి.విద్యాసంస్థలు పరిశోధనపై దృష్టి పెట్టాలి. క్వాంటం కంప్యూటింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం కల్పించాలి.

టెక్నాలజీ కంపెనీలతో భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించాలి. ఇది వారి నైపుణ్యాలను పెంపొందిస్తుంది. క్వాంటం కంప్యూటింగ్ కొత్త రంగం కావడంతో అధ్యాపకులు కూడా శిక్షణ పొందాలి. కొత్త బోధన పద్ధతులను అవలంబించాలి.ఆన్లైన్ కోర్సులు,వర్చువల్ ల్యాబ్‌లు, సిమ్యులేషన్ టూల్స్ ఉపయోగించడం ద్వారా విద్యార్థుల అవగాహన పెరుగుతుంది.

**దేశంలో అవకాశాలు మరియు సవాళ్లు:**

భారతదేశం క్వాంటం కంప్యూటింగ్ రంగంలో ముందుకు రావడానికి మంచి అవకాశాలు ఉన్నాయి. ప్రభు త్వం ఇప్పటికే క్వాంటం టెక్నాలజీపై పలు కార్యక్రమాలు ప్రారంభించింది. అయితే సాంకేతిక నిపుణుల కొరత ఒక ప్రధాన సవాలు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యాసంస్థలు కూడా ఆధునిక సాంకేతికతను స్వీకరించాలి. ఇందుకు ప్రభుత్వ సహాయం మరియు పరిశ్రమల మద్దతు అవసరం. విద్యార్థులు కూడా స్వయంగా నేర్చుకునే అలవాటు పెంచుకోవాలి. ఆన్లైన్ వనరులను ఉపయోగించాలి. గణితంపై పట్టు పెంచుకోవాలి. పరిశోధన దృక్పథాన్ని అభివృద్ధి చేసుకోవాలి.

**గణితం – భవిష్యత్ సాంకేతికతకు పునాది**

గణితం లేకుండా క్వాంటం కంప్యూటింగ్ సాధ్యం కాదు. భవిష్యత్తులో టెక్నాలజీ రంగంలో ఎదగాలంటే గణితంపై బలమైన పట్టు అవసరం. అందువల్ల పాఠశాల స్థాయి నుంచే గణిత బోధనను బలోపేతం చేయాలి.క్వాంటం కంప్యూటింగ్ అభివృద్ధి కేవలం సాంకేతిక రంగానికే కాదు, ఆర్థిక వ్యవస్థకు కూడా ఉపయోగపడుతుంది. కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టించబడతాయి. పరిశోధన రంగం అభివృద్ధి చెందుతుంది.

క్వాంటం కంప్యూటింగ్ భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఈ రంగంలో గణితం కీలకమైన పునాది. నేటి ఇంజనీరింగ్ విద్యాసంస్థలు సమకాలీన అవసరాలను గుర్తించి తమ బోధన విధానాలను నవీకరించాలి. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమలు, ప్రభుత్వం కలిసి పని చేస్తేనే క్వాంటం కంప్యూటింగ్ రంగంలో దేశం ముందంజలో నిలుస్తుంది. భవిష్యత్ ప్రపంచాన్ని నిర్మించేది నేటి విద్యా వ్యవస్థే. అందువల్ల సాంకేతిక మార్పులను స్వీకరించి విద్యను ఆధునికీకరించడం సమయానుకూలమైన అవసరం మాత్రమే కాకుండా జాతీయ అభివృద్ధికి కీలకమైన అంశం కూడా.

మహేశ్వరం భాగ్యలక్ష్మి
అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇన్ మాథమెటిక్స్
సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్
హైదరాబాద్, 9505618252

## రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### నష్టపోయిన పంటను పరిశీలించిన ఎమ్మెల్యే పటేల్..



**ప్రజాపక్షం/బైంసా :** నిన్న ఈదురు గాలులతో వర్షం వడగళ్లు కురవడంతో నియోజకవర్గంలో మొక్కజొన్న ఇతర పంటలు వేసిన రైతాంగానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ డిమాండ్ చేశారు.తానూర్ మండలంలోని ఎల్వత్ లో నష్టపోయిన మొక్కజొన్న,జొన్న పంటలను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి ఉందని,మొక్కజొన్న,జొన్న,శనగ రైతులు అపారంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు.మొక్కజొన్న ఎకరానికి 30 నుంచి 40 క్వింటాల్ల దిగుబడి వస్తే,ఈ వర్షంతో ఎకరానికి ఐదు కుంటలు మాత్రమే వచ్చే పరిస్థితి ఉందని తక్షణమే అధికారులు స్పందించి సర్వే చేపట్టాలన్నారు.ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని,రైతుల పక్షాన పోరాడుతానన్నారు. వచ్చే పంట నష్టాన్ని వివరిస్తామన్నారు.ఎకరానికి రూ. 50 వేల నష్టపోయారని ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

## నలుగురు కౌన్సిలర్లకు ఘన సన్మానం



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఒకేసారి నలుగురు కౌన్సిలర్లుగా ఎన్నిక కావడం సంఘానికి గర్వకారణమని అసోసియేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన నలుగురు కౌన్సిల్ సభ్యులను వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి నలుగురు సభ్యులు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఎన్నికైన కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ విజేతకు సన్మానం



**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి:** రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొని విజయం సాధించిన జిల్లా జట్టులో భాగమైన కమ్మర్‌పల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని బుషాను వ్యాయామ ఉపాధ్యాయులు నాగభూషణంను ప్రధానోపాధ్యాయులు సాయన్న ప్రోత్సహించి శాలువతో మంగళవారం సత్కరించి అభినందించారు. మున్ముందు కూడా క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చాటి పాఠశాలకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు.విద్యార్థినిని సర్పంచ్ కొత్తపల్లి హారిక అశోక్, ఉపసర్పంచ్ కొత్తపల్లి అశోక్, వీడీసీ సభ్యులు భోగ రామస్వామి, క్యాషియర్ బుచ్చి మల్లయ్య, వీడీసీ సభ్యులు,ప్రజలు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్

**ప్రజాపక్షం మెదక్ :** ఇందిరమ్మ రాజ్యంలోని తెలంగాణ ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని, వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత ప్రత్యేక దృష్టి పెట్టిందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హవెలె ఘనపూర్ మండలానికి చెందిన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేశారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీలేదన్నారు. అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూ అబివృద్దిపై దృష్టి పెట్టామన్నారు. యాంత్రికరణ పథకం ద్వారా రైతులకె సబ్సిడి పై వ్యవసాయ పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామిలను ఒక్కొక్కటిగా నేరవెరుస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యాక్రమంలో డిఏఓ దేవకూమార్, ఎడి విజయ నిర్మల, ఎమ్ఆర్ఓ సింధు రేణుక, మున్సిపల్ చైర్మన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ నరేష్ గౌడ్, నాయకులు గంగాధర్, పరుశురామ్ గౌడ్, అంజనేయులు గౌడ్, శంకర్ గౌడ్, దాయర రవి, హాపిజ్, గుండారం కిరణ్ గౌడ్, నాగిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ ట్రాక్టర్ పట్టివేత

**ప్రజాపక్షం / రెబ్బెన :** రెబ్బెన మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టరును పోలీసులు పట్టుకున్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో మంగళవారం ఉదయం వాహనాల తనిఖీలు చేపట్టారు.పాసిగం నుండి రెబ్బెన వైపు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టరును ఎస్ఐ వెంకటకృష్ణ స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న డ్రైవర్, యజమాని నీకోడే తిరుపతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'పది' పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు అనుమతించొద్దు

**ప్రజాపక్షం/నిజామాబాద్:** 10వ తరగతి వార్షిక పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో పాటు పరీక్షల నిర్వహణ విధులు నిర్వర్తించే చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లకు కూడా సెల్‌ఫోన్ అనుమతించబడదని స్పష్టం చేశారు. మార్చి 14 నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్‌మెంటల్ అధికారులతో కలెక్టర్ సమావేశమై దిశానిర్దేశం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రశ్నపత్రాల లీకేజీ వంటి వాటికి ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్‌ఫోన్లను లోనికి అనుమతించకూడదని ఒకవేళ ఎవరైనా తీసుకవస్తే మెయిన్ గేటు వద్దనే స్వాధీనం చేసుకుని డిపాజిట్ చేసుకునేలా అన్ని సెంటర్ల వద్ద ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# పకడ్బందీగా 'ఇంటర్' పరీక్షలు..

### కలెక్టర్ ఇలా త్రిపాఠి




**ప్రజాపక్షం/నిజామాబాద్:** ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బంధీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇంటర్మీడియట్, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సిఎస్ రామకృష్ణారావు సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరే వరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్ కొరత లేకుండా విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కలెక్టర్ ఇంటర్, 10వ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సిఎస్ దృష్టికి తెచ్చారు. ఈనెల 25 నుండి మార్చి 18 వరకు కొనసాగనున్న ఇంటర్ వార్షిక పరీక్షలకు మొత్తం 36963 మందికి గాను 58 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, మార్చి 14 నుండి ఏప్రిల్ 15 వరకు జరిగే 10వ తరగతి పరీక్షలకు జి ల్లాలో 24542 మందికి గాను 144 పరీక్షా కే ంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. సెల్‌ఫోన్లు, పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, 10వ తరగతి పరీక్షల ను విజయవంతంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు య ంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామ ని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్, డీఈఓ అశోక్, డీపీఓ శ్రీనివాస్‌రావు, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న, మున్సిపల్ కమీషనర్లు జాదవ్‌కృష్ణ, గంగాధర్, ఉమామహేశ్వర్‌రావు అధికారులు పాల్గొన్నారు.

## పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్‌కు..

# రూ. 77 కోట్ల నిధులు

### ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్



**ప్రజాపక్షం/బైంసా :** పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ఉన్నప్పటికి పిప్రి గ్రామ రైతులకు సాగునీరు అందకుండా గత పాలకులు చేశారని,అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతులు నష్టపోయారని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు.పలుమార్లు ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడంతో అప్పటి ప్రభుత్వం 58 కోట్లు కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం 77 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ లిఫ్ట్ ద్వారా పిప్రి,నగర్,రాయపూర్ కాండ్లి,తో పాటు పలు గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందన్నారు.పిప్రి నుండి సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్‌కి విన్నవించడంతో 77 కోట్ల నిధులు ఇచ్చి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.గత పది సంవత్సరాలుగా ఇక్కడి పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతులకు అన్యాయం జరిగిందన్నారు.వచ్చే జూన్ కల్లా ఈ లిఫ్ట్ ద్వారా ఐదు వేల ఎకరాలకు సాగునీటినీ అందిస్తామన్నారు.

## బొగ్గు నాణ్యతే సింగరేణి భవిష్యత్తుకు బాట

### డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు




**ప్రజాపక్షం / మందమర్రి :** బొగ్గు నాణ్యతను కాపాడటం ద్వారానే సింగరేణి సంస్థ భవిష్యత్తు బలోపేతం అవుతుందని డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మందమర్రి ఇల్లందు క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన ఉత్పత్తి, నాణ్యత సమీక్ష సమావేశంలో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని మాట్లాడారు. వినియోగదారుల అవసరాలు, మార్కెట్ పోటీని దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి ప్రమాణాలను పెంచాలని సూచించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను వినియోగించుకుంటూ ప్రతి దశలో నాణ్యత నియంత్రణపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు నాణ్యతపై అవగాహన కేవలం అధికారులకే కాకుండా క్షేత్రస్థాయి ఉద్యోగులందరికీ ఉండాలని, ఉత్పత్తి నుంచి సరఫరా వరకు నాణ్యత ప్రమాణాలు పాటిస్తేనే సంస్థ ప్రతిష్ట నిలబడుతుందని వివరించారు. మార్కెటింగ్, క్వాలిటీ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు. జీఎం కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్ కార్పొరేట్ హైదరాబాద్ శ్రీనివాస్, మందమర్రి, బెల్లంపల్లి ఏరియా జీఎంలు రాధాకృష్ణ, విజయ భాస్కర్ రెడ్డి, రీజినల్ క్వాలిటీ అధికారులు వీరభద్రరావు, సుజోయ్ ముజేందర్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### మెదక్‌లో 28 పరీక్ష కేంద్రాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు, కలెక్టర్



**ప్రజాపక్షం మెదక్ :** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల నిర్వహణకు పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులకు సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ నగేష్, ఎస్పీడీ వి శ్రీనావాస రావు, డీఈఓ విజయ, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డిపిఓ యాదయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేది నుంచి వచ్చే నెల (మార్చి) 16వ తేదీ వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం లో 6309, రెండవ సంవత్సరం 6025 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. జిల్లాలోని మొత్తం 28 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్రాలలో క్లాక్ రూమ్ సౌకర్యం ఉండాలని ఎట్టి పరిస్థితి లో మొబైల్ ఫోన్ లను లోపలికి తీసికుపోకుండా పక్కాగా నిఘా పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా హాల్ టిక్కెట్ పైన క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశారని తద్వారా పరీక్ష కేంద్రాల్లో వివరాలను (లోకేషన్) తెలుపుతుందన్నారు. అలాగే విద్యార్థులు సమస్యలను నివృత్తి చేసుకోనుటకు కంట్రోల్ రూమ్ 76710 33323, 960 361 5652 కి ఫోన్ చేయవచ్చన్నారు. పరీక్షలు సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలోనే ఉండాలన్నారు. పరీక్షలు సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి మందులు అందుభాటులో ఉంచాలన్నారు. ప్రత్యేక ఆర్‌టిసి బస్సులను ఏర్పాటు చేయాలన్నా రు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ సెక్షన్ అమలు చేయాలని పోలీసు యంత్రాంగం ను కలెక్టర్ కోరారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బయో మెడికల్ పరిశ్రమలో భారీగా విదేశీ మద్యం పట్టివేత

### సుమారు రూ.40 లక్షలు విలువైన 783 విదేశీ మద్యం బాటిళ్లు స్వాధీనం
### నలుగురు నిందితుల అరెస్ట్, ఎక్సైజ్ అధికారులు



**ప్రజాపక్షం/నర్సాపూర్:** మెదక్ జిల్లా నర్సాపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామ సమీపంలోని మరిడి బయోమెడికల్ పరిశ్రమలో మంగళవారం ఎలాంటి అనుమతులు లేని భారీగా విదేశీ మద్యం లభ్యం అయినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హరికిషన్, మెదక్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఏసీ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఫోర్స్ మెంట్ ఏ ఈ ఎస్ శ్రీనివాస్ రావు లు తెలిపారు.నర్సాపూర్ మండలం కాగజ్ మద్దూర్ గ్రామ శివారులోని మరిడి బయో మెడికల్ పరిశ్రమ ప్రాంగణంలో ఉన్న గదులలో ఈ విదేశీ మద్యం నిల్వ ఉన్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు నర్సాపూర్ ఎక్సైజ్ సీఐ గులాం ముస్తఫా, మెదక్ ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ ఆధ్వర్యంలో దాడులు చేపట్టారని తెలిపారు. ఈ దాడుల్లో భాగంగా పరిశ్రమలోని గదుల్లో తనిఖీలు చేయగా ఈ విదేశీ మద్యం బయటపడిందని తెలిపారు. ఈ మద్యాన్ని ధ్వంసం చేయమని ఈ పరిశ్రమకు పంపారని అయితే ఇక్కడి వర్కర్లు ధ్వంసం చేయకుండా వారి గదుల్లో నిల్వ ఉంచారన్న అనుమానాన్ని ఎక్సైజ్ అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ దాడుల్లో లభ్యమైన 783 విదేశీ మద్యం బాటిళ్లు ఉండగా వీటి విలువ సుమారు 40 లక్షలు ఉంటుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన బాటిళ్లను నిలువ ఉంచుకున్న నలుగురు వ్యక్తులు అభయ్ కుమార్, షేక్ నాగుల్ మీరా, కుమార్ సాయి, రాజేష్ లను అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. వారిని విచారించగా హైదరాబాదులోని సనత్ నగర్ నుంచి వచ్చినట్లు తెలిపారని అన్నారు. ఆ పరిశ్రమపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న ప్రశ్నకు అధికారులు జవాబు ఇస్తూ పూర్తి విచారణ జరిపిన తర్వాత ఆ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలా మద్యం ఎక్కడ నుంచి వచ్చింది అన్న సమాచారాన్ని రాబట్టవలసి ఉందని తెలిపారు. చర్యలు తీ సుకుంటామని వారు విలేకరులకు వెల్లడించా రు. ఈ దాడుల్లో నర్సాపూర్ ఎక్సైజ్ సీఐ గులాం ముస్తఫా, మెదక్ ఎన్ ఫోర్స్ మెంట్ ఈ ఐ చంద్రశేఖర్, ఎక్సైజ్ ఎస్సైలు రాఘవేందర్ రావు, అజీజ్, అరుణ సి బ్బందియాదయ్య ఎండి అబీబ్ హుస్సేన్, విట్టల్, కిరణ్, ప్రభాకర్ ,రాజశేఖర్, సతీష్ మోహన్, రామారావు నాయక్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతం

### జెడ్‌పి సిఇఓ దుర్గం శంకర్

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి,మండల స్పెషల్ ఆఫీసర్ దుర్గం శంకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా చూడాలని,లబ్ధిదారులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు.నిర్మాణాల్లో నాణ్యత విషయంలో రాజీ పడకూడదని,పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి,హౌసింగ్ ఏఈ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### దిలావర్‌పూర్ కస్తూర్బా పాఠశాలలో..

అనంతరం ఆయన మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,కేజీబీవీ పాఠశాలలను సందర్శించారు.త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల ప్రిపరేషన్ తీరును అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ఒత్తిడికి లోనూకాకుండా పరీక్షలకు సిద్ధం కావాలని,వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో బోధించాలని తగు సూచనలు జారీ చేశారు.పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న కనీస వసతులను కూడా ఆయన ఈ సందర్భంగా పరిశీలించారు.

## పకడ్బందీగా పరీక్షలు జరగాలి..

### ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ ప్రతినిధి:** జిల్లాలోని ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొని అనంతరం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు.జిల్లాలో రేపటి నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు 31 కేంద్రాల్లో 17,526 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. అలాగే మార్చి 14 నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు 52 కేంద్రాల్లో 10,928 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, బెంచీలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసి బస్సులను నడపాలని, కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల తరలింపు వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, ఆర్డీఓ స్రవంతి, డిఐఈఓ గణేష్ జాదవ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అధికార దాహంతో కాంగ్రెస్ అరాచకాలు

### కాలం ఎవరికీ శాశ్వతం కాదు
### కెటిఆర్ హెచ్చరిక



**ప్రజాపక్షం/ ఆదిలాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, అధికార బలంతో అరాచకాలను సృష్టిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మండిపడ్డారు. ఆదిలాబాద్ సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో పాటు ఇతర పార్టీ నాయకులను మంగళవారం ఆయన మరామర్శించారు. అనంతరం జైలు వెలుపల మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎన్ని అక్రమాలకు పాల్పడినా ప్రజలు బిఆర్ఎస్‌కే పట్టం కట్టారని, కానీ ఆ తీర్పును గౌరవించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్‌సిపిఐ కూటమికి 14 స్థానాలు మెజారిటి వచ్చినప్పటికి, కేవలం 7 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామికంగా అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కనుసన్నల్లోనే స్థానిక మంత్రి వివేక్ వెంకటస్వామి, అధికార యంత్రాంగం అరాచకాలు చేస్తున్నారని ఆరోపించారు. కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేయడమే కాకుండా, మహిళా ప్రజాప్రతినిధులపై భౌతిక దాడులు చేయడం దేశ రాజకీయ చరిత్రలోనే అత్యంత దిగజారుడు చర్య అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న రెండేళ్లలో మళ్లీ కేసిఆర్ ప్రభుత్వం రావడం ఖాయమని, అప్పుడు అరాచకవాదులకు తగిన శిక్ష పడుతుందని అన్నారు. న్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందని, బాల్క సుమన్‌కు త్వరలోనే న్యాయం జరుగుతుందని కేటిఆర్ ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్యేలు ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గంగుల కమలాకర్, సంజయ్ కల్వకుంట్ల, కె.పి వివేకానందగౌడ్, మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్, గొంగిడి సునీత, జీవన్‌రెడ్డి, నాయకులు జాన్సన్ నాయక్, గెల్లు శ్రీనివాస్, తుంగ బలు సతీశ్, పల్ల ప్రవీణ్, బిఆర్ఎస్‌వి నాయకులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు

### ఎస్‌పి పరితోష్ పంకజ్



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** నేటి నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ఏ లాంటి అవాంచనీయ సంఘటనలు జరగకు ండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేననట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గం టల వరకు పరీక్షలు జరుగనున్న నేథ్యంలో పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఏలాంటి జిరాక్స్ సెంటర్లు తెరచి ఉంచకూడదని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి. యస్, యస్ (144 సెక్షన్ ) అమలులో ఉం టుందని సెంటర్ల వద్ద గుంపులుగా తిరగడం నిషేదమని స్పష్టం చేశారు. ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఇతర ఎవరూ కూడా పరీక్షా కేంద్రం లోకి సెల్‌పోన్ వినియోగించరాదని తెలిపారు. జిల్లా పోలీసు అధికారులతో ని ర్వహించిన టెలి కాన్ఫరెన్స్‌లో తమ పరిధిలోని ప్రతి పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేకంగా సందర్శించి కనీస వసతులు ఉన్నా యా లేదా పరిశీలించాలని సూచించారు. జిరాక్స్ సెంటర్లను మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది ఎగ్జామ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాని ప్రశ్నా పత్రాలు పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు ,అనంతరం పోస్టాపీసుకు తరలించే వరకు ఎస్కార్ట్ ఏ ర్పాటు చేసి భద్రత కల్పించాలని తెలిపారు. ఏ లాంటి ఎలక్టానిక్ పరికరాలు అనుమతించరాద ని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు చేశారు.

## కాంగ్రెస్ గూండాయిజం నశించాలి

**ప్రజాపక్షం/మంచిర్యాల :** కామారెడ్డి బిజెపి ఎంఎల్ఏ కాటిపల్లి వెంకటరమణ రెడ్డి క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని నిరసిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో బిజెపి నాయకులు ఆందోళన చేపట్టారు. మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ జోన్ల అధ్యక్షులు రాజ్ కుమార్, సత్రం రమేష్, బొట్ల సత్యం ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది.ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించిన వెంకటరమణ రెడ్డిపై కక్షపూరితంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దాడులకు ఉసిగొల్పుతున్నారని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన శాసనసభ్యుడికే రక్షణ లేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. రామచంద్రరావు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు తమ గూండాయిజం ఆపకపోతే బిజెపి కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అధికార గర్వంతో దాడులకు పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేశారు.బిజెపి సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు



ప్రజాపక్షం/మెట్‌పల్లి : ఫిబ్రవరి 24తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రే వంత్ రెడ్డిని సోమవారం సా యంత్రం మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబా ద్రి, వైస్ ఛైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి, వైస్ ఛైర్మన్ గా ఓంకారి నవీన్ కుమార్ గెలుపొందగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జీ జువ్వాడి నర్సింగరావులతో కలిసి మర్యాదపూర్వకంగా సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు. నూతనంగా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లి ంబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ కుమార్లు గెలుపొందిన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న



ప్రజాపక్షం/మల్లాపూర్: సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఈదురుగాలులకు మండలంలోని ఆయా గ్రామాల్లో మొక్కజొన్న పంట నేలకొరిగింది. మండలంలోని వేంపల్లి , వెం కట్రావుపేట గ్రామంలో చాలామంది రైతులకు చెందిన మొక్కజొన్న పంట అకాల వర్షానికి నేల వాలడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేయించి నష్టపరిహారం అందించేలా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ యాప్‌పై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ పై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్ మొబైల్ యాప్ వినియోగంపై సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిపిఒ,ఆర్.ఐ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఆదాయ ధృవీకరణ పత్రం యాప్ ద్వారా జారీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించి మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ ప్రవేశ పెట్టిందని, త్వరలోనే ఈ యాప్ ద్వారా ఆదాయ ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని అన్నారు.మీసేవ ఫీల్డ్ వెరిఫికేషన్ మొబైల్ యాప్ వినియోగం పై గ్రామపంచాయతీ అధికారులు, ఆర్.ఐ లు, ఇతర రెవెన్యూ సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలన అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులు కట్టలేదని హాల్ టికెట్లు నిలిపివేస్తే ఆ కళాశాల గుర్తింపు రద్దు: ఆజాద్ డిమాండ్

ప్రజాపక్షం/పెద్దపల్లి : ఈ నెల 25 వ తేదీ నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రవేట్ ,కార్పొరేట్ విద్యా సంస్థలు ఫీజుల పేరిట హాల్ టికెట్లు ఇవ్వకుండా ఉంటే వెంటనే ఆ కళాశాల గుర్తింపు రద్దు చేయాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆజాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇంటర్మీడియట్ బోర్డు విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి పెద్దపెల్లి జిల్లాలోని అన్ని మండలాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు సకాలంలో హాల్ టికెట్లు అందజేయాలని, పకడ్బందీగా ఈ పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆజాద్ కోరారు. ఫీజుల పేరిట హాల్ టికెట్లు నిలిపివేస్తే ఆ కళాశాలల పై భౌతిక దాడులు చేస్తామని ప్రవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలను హెచ్చరించారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాపక్షం/ముత్తారం : రానున్న రెండు రోజుల్లో అకాల వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో వర్షాలు కురిసినట్లయితే రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా. భీమిశెట్టి భాస్కర్ రావు తెలిపారు. పంటలలో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్త తీసుకోవాలి. వర్షం పడిన 24 గంటల్లో నీటిని బయటికి పంపించే ఏర్పాటు చేయాలని, బలమైన ఈదురు గాలులకు పెద్ద చెట్ల కొమ్మలు విరిగే అవకాశం ఉంది. ఏవైతే కొమ్మలు విరిగాయో వాటిని కత్తిరించి కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును పేస్టు లాగా పూయాలని, కోత కోసిన పండ్లు గాని, కూరగాయలు గాని త్వరగా మార్కెట్‌కి చేర్చాలి లేదా తడవకుండా టార్పాలిన్లు కప్పి ఉంచాలి,మామిడిలో కాయలకు బ్యాగింగ్ చేసి ఉన్నట్టయితే తొలగించాలి లేకపోతే పండ్లు పాడైపోతాయి. పండు ఈగల నివారణకు మలాథియాన్ 2 మిల్లీ లీటర్లు లీటర్ నీటి కలుపుకొని పిచికారి చేయాలని,మామిడి కాయలు తడవటం వలన ఆంత్రక్నోస్ మచ్చ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున కాపరాక్సీ క్లోరైడ్ మందును 30 గ్రాములు, స్ట్రెప్టోమైసిన్ 10 గ్రాములు 30 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని వారు అన్నారు.ఆకులు, పిందెల మీద మచ్చ తెగులు వచ్చే అవకాశం ఉన్నందున రైతు సోదరులు సాఫ్ అనే మందును 2 గ్రాములు, స్టెప్టోమైసిన్ 1 గ్రాము లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని అన్నారు.

## తాటి చెట్టుపై నుండి మోకుజారి గీత కార్మికుడికి గాయాలు



ప్రజాపక్షం/రామడుగు:మండలం లోని చిప్పకుర్తి గ్రామానికి చెందిన బుర్ర లచ్చగౌడ్ తన వృత్తి పనిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారిపోవడంతో చెట్టుపై నుండి కింద పడిపోయి తీవ్ర గాయాల పాలయ్యారు. చుట్టుపక్కల ఉన్న తోటి గీత కార్మికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు వెంటనే కుటుంబ సభ్యులు గ్రామస్థులు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన లచ్చ గౌడ్, ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణ సహాయ సహకారాలు అందించాలని గీత కార్మిక సంఘం సభ్యులు కోరారు.

# గోదావరి పరిశుభ్రత అందరి బాధ్యత

### రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ప్రజాపక్షం/ధర్మపురి : జీవనది గోదావరి పరిశుభ్రత కోసం పార్టీలు,జెండాలకతీతంగా స్థానికంగా ఉన్న అన్నివర్గాల ప్రజలూ భాగస్వామ్యులు కావాలని,నదీ పవిత్రతను కాపాడటం అందరి బాధ్యతగా భావించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక సంఘం నూతన పాలకవర్గం ఇటీవలే కొలువుదీరగా వారి ఆధ్వర్యంలో గోదావరి నది స్వచ్ఛతకై మంగళవారం ప్రారంభించిన స్వచ్ఛ ధర్మపురిస్వచ్ఛ గోదావరి పారిశుద్ధ్య కార్యక్రమానికి మంత్రి అడ్లూరి హాజరయ్యారు.ఈ సందర్భంగా గోదావరి పరిశుభ్రతకోసం మున్సిపల్ నూతన పాలకవర్గం చక్కటి కార్యక్రమంతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారని ఈ క్రమంలో నదీ తీరాన్ని పరిశుభ్రంగా ఉంచడం ఎంతో అవసరమని అన్నారు.గోదావరి పవిత్రత లక్ష్యంగా తాము చేపట్టిన స్వచ్ఛ ధర్మపురి స్వచ్ఛ గోదావరి కార్యక్రమంలో ధర్మపురి క్షేత్రంలో పుట్టిపెరిగిన వారు జన్మభూమి రుణం తీర్చుకొనేందుకు ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో శ్రమదానం చేయాలని మంత్రి సూచించారు. నదీ స్వచ్ఛత ఒక్కరోజు కార్యక్రమం కాకుండా 365 రోజులు నిర్వహించాల్సిందిగా అందరికీ విజ్ఞప్తి చేశారు. నదీనీరు కలుషితంకాకుండా భక్తులు వదిలే బట్టలు, కొబ్బరిచిప్పలు,ఫోటోలు, జంతు బలులు ఒక నిర్దిష్ట ప్రదేశంలో కొనసాగేలా శాశ్వత చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనికోసం మున్సిపల్ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.2027 ధర్మపురి కేంద్రంగా జరిగే గోదావరి నది పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందన్నారు. దీనిలో భాగంగా ధర్మపురిలో చేపట్టే అభివృద్ధి పనుల అంచనాలు తయారు చేయడానికి ఈనెల 27న ప్రభుత్వం నియమించిన కన్సల్టెన్సీ ప్రతినిధులు క్షేత్రానికి వస్తున్నారని మంత్రి చెప్పారు.పట్టణంలో మిగిలియున్న డ్రైనేజీ, రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. డంపింగ్ యార్డు సమస్యకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి రాజేష్,వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్రీనివాసరావు,తహసీల్దార్ ఏ.శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు,ఆలయ కమిటీ సభ్యులు, మెప్మా సిబ్బంది, మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు



ప్రజాపక్షం/పెద్దపల్లి:అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం రోజున పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్‌చంద్ కళ్యాణ మండపంలో పెద్దపల్లి మున్సిపల్,మండలానికి చెందిన 213 మంది లబ్ధిదారులకు రూ.2,13,49,737 / కోట్ల విలువ గల కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లిని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలోనే బస్సు డిపో, బైపాస్ రోడ్డు,సర్కార్ దవాఖాన తదితర అభివృద్ధి పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. తమ పాలనలో అవినీతికి తావు లేదని నీతివంతమైన పాలనను అందిస్తూ ప్రజల అభిమానాన్ని పొందామని అందుకు ఇటీవల జరిగిన ఎన్నికలే నిదర్శనం అన్నారు.కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నాయ్యర్, మార్కెట్ చైర్మన్ మల్లారెడ్డి,తహల్దార్ రాజయ్య తోపాటు పలువురు కౌన్సిలర్లు ,పలు గ్రామాల సర్పంచ్‌లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు , మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్‌పై దృష్టి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :పట్టణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసినందున పట్టణాలలో నూతనంగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అధికారులు దృష్టి సారించాలని, ప్రతి వార్డు పరిధిలో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహిస్తూ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల మార్చ్ 5 నాటికి బేస్మెంట్ స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉపాధి హామీ పనులు, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి వచ్చే చెల్లింపులు లబ్దిదారుల అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో పెట్టుబడి సమస్యలతో బాధపడుతున్న నిరుపేదలకు మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపిడిఒ లు,ఎఇలు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి



ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట జిల్లా లో పదవ తరగతి పరీక్షలు అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ సమావేశమందిరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు2026 నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంట్ అధికారులు. కస్టోడియన్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లాలో మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 15358 విద్యార్థులు అందులో 7700 బాలురు, 7637 బాలికలతో పాటు ప్రైవేటు విద్యార్థులు 21 మంది పరీక్ష రాయనున్నారు. నిర్వహణ కోసం చీఫ్ సూపరిండెంట్లు 82, డిపార్టుమెంటు అధికారులు 82, కస్టోడియన్ ఆఫీసర్లు 9 మందిని నియమించినట్లు తెలిపారు. 82 కేంద్రాల్లో వాష్‌రూంలు, క్లీనింగ్, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం. ఏఎన్ఎం మెడికల్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు విధులు నిర్వహించే సెంటర్‌లో అన్ని వసతులు ఉన్నాయో లేదో చెక్ చేసుకోవాలని, సిసి కెమెరాలు తప్పనిసరి అని, అన్ని గదుల్లో వెలుతురు వచ్చేలా ట్యూబ్‌లైట్లు అమర్చుకోవాలని , ఫర్నిచర్ కొరత లేకుండ చూసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి సెంటర్‌కు వచ్చేందుకు బస్సు సౌకర్యం కల్పించి పరీక్ష సమాయానికి గంట ముందు సెంటర్‌కు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సెంటర్ పరీక్ష నిర్వహించి పూర్తి బాధ్యత చీఫ్ సూపరింటెండెంట్ మాత్రమే, పరీక్ష నిర్వహించే ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలో పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూం నుండి సెంటర్లకు, పరీక్ష పూర్తయ్యాక పేపర్లకు పోలీసు అధికారుల సమక్షంలో ఎస్కార్టు సహాయంతో తీసుకెళ్లాలన్నారు. పదవతరగతి పబ్లిక్ పరీక్షలకు 2026 బోర్డు ప్రతి రూంలో పరీక్ష రాసే విద్యార్థులకు సమయం తెలుపాలని. సమయానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు మినహాయింపు కల్పించినట్లు తెలిపారు. అందరు అధికారులు సమన్వయంతోపనిచేసి ఎక్కడ అవాంచనీయ సంఘటనలు జరుగకుండ విద్యార్థులు ప్రశాంతవాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రతీపరీక్ష నిర్వహణకు 3, 4 రోజుల గ్యాప్‌వున్నందున చదువుకోవటానికి స్కూల్‌కు వచ్చే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ప్రి మెట్రిక్ స్కాలర్‌షిప్ ప్రక్రియ సైతం వేగంగా పూర్తి చేయాలని, పిఎం శ్రీలో ఎంపిక చేసిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో డిఇఒ శ్రీనివాస్‌రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేసేవారే జర్నలిస్టులు

### హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని



ప్రజాపక్షం/హుజురాబాద్:ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రోంటాల సుహాసిని అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రెస్ క్లబ్ సర్వ సభ్య సమావేశం అధ్యక్షుడుకాయితి రాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చేందుకు... వలు గుర్తించేందుకు జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొని నిస్వార్థంగా పని చేస్తుంటారని ఆమె అన్నారు. సమస్యలను వెలికి తెచ్చే క్రమంలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులు ఉన్నారని అన్నారు. అనంతరం విలేఖరులు మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్, సీనియర్ జర్నలిస్టులు తిరునగరి ఆంజనేయ స్వామి, నంబి భరణి కుమార్, చిలుక మారి సత్యరాజ్, కేదాసి శ్రీధర్, పరాంకుశం కిరణ్ కుమార్, పిల్లల సతీష్, ఎడ్ల కుమార్, ఫహీం, నిమ్మటూరి సాయికృష్ణ, ముస్కె శ్రీనివాస్, పోతరాజు సంపత్, నాగవెల్లి రాజు, భారత రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సిగరెట్ల అమ్మకాలపై ఆకస్మిక దాడులు

ప్రజాపక్షం/వేములవాడటౌన్: నకిలీ సిగరేట్ల విక్రయాలపై వేములవాడ పట్టణంలో పలు కిరాణా,సూపర్ మార్కెట్,పాన్ షాప్ లలో మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు టాస్క్‌ఫోర్స్ సి.ఐ నటేష్ తెలిపారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ సిగరేట్ల విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణంలో పలు కిరాణా షాప్స్,సూపర్ మార్కెట్లు, పాన్ షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందని, ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ సిగరేట్లు విక్రయించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.ప్రజలు, వ్యాపారులు చట్టాలను పాటించాలని సూచిస్తూ, నకిలీ సిగరేట్ల తయారీ లేదా విక్రయాలపై ఏవైనా సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం తెలియజేయాలని కోరారు.అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులకు ప్రజల సహకారం అవసరమని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.ఈ టాస్క్ లో టాస్ఫోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

## కెసిఆర్ మళ్లీ సిఎం కావాలని కోరుతున్న ప్రజలు

### మాజీ మంత్రి హరీష్‌రావు



ప్రజాపక్షం/సిద్దిపేట: కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. బీరప్ప స్వామి దయతో మీ అందరి ఆశీస్సులతో కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన జోస్యం చెప్పారు. సిద్దిపేట జిల్లా కెసిఆర్ స్వగ్రామమైన చింతమడకలో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో మాజీ మంత్రి హరీష్‌రావు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ బీరప్ప స్వామి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహించటం పట్ల నిర్వాహకులను అభినందించారు. రప్ప ఉత్సవాలకు తన వంతు సహకారంగా లక్ష రూపాయలు అందచేసినట్లు తెలిపారు. అనంతరం సిద్దిపేట రూరల్ మండలం సీతారాంపల్లి, బచ్చాయిపల్లి గ్రామంలోని దొంగల శ్రీకాంత్‌రెడ్డి కుటుంబాన్ని, దుర్గం ఎల్లం కుటుంబాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు పరామర్శించారు. ఈకార్యక్రమంలో సుడా మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి. భాను, రంగాచారి,రమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## నృసింహుడి బ్రహ్మోత్సవాలకు మంత్రులకు ఆహ్వానం





ప్రజాపక్షం/ధర్మపురి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీలక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 27 నుండి 13 రోజులపాటు జరగనుండగా బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా కోరుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,దేవాదాయశాఖ కమిషనర్ డా.ఎస్.హరీష్ లను హైదరాబాద్ లోని వారి వారి ఛాంబర్లలో ధర్మపురి ఆలయ అధికారులు కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ,బొజ్జ రాజగోపాల్ శర్మ,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ లు స్వామివారి శేషవస్త్రం కప్పి ప్రసాదం చిత్రపటం అందించి ఆహ్వానం పలికారు.

## మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము



ప్రజాపక్షం/ఇల్లందకుంట:అకాల వర్షం ఈదు రు గాలులతో నేలకొరిగిన మొక్కజొన్న పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము అన్నారు. ఇల్లందకుంట మండలంలోని ఇల్లందకుంట, బూజునూరు, చిన్న కోమటిపల్లి, సిరిసేడు, గ్రామాలలో ఈదురు గాలులతో నేలకొరిగిన మక్కజొన్న పంటలను పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతూ, సోమవారం సాయంత్రం విపరీతమైన ఈదురు గాలుల విచ్చడం వల్ల సుమారు 350 ఎకరాల వరకు మొక్కజొన్న పంట నేలకొరిగింది. యాసంగి పంట వేసుకున్న మొక్కజొన్న పిసు దశ వచ్చేసరికి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు ఈదురుగాలుల వల్ల మక్కజొన్న పంట నేలకొరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వ్యవసాయ శాఖ ద్వారా సమాచారం తెలుసుకొని నెలకొరిగిన మొక్కజొన్న పంటలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులకి ప్రభుత్వం నుండి ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇప్పించాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమమే ధ్యేయంగా చెప్పుకుంటూ అనేక హామీలు ఇస్తున్నారని కానీ ఆచరణలో రైతును ఆదుకునే పరిస్థితి లేదన్నారు.ప్రతి సంవత్సరం బడ్జెట్లో అకాల వర్షాలకు నష్టపోయిన పంట పొలాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఫసల్ బీమా చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల పంట పొలాలు నష్టపోయిన రైతులందరితో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. రైతు సంఘం మండల కమిటీ సభ్యులు చింతల కౌశిక్, వెంకట్రాజ్యం, లచ్చయ్య, వెంకటయ్య, పాల్గొన్నారు.

## పసికందు మరణానికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి



ప్రజాపక్షం /ముస్తాబాద్ : నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరలో కులవివక్షతో మహిళపై దాడి చేసి పసికందు మరణానికి సంభందించిన ఘటన నిందితులను తక్షణమే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని ఈరోజు ముస్తాబాద్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం దగ్గర మండల రజక సంఘం మరియు బీసీ, ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మరియు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆ దుర్మార్గులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి స్పందించి కుల అహంకారంతో బీసీ, దళిత కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి రెండు నెలల పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేయించాలని, రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ ఎస్టీలపై ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే కుమ్మెర నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబమైన గణేష్, చంద్రకళలకు ప్రభుత్వపరంగా 50 లక్షలు రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించాలని కోరుతూ... ఈ కేసు ఘటనలో సంబంధం ఉన్న అందరనీ ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆ బీసీ రజక కుటుంబానికి న్యాయం జరిగే వరకు బడుగు బలహీన వర్గాలు ఒక్కటిగా పోరాటం చేస్తామని ఇలాంటి ఘటనలను అన్ని వర్గాల వారు, అన్ని కులాల వారు కూడా కండించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో రజక మండల సంఘం నాయకులు, బీసీ సంఘాల నాయకులు, ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ప్రపంచకప్ షెడ్యూల్ విడుదల

జూన్ 14న భారత్, పాకిస్థాన్ మ్యాచ్!



పురుషుల టి–20 ప్రపంచకప్ మ్యాచ్‌లను ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్న అభిమానులకు మరో శుభవార్త. మహిళల పొట్టి వరల్డ్‌కప్ షెడ్యూల్ కూడా వచ్చేసింది. మెగా టోర్నీకి మరో నాలుగు నెలలే ఉన్నందున అంతర్జాతీయ క్రికెట్ మండలి మంగళవారం షెడ్యూల్ ప్రకటించింది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉండగా.. తొలిసారి మెగా టోర్నీకి అర్హత సాధించిన నెదర్లాండ్స్ సైతం ఇదే గ్రూప్‌లో నిలిచింది. ఇంగ్లాండ్ గడ్డపై జూన్ 12న మహిళల వరల్డ్ కప్ ప్రారంభం కానుంది. ఈ ఏడాది క్రికెట్ అభిమానులకు పండుగ సీజనే. మార్చి 8న పురుషుల టి–20 వరల్డ్ కప్ ముగిసిన మూడు నెలలకే మహిళల పొట్టి ప్రపంచకప్ మొదలవ్వనుంది. జూన్ 12వ తేదీ నుంచి జూలై 5వ తేదీ వరకూ అభిమానులను అమ్మాయిలు క్రికెట్ సమరం అలరించనుంది. మెగా ఈవెంట్‌కు సమయం సమీపిస్తున్నందున.. ఐసిసి, ఇంగ్లాండ్ బోర్డు మంగళవారం గ్రూప్‌లను ఖరారు చేశాయి. మెగా టోర్నీలో పాల్గొంటున్న 12 జట్లను ఎ, బి గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్–ఎలో భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా వంటి మేటి జట్లతో పాటు బంగ్లాదేశ్, నెదర్లాండ్స్‌కు చోటు దక్కింది. గ్రూప్–బిలో మాజీ ఛాంపియన్స్ న్యూజిలాండ్, వెస్టిండీస్, ఇంగ్లాండ్‌తో పాటే స్కాట్లాండ్, ఐర్లాండ్ లీగ్ దశలో తలపడనున్నాయి.

**గ్రూప్–ఎ :** భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్.

**గ్రూప్–బి:** వెస్టిండీస్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్.

జూన్ 12న ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే ఆరంభ పోరులో ఆతిథ్య ఇంగ్లాండ్‌ను శ్రీలంక ఢీకొట్టనుంది. అభిమానులు ఆత్రుతగా ఎదురు చూసే భారత్, పాకిస్థాన్ మ్యాచ్ జూన్ 14న జరుగనుంది. మొత్తంగా ఏడు వేదికల్లో 33 మ్యాచ్‌లు నిర్వహిస్తారు. ఓల్డ్‌ట్రాఫోర్డ్, హెడింగ్లే, హ్యాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్, ఎడ్జ్‌బాస్టన్, ది ఓవల్‌లో లీగ్ దశ, సెమీస్ మ్యాచ్‌లు ఉంటాయి. టైటిల్ పోరును ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానంలో ఆడిస్తారు.

# తిలక్..'ఛేజ్‌మాస్టర్' అవ్వాలంటే కోహ్లీలా ఆడు



వెస్టిండీస్ చేతిలో జింబాబ్వే చిత్తుగా ఓడిన వేళ.. భారత్ సెమీస్ అవకాశాలు మిణుకుమిణుకు మంటున్నాయి. ఈ పరిస్థితుల్లో యువ క్రికెటర్ తిలక్ వర్మకు మాజీ ఆటగాడు మహమ్మద్ కైఫ్ విలువైన సలహా ఇచ్చాడు. పొట్టి ప్రపంచకప్‌లో ఒకేఒక ఓటమి భారత్‌ను పునరాలోచనలో పడేసింది. జట్టు కూర్పు.. ఆటగాళ్ల ఫామ్‌ను బేరీజు వేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పకనే చెప్పింది. వరుసగా విఫలమవుతున్న ఓపెనర్ అభిషేక్‌శర్మ, తిలక్‌వర్మలపై వేటు వేసి.. సంజూ శాంసన్‌కు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. సూపర్–8లో తొలి ఓవర్‌లోనే ఇషాన్ కిషన్ ఔట్ కావడంతో బాధ్యతగా ఆడాల్సిన తిలక్.. పొడగరి పేసర్ యాన్సెన్‌ను టార్గెట్ చేయబోయి వికెట్ కీపర్ చేతికి దొరికాడు. అనవసరంగా వికెట్ ఇచ్చేశాడని ఈ యంగ్‌స్టర్‌ను సునీల్ గవాస్కర్ గట్టిగానే విమర్శించాడు. ఇక మహమ్మద్ కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ.. తిలక్‌కు విలువైన సలహాలు ఇచ్చాడు. మూడో స్థానంలో విరాట్ కోహ్లీ మాదిరిగా ఇన్నింగ్స్‌ను నిర్మించాలని యువ బ్యాటర్‌కు బోధించాడు. 'తిలక్ వర్మకు సొంత స్టయిల్ ఉంది. తక్కువ స్ట్రయిక్ రేట్‌తోనూ ఆడగలడు. కానీ, పెద్ద షాట్ ఆడే క్రమంలో ఔటవుతున్నాడు. స్ట్రయిక్ రేటు ఒత్తిడి అందుకు ఓ కారణం. ఆటగాడిగా కోచ్, కెప్టెన్ చెప్పిన పనిచేయడం ముఖ్యం. అతడు విరాట్ కోహ్లీ పాత్రను పోషించాలి. కానీ,, సఫారీలతో మ్యాచ్‌లో తన బాధ్యతను మరిచి.. బిగ్ షాట్‌కు యత్నించాడు తిలక్. ఛేజ్ మాస్టర్ అవ్వాలంటే.. 20ఓవర్ల వరకూ ఆడాలి. అయితే.. తిలక్ మాత్రం త్వరగా పెవిలియన్ చేరుతున్నాడు. జట్టులో అభిషేక్, ఇషాన్, సుందర్, సూర్యకుమార్, హార్దిక్, రింకూ. వీరంతా అటాకింగ్ గేమ్ ఆడేవాళ్లే. అప్పుడు క్రీజులో నిలిచి.. చివరివరకూ నిలబడేది ఎవరు? ఈ బాధ్యతను తిలక్ తీసుకోవాలి' అని కైఫ్ వెల్లడించాడు.

**ఐదు మ్యాచ్‌లలో 107...**ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్ బౌలర్లను ఉతికేసి.. అజేయ అర్ధ శతకంతో భారత్ను గెలిపించిన తిలక్ వర్మపై ప్రపంచ కప్‌లో కీలకం అవుతాడనుకున్నారంతా. కానీ, మనోడు మాత్రం ఒక్కటంటే ఒక్క మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడలేదు. ఓపెనర్లు విఫలమైన వేళ.. అడ్డుగోడలా క్రీజులో నిలిచి పరుగులు రాబట్టాల్సిన ఈ హైదరాబాదీ కుర్రాడు తేలికగా వికెట్ ఇచ్చేస్తూ విమర్శల పాలవుతున్నాడు. ఐదు మ్యాచులలో 107 రన్స్ చేశాడంతే.

**రన్‌రేట్ మెరుగుపడితేనే...**నాకౌట్ తొలి పోరులో 76 పరుగుల తేడాతో ఓడిన టీమిండియా.. తర్వాతి రెండు మ్యాచుల్లో భారీ తేడాతో గెలిచినా సెమీస్ అవకాశాలు కష్టమే. ఎందుకుంటే.. జింబాబ్వేను ఏకంగా 107 రన్స్‌తో చిత్తు చేసిన వెస్టిండీస్ గ్రూప్ ఏలో అగ్రస్థానంలో ఉంది. రెండో స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికా.. తదుపరి రెండు మ్యాచుల్లో ఒక్కటి గెలిచినా ముందంజ వేస్తుంది. ఈ పరిస్థితుల్లో భారత్ సెమీస్ చేరాలంటే నాలుగు పాయింట్లతో పాటు నెట్ రన్‌రేటు మెరుగుపడాలి. అందుకోసం ఫిబ్రవరి 26న చెన్నైలో జింబాబ్వేను, మార్చి 1న విండీస్ను చిత్తుగా ఓడించాలి. అప్పై.. జింబాబ్వే, సఫారీ టీమ్లు మ్యాచ్ ఫలితాలపై సూర్యకుమార్ సేన భవితవ్యం ఆధారపడనుంది.

మహిళ

## మదనపల్లె కేసు

# సమాజానికి చెంపపెట్టు

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన అత్యాచారం–హత్య ఘటన సమాజాన్ని తీవ్రంగా కుదిపేసింది. ఇది సమాజానికి చెంపపెట్టు లాంటిది. నిందితుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో, తగిన శిక్ష పడిందని అనుకోవడం, మౌనంగా కూర్చోవడంట ఆత్మవంచనే అవుతుంది. ఈ ఘటనను పది సంవత్సరాల లోపు చిన్నారులే లైంగిక దాడులకు గుర్తై, ఆపై హత్యకు బలవుతున్న ఘటనలు కేవలం వార్తలుగా కాకుండా మన సామాజిక నిర్మాణం లోతుల్లో ఉన్న విఫలతల సంకేతంగా చూడాలి. నిందితులు అనంతరం ఆత్మహత్యలకు పాల్పడటం, లేదా పోలీసు కస్టడీలో మరణించడం వంటి పరిణామా లు కూడా బాధితులకు న్యాయం జరిగినట్టేనా అనే ప్రశ్నను ముందుకు తెస్తాయి. ఈ పరిస్థితి ఎంత భయానకమో, దానికి సమాజం, ప్రభుత్వ వ్యవస్థల స్పందన కూడా అంతే వేగంగానూ, కఠినంగానూ ఉండాలి. చిన్నారులపై అత్యాచారం, హత్యలకు గురవడం ఒక సామాన్య నేర గణాం కం కాదు. అది మానవత్వానికి మచ్చ. పిల్లలు స్వరక్షణ గురించి అవగాహనలేని వయస్సులో ఉంటారు. వారిపై దాడి చేయడం అనేది కేవలం చట్టవిరుద్ధ చర్య మాత్రమే కాదు. అది అత్యంత క్రూరమైన నైతిక పతనం. దేశవ్యాప్తంగా చిన్నారులపై లైంగిక నేరాల కోసం ప్రత్యేక చట్టం అయిన ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రెన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ యాక్ట్ (పొస్కొ) అమల్లో ఉంది. అయినప్పటికీ, ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాల ప్రకారం, పొస్కొ కింద నమోదయ్యే కేసుల్లో గణనీయమైన శాతం బాధితులు 12 సంవత్సరాల లోపు పిల్లలే. అంటే, సమస్య చట్టాల లేమి కాదు.. అమలులో కనిపిస్తున్న లోపాలు, సామాజిక నిర్లక్ష్యం, కుటుంబ మరియు పర్యావరణ భద్రతా సమస్యలు. వీటన్నిటి ఫలితమే

**పెరుగుతున్న అత్యాచార, హత్యాచార ఘటనలు...**ఇలాంటి ఘటనల తర్వాత నిందితులు ఆత్మహత్య చేసుకోవడం సమాజంలో రెండు విభిన్న స్పందనలను రేకెత్తిస్తుంది. కొందరు తప్పు చేసినవాడికి శిక్ష పడిందని అని భావించవచ్చు. కానీ న్యాయపరంగా చూస్తే, ఇది విచారణ, సాక్ష్యాల సేకరణ, బాధిత కుటుంబానికి న్యాయం, వ్యవస్థల బలపరిచే అవకాశాలను ముగిస్తుంది. నిందితుడు మరణించడం ద్వారా నేరానికి దారితీసిన కారణాలు బయటపడకపోవచ్చు. తద్వారా భవిష్యత్తులో నివారణ చర్యలు బలహీనపడే ప్రమాదం ఉంటుంది. కాగా, చాలా కేసుల్లో నిందితులు బాధితులకు పరిచయస్తులే. కుటుంబ సభ్యులు, పొరుగువారు, గురువులు, లేదా స్థానికంగా తెలిసిన వ్యక్తులు ఉండటం సాధారణం. ఇది పిల్లల భద్రత కేవలం బయటి ప్రపంచం నుంచి వచ్చే ప్రమాదం కాదని సూచిస్తుంది. సమాజపు అంతర్గత నిర్మాణంలో ఉన్న లింగవివక్ష భావజాలం, మద్యపానం, పోర్నోగ్రఫీ దుర్వినియోగం, మానసిక ఆరోగ్య సమస్యలు ఈ దారుణాలకు కారణమవుతున్నాయి. ఈ పరిస్థితిని కేవలం నేరం జరిగింది, శిక్షించాలి అనే స్థాయిలో చూడటం సరిపోదు. సమాజం తన పాత్రను విశ్లేషించుకోవాలి. బాలల రక్షణపై కుటుంబాల్లోనే చర్చలు ప్రారంభం కావాలి. పిల్లలకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి వయస్సుకు తగిన రీతిలో అవగాహన కల్పించాలి.



భయపడకుండా చెప్పే వాతావరణం ఉండాలి. చాలా సందర్భాల్లో పిల్లలు భయంతో, లేదా బెదిరింపులతో నోరు మూసుకుంటారు. రెండవది, పాఠశాలలు కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా బాలల భద్రతపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రతి విద్యాసంస్థలో చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలు, కౌన్సెలింగ్ సేవలు తప్పనిసరి చేయాలి. గురుకుల పాఠశాలల వంటి వసతి విద్యాసంస్థల్లో పర్యవేక్షణ మరింత కట్టుదిట్టంగా ఉండాలి. మూడవది, సోషల్ మీడియా, రాజకీయ వేదికలపై జరిగే చర్చలు బాధిత కుటుంబాల గౌరవాన్ని కాపాడేలా ఉండాలి. ఒక ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం కంటే, నివారణ చర్యలపై దృష్టి పెట్టాలి. బాధితుల వ్యక్తిగత వివరాలు బయటపెట్టడం, సంచలనాత్మక వ్యాఖ్యలు చేయడం బాధను మరింత పెంచుతుంది. నాలుగవది, లింగ సమానత్వంపై సమాజంలో లోతైన సంభాషణ అవసరం. మహిళలపై ఆధిపత్య భావజాలం, చిన్నారులను బలహీనులుగా చూడటం వంటి దృక్పథాలు మారాలి. ఇది దీర్ఘకాలిక సామాజిక సంస్కరణల ద్వారా మాత్రమే సాధ్యం.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసేందుకు ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు బహుళస్థాయిలో ఉండాలి. పోలీసు దర్యాప్తు వేగవంతంగానూ, శాస్త్రీయంగానూ ఉండాలి. ఫోరెన్సిక్ సదుపాయాలు, సిసిటివి నెట్‌వర్క్‌లు, మహిళా పోలీసు సిబ్బంది సంఖ్య పెంపు అవసరం. ప్రతి పొస్కొ కేసు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారణ జరగాలి. కేసులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండటం బాధితులకు న్యాయం ఆలస్యం అవుతుంది. బాధితులకు తక్షణ వైద్య, మానసిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు అవసరమైన సహాయం అందించాలి. లైంగిక దాడి అనేది కేవలం శారీరక గాయం కాదనేది వాస్తవం. ఎందుకంటే, అది దీర్ఘకాల మానసిక వేదనకు కారణమవుతుంది. కాబట్టి, ట్రామా కౌన్సెలింగ్, ఆర్థిక సహాయం, కుటుంబ పునరావాస పథకాలు అమలు చేయాలి. అదే విధంగా నిందితులపై కఠిన శిక్షలు అమలు చేయడమే కాకుండా, పునరావృత నేరాలను నిరోధించే డేటాబేస్ వ్యవస్థ అవసరం. లైంగిక నేరస్తుల రిజిస్ట్రి, వారి కదలికలపై పర్యవేక్షణ వంటి చర్యలు పరిశీలించవచ్చు. అదే సమయంలో, మానసిక ఆరోగ్య సేవలు విస్తరించాలి. చాలా సందర్భాల్లో లైంగిక నేరాలు మానసిక అస్వస్థత, వ్యసనాలు, సామాజిక ఒంటరితనం వంటి కారణాలతో అనుసంధానమై ఉంటాయి. సమాజంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచడం, చికిత్స అందుబాటులో ఉంచడం నివారణలో కీలకం. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన శిబిరాలు, మహిళా భద్రత కమిటీలు, బాలల రక్షణ వాలంటీర్ నెట్‌వర్క్‌లను బలోపేతం చేయాలి. స్థానిక స్థాయిలో జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా అనేక ఘటనలను ముందుగానే అరికట్టవచ్చు. ఏదిఏమైనా, పది సంవత్సరాల లోపు బాలికలపై అత్యాచారం, హత్య వంటి ఘటనలు ఒక నాగరిక సమాజానికి సిగ్గు చేటు. నిందితులు ఆత్మహత్య చేసుకోవడం సమస్యకు పరిష్కారం కాదు. అసలు లక్ష్యం నేరం జరగకుండా ముందుగానే నిరోధించడం అవసరం. ఈ సమస్యపై సమాజం మౌనం విడిచి బాధ్యత వహించాలి. ప్రభుత్వం చట్టాలను కఠినంగా అమలు చేయాలి. విద్యాసంస్థలు, కుటుంబాలు, మీడియా సమష్టిగా నిలిచి, బాలల భద్రతను అత్యున్నత ప్రాధాన్యంగా చూడాలి. చిన్నారి నవ్వు భయంతో మసకబారకూడదు. ప్రతి బాలిక సురక్షితంగా, గౌరవంగా పెరిగే వాతావరణం కల్పించడం మనందరి సామూహిక బాధ్యత. నేర నివారణ జరగాలంటే, సమాజపు విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

## ఆర్‌టిసి కార్మికులపై అధికారుల వేధింపులు తగదు

ఎఐటియుసి జిల్లా ప్రధానకార్యదర్శి ఉపేందర్



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ డిపోలో పనిచేస్తున్న ఆర్‌టిసి కార్మికులపై అధికారులు వేధింపులు తగదని, డ్రైవర్ రామారావును ఎటువంటి షరతులు లేకుండా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ బస్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ గత ఏడాది డిసెంబర్ 23న జరిగిన ప్రమాదంలో డ్రైవర్ రామారావు తప్పు లేకపోయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి సస్పెన్షన్ చేశారని విమర్శించారు. ప్రమాదంలో డ్రైవర్ తప్పు లేదని తేలడంతో జనవరి 24న సస్పెన్షన్ ఎత్తివేస్తూ ఉత్తర్వులు ఇచ్చి మళ్లీ రీ ఎంక్వయిరీ పేరుతో సస్పెండ్ చేయడం సిగ్గుచేటన్నారు. అధికారులు పూటకో మాట మాట్లాడుతూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రామారావును విధుల్లోకి తీసుకోవాలని లేని పక్షంలో ఎఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌టిసి డిపో ఎంప్లాయిస్ యూనియన్ ఎఐటియుసి కార్యదర్శి టి. దివాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు చిరంజీవి, పిడుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఒసి కార్మిక శాఖలో ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలి

ఎఐటియుసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రహమాన్ వినతి




**ప్రజాపక్షం /సంగారెడ్డి :** కార్మిక శాఖలో బిఒసికి ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలని, కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, సంక్షేమ బోర్డును కార్మిక సంఘాల సభ్యులతో పాలక మండలి నియమించాలని ఎఐటియుసి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.రెహమాన్ కోరారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రెహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరాజ్యం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సెస్సు రెండు శాతానికి పెంచాలని, ఇన్సూరెన్స్ ప్రైవేటు కంపెనీలకు ఇచ్చే ఆలోచన విరమించుకోవాలని, సహజ మరణం ఎక్స్‌గ్రేషియి ఐదు లక్షలకు పెంచాలని, ప్రసూతి సహాయం రూ.లక్షకు పెంచాలని, వివాహ కానుక రూ.లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో జిఒ నెంబర్ 12ను సవరించాలని, ఆనెలైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న లేటర్ కార్డులకు వెంటనే ఆప్రూవల్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి ఉప ప్రధాని కార్యదర్శి చిరంజీవి, బిఒసి జిల్లా కార్యదర్శి ఒ.ఎం.శివశంకర్, శివమ్మ, శంకరప్ప, సుమలత, సునీత, మాధవి, మల్లేశ్వరి, నాగల, లలిత, నీలమ్మ, దుర్గమ్మ, లక్ష్మి , రాములు తదితరులు పాల్గొన్నారు.

# 'కుమ్మెర' ద్రోహులను కఠినంగా శిక్షించాలి





సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ఫయాజ్ డిమాండ్

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ : నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యాలయం నుంచి కుల ఉన్మాద దిష్టిబొమ్మను ఊరేగింపుగా తీసుకొచ్చి అంబేద్కర్ చౌరస్తాలో తగలబెట్టే ప్రయత్నం చేయడంతో సిపిఐ తలపెట్టిన నిరసన కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో పెద్దఎత్తున తోపులాట జరిగింది. ఈసందర్భంగా రోడ్డుపై బైఠాయించిన సిపిఐ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. కుమ్మెర నిందితులను శిక్షించాలని, బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నిరసన శిక్షణ శిబిరంలోకి వెళ్లి అక్కడ సభనుద్దేశించి ఫయాజ్ మాట్లాడుతూ నేటికి సమాజంలో కులం కంపు ఉందని, ఒకరికి మస్కాబన్నులో మతం కనిపిస్తుందని, మరొకరికి రెండునెలల పసిపాపలో కులం కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా దీనిపై సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలకు భవిష్యత్తులో ఏ ప్రమాదం జరగకుండా రక్షణ కల్పిస్తూ వారి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, పోలీసులు ఇప్పటికైనా స్పందించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు శివశంకర్, రవీందర్, కిరణ్‌కుమార్, మర్యాద వెంకటయ్య, ప్రేమ్‌కుమార్, మధుగౌడ్, గోపిచారి, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యురాలు అనూష, బాలపీరు, హుస్సేన్, వెంకటస్వామి, పుట్టకుర్మయ్య, విజయ్, కుర్మయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓడినా..గెలిచినా..ప్రజాక్షేత్రంలోనే

సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** ఏడు స్థానాల్లో పోటీ చేసి మూడింట్లో గెలిచి, స్వల్ప తేడాతో నాలుగు వార్డులు ఓటమి చెందిన సిపిఐ పార్టీ ఓడినా గెలిచినా ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం ఉద్యమిస్తూనే ఉంటుందని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. సిపిఐ పట్టణ కౌన్సిల్ సమావేశం మంగళవారం మామిళ్ల సాంబలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథిరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చివరి నిమిషంలో సిపిఐ గొంతు కోసి రాక్షసానందం పొందినా, యుద్ధంలో సిపిఐ మూడు వార్డులు గెలిచి తమ సత్తా నిరూపించిందన్నారు. ప్రజాక్షేత్రంలో మున్సిపాలిటీలో ప్రజల కోసం సిపిఐ కౌన్సిలర్లు సిపిఐ శ్రేణులు పోరాటం చేస్తూనే ఉంటారని, ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో సిపిఐ అభ్యర్థులకు అండగా నిలిచిన ప్రజలందరికి అజయ్ సారథిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వార్డు కౌన్సిలర్లు రేషపల్లి నవీన్, నర్రా సంధ్య శ్రావణ్, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి , వీరవిల్లి రవి, ఎండి ఫాతిమా, నాగేల్లి యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ టీచర్లకు పెన్షన్ సౌకర్యం

ఎఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ అందించి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఎఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిరిసిల్ల ఎఐటియుసి కార్మిక భవనంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఐసిడిఎస్‌లో అంగన్‌వాడీలు 51 సంవత్సరాలుగా పిల్లలను విద్యాంతులుగా బడిబాట పట్టించి, పౌష్టికాహారం అందించడం, టీకాలు, గర్భిణీ ల కోసం, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అమలు కోసం, సర్వేలు చేస్తూ, బిఎల్‌ఓ డ్యూటీలు అనేక బాధ్యతలు నిర్వహిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల రథసారదులుగా ఉన్న అంగన్‌వాడీలు 65 సంవత్సరాల వయస్సు వారిని రిటైర్‌మెంట్ చేసి, ఇప్పటి వరకు ఏ ఒక్కరికి కూడా బెనిఫిట్స్ అందించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద భీమా రూ.25 లక్షలు చెల్లిస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని, అర్హత ఉన్న వారిని ఆయాలను, టీచర్‌లను విధుల్లోకి తీసుకోవాలి ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు తోడేటి పవిత్ర, కోరేపుల క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

### జిపి కార్మికుల వేతనాలు చెల్లించాలి

**వేములవాడ:** గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని ఎఐటియుసి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. వేములవాడ అర్బన్ గ్రామం ఆర్అండ్ఆర్ చీర్లవంచ కాలనీలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రతగా ఉంచి, ప్రజలు రోగాలబారిన పడకుండా కాపాడుతున్న జిపి కార్మికులు కుటుంబాలు వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మల్టీపర్పస్ విదానాన్ని రద్దు చేసి, ప్రతి నెలా వేతనాలు చెల్లించాలని, జిపి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఇఎస్ఐ, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు కల్పించాలని, ప్రమాదభీమా రూ.ఇరవై ఐదు లక్షలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి దుంద్రపెల్లి. రవీందర్, గుడికందుల. రమేష్, అల్గొండ. ఎల్లయ్య, కురుమ. గున్నయ్య, దుంద్రపెల్లి. లక్ష్మి నారాయణ, కంసాని. రాయనర్సు, కంసాని. నాగరాజు, ఈసరి. దేవయ్య, చిట్యాల. రాజయ్య, కోరేపు. క్రాంతి తదితరులు పాల్గొన్నారు.





# రామచంద్రం మృతి పార్టీకి తీరనిలోటు



సిపిఐ నేతలు చాడ వెంకట్‌రెడ్డి, పంజాల శ్రీనివాస్ నివాళి

**ప్రజాపక్షం/కరీంనగర్ :** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన అనేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనడమే కాకుండా తన జీవితాంతం తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టుగా బతికిన గొప్ప నాయకుడు శ్రీరాముల రామచంద్రమని, ఆయన మృతికి పార్టీకి తీరనిలోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండపల్కల గ్రామానికి చెందిన సిపిఐ మానకొండూర్ మండల మాజీ కార్యదర్శి శ్రీరాముల రామచంద్రం ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పరామర్శించారు. రామచంద్రం చిత్రపటానికి నివాళి అర్పించి చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామానికి చెందిన శ్రీరాముల రామచంద్రం 40 సంవత్సరాలకు పైగా సిపిఐలో గ్రామ స్థాయి కార్యదర్శిగా, మండల కార్యదర్శిగా, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పనిచేశారని, మండలంలో అనేక గ్రామాల్లో పార్టీ విస్తరణ కోసం పనిచేశారని, ప్రజా సంఘాలను ఏర్పాటు చేశారని, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శిగా కొంత కాలం పనిచేశాడని, ఉమ్మడి జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారని, అనేక ప్రజా, వ్యవసాయ కార్మికుల సమస్యలపై ఉద్యమాలు చేశాడని, కొండపల్కల గ్రామంలో పార్టీ కార్యాలయం నిర్మించడంలో కీలకపాత్ర పోషించిన గొప్ప నాయకుడని చాడ కొనియాడారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, మండల కార్యదర్శి బండ రాజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బూడిద సదాశివ,గ్రామ శాఖ కార్యదర్శి ఎరబోయిన సదయ్య, వార్డు సభ్యులు శాతరాజు సంపత్, నాయకులు భద్రయ్య, పొచమళ్ళు రమేష్, నాంపల్లి, కొమురయ్య, రాజు తదితరులు ఉన్నారు.

## 24 కేజీల గంజాయి పట్టివేత

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీ బైపాస్‌లోని ఖమ్మం–వరంగల్ పాత రహదారిలో అక్రమంగా తరలిస్తున్న 24కేజీల గంజాయిని ఖమ్మంరూరల్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఈ ప్రాంతంలో పోలీసులు తనీఖలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు టిజి 04టి4189 నెంబరు గల ఆటోలో ఒడిశా రాష్ట్రానికి చెందిన నూక రాజు అనే వ్యక్తి వద్ద నుంచి తీసుకొని వెలుతున్నట్లుగా గుర్తించారు. వీటిని ఖమ్మం పరిసర ప్రాంతాలలో విక్రయానికి తీసుకొస్తున్నట్టుగా కూసుమంచి మండలం గురువాయిగూడేనికి చెందిన పుట్టమంతి ఉదయ్, తల్లంపాడుకు చెందిన ఏర్పుల అఖిల్ విచారణలో ఒప్పుకున్నారు. పైన పేర్కొన్న ఇద్దరి నిందితులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలి

సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ప్రజలిచ్చిన విశ్వాసాన్ని కౌన్సిలర్లు నిలబెట్టుకోవాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీ, 32వ డివిజన్, సింహాద్రినగర్‌లో 28,30,32 డివిజన్‌ల సిపిఐ కౌన్సిలర్లు దండి రంగరావు, దండి శ్రీజ, మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ...ప్రజలు భారతకమ్యూనిస్టు పార్టీకిచ్చిన గెలుపును ఆ వార్డుకే కాకుం డా ఇతర ప్రాంత కమ్యూనిస్టు ప్రజల సౌకర్యార్థనికి కృషి చేయాలన్నారు. తమ పార్టీ పట్ల ప్రజలు చూపించిన ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మున్సిపాలిటీ నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి వార్డులను అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. మున్ముందు కూడా ప్రజలు భారత కమ్యూనిస్టు పార్టీకి సహకారం ఇవ్వాలన్నారు. అనంతరం సింహాద్రినగర్ కాలనీవాసులు తమ ప్రాంతంలో నెలకొని ఉన్న సమస్యలపై సభ ముఖంగా ఏ కరువు పెట్టారు. వెంచర్‌లోకి వచ్చే రోడ్డు మినహాయిస్తే అన్ని మట్టి రోడ్లు, డ్రైనేజీ మంచినీటి పైపులు లేవన్నారు. ఈ సమస్యను పరిష్కారం చేపించాల్సిందిగా కౌన్సిలర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## స్వీయ సంరక్షణ ఎంతో అవసరం

ఎస్‌పి రోహిత్ రాజ్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** స్వీయ క్రమశిక్షణ ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని, మరో పక్క ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, వాటి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు పోలీసులు చేపడుతున్న అరైవ్ అండ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాహనాలు నడిపే సమయంలో నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని, మైనర్లు వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అన్నారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడి సంపాదించిన సొమ్ము మొత్తాన్ని కోల్పోతున్నారని, చదువుకున్న వారే ఎక్కువ మంది సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుతున్నారని చెప్పారు. గంజాయి వినియోగం మంచిది కాదని, ఆ మత్తు ద్వారా జీవితాలు చిత్తవుతాయని చెప్పారు. గంజాయి సేవించి పట్టుబడితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,ఒన్ టౌన్ సిఐ కరుణాకర్, త్రి టౌన్ సిఐ ఇంద్రసేవారెడ్డి, ఎస్‌ఐలు రమణారెడ్డి, ప్రవీణ్, రమాదేవి, విజయ, రాకేష్, విజయ సింహా రెడ్డి, ఉమ ఇతర సిబ్బంది ఉన్నారు.

## సిఎం, డిప్యూటీ సిఎంను కలిసిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



**ప్రజాపక్షం/వైరా:** వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ బుధవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క మల్లును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి వైరా నియోజకవర్గ సమస్యలను వారికి వివరించి, నియోజకవర్గ అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని కోరారు. వారు స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు రూపొందించుకోండి, త్వరితగతిన నిధులు మంజూరు చేసి నియోజకవర్గ అభివృద్ధి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వారు స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి సానుకూలంగా ప్రత్యేకమైన దృష్టి పెట్టినందుకు సిఎంకి, డిప్యూటీ సిఎంకి ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/ మధిర :** డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క కృషితో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం మధిరలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు రూ.60వేల విలువ గల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కాగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క చొరవతో లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయని తెలిపారు. ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వరరెడ్డి, మేకల రాజా, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చల్లారని ప్రకృతి పగ



అకాల వర్షానికి అపారనష్టం
నేలవాలిన మొక్కజొన్న...
తడిసిన మిర్చి
ఏటా ఇదే తంతు

**ప్రజాపక్షం/ఖమ్మం :** రైతన్నలపై ప్రకృతి పగ చల్లారినట్లు లేదు అతివృష్టి అనావృష్టి కాదంటే ఆకాల వర్షాల రూపంలో రైతాంగాన్ని దెబ్బ తిస్తూనే ఉంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో అతివృష్టి కారణంగా మెట్ట పంటలు ముఖ్యంగా పత్తి, మి ర్చి, పునాస పంటలు దెబ్బ తిన్నాయి. పత్తి దెబ్బ తినటంతో రబీలో పత్తి పీకీ మొక్క జొన్న ఎక్కువగా సాగు చేశారు. ఒక్క ఖమ్మం జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో సాగు చేశారు. సోమ వారం రాత్రి కురిసిన ఆకాల వర్షానికి బోనకల్, చింత కాని మండలాలతో పాటు పలు ప్రాంతాల్లో మొక్కజొన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. చేతికి వచ్చే దశలో వర్షానికి కింద పడిపోవడంతో దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. జిల్లావ్యాప్తంగా కల్లాల లో ఉన్న మిర్చి కూడా తడిసిపోయింది. అల్పపీడన ద్రోణి కారణంగా మరో రెండు రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉందనే సమాచారం రైతులను ఆందో ళనకు గురి చేస్తోంది. ఆకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రతి యేటా రైతాంగం ప్రకృతి కోపానికి నష్టపోతూనే ఉన్నారు. పంటల బీమా పథకాన్ని అమలు చేస్తే రైతులకు కొంత ఊరట ఉండేది. పంటల బీమా పథకం కేవలం ప్రక టనలకే పరిమితమవుతుంది. రైతులు ప్రతి యేటా నష్టపోతున్న పరిస్థితుల నేపథ్యంలోనైనా పాలకులు పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరుతున్నారు.

**ప్రజాపక్షం/జూలూరుపాడు :**
సేద్యం చేసే రైతు ఆకాశం వంక ఆశగా చూస్తాడు. ఎందుకో తెలుసా? సరైన సమయంలో వర్షాలు పడి తన పంట పచ్చగా ఉండాలని. వానలు లేకపోతే రైతన్న లేడు. అయితే ఇప్పుడు అవే వానలు రైతు నోట్లో మట్టి కొడుతున్నాయి. అకాల వర్షాలు పొలాల్లో ఉన్న పంటలను నాశనం చేశాయి. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జూలూరుపాడు మండలంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం తెల్లవారు జామున భారీ వర్షం కురిసింది. ఈ గాలివానకి మొక్క జొన్న పంట నేలకొరిగాయి. మండలంలో ఈ రబీకి అధిక మొత్తంలో మొక్కజొన్న సాగు చేశారు. ప్రస్తుతం మొక్కజొన్న కంకి దశలో ఉండగా.. తెల్ల వారుజామున ఒక్కసారిగా గాలి దుమారంతో అకాల వర్షం కుర వడంతో మండలపరిధిలో పలు గ్రామాల్లో మొక్కజొన్న నేలకొరిగింది. దీంతో పంట నష్టపోయే పరిస్థితి ఉందని. రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నీటిపాలైన ఆరబోసిన మిర్చి...**
వర్షం కారణంగా వివిధ గ్రామాల్లో రైతులు కల్లాల్లో ఆరబోసిన మిర్చి అర్ధరాత్రి వర్షానికి తడిసి ముద్దయ్యాయి. అసలే దిగుబడి తక్కువ రైతులు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేని తరుణంలో అకాల వర్షం రైతును నట్టేట ముంచింది. పంట సాగు దగ్గర నుంచి పంట చేతికొచ్చే వరకు కంటికి రెప్పలా మిర్చి పంటను కాపాడుకున్న.. చివరి దశలో వర్షానికి పంట నష్టం పోవడంతో రైతులు ఆందోళన చెందు తున్నారు. వర్షం నుంచి పంటను కాపాడుకునే దిశలో సరైన టార్పాలిన్ పట్టాలు లేక రైతులు పట్టాల కోసం ఉరుకుల పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

## బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అక్రమాలు

మహిళలను నమ్మించి
రూ. 1.82కోట్ల మోసం
ఇద్దరు ఎస్‌ఐలు సహా..
వారి తండ్రిపై కేసు నమోదు



**ప్రజాపక్షం/బూర్గంపాడు :** బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి అక్రమాలకు పాల్పడిన ఎస్‌ఐ బ్రదర్స్ క్రైం స్టోరీ తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారింది. దారి తప్పి వారిని మంచి మార్గంలో పెట్టాల్సిన పోలీసులే...తప్పుడు మార్గంలో ముందుకు సాగుతున్నారు. అన్నదమ్ములు ఇద్దరు ఎస్‌ఐలే అయినప్పటికి వారు ఓ మహిళకు అధిక లాభాల ఆశ చూపి కోట్లాది రూపాయలను కాజేసి, చివరకు ఆ మహిళకు ముఖం చాటేసి కుచ్చుటోపి పెట్టారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని బూర్గంపాడు మండలంలో తీవ్ర కలకలం రేపుతోంది. బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సారపాకకు చెందిన భూక్యా కుమారి అనే మహిళకు 2023లో భద్రాచలంలో ఎస్‌ఐగా పని చేసిన మహేష్‌తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో తాను చెప్పిన వ్యాపారాల్లో పెట్టుబడి పెడితే తక్కువ కాలంలో 35శాతం వరకు అధిక లాభాలు వస్తాయని మహేష్ ఆమెను నమ్మించాడు. నమ్మించడానికి తన సోదరుడు ఖమ్మంకు చెందిన మరో ఎస్‌ఐ రాణా ప్రతాప్‌ను కూడా రంగంలోకి దింపాడు. వీరిద్దరి మాటలు నమ్మిన సదరు మహిళ విడతల వారీగా సుమారు రూ. 1.82కోట్లను పెట్టుబడిగా వారికి అందజేసింది. ఈ వ్యవహారంలో ఎస్‌ఐల తండ్రి చంద్రయ్య కూడా భాగస్వామిగా ఉన్నట్లు తెలుస్తోంది.

**విసిగిపోయి పోలీసులకు ఫిర్యాదు**
పెట్టుబడి పెట్టిన కొంతకాలం తర్వాత లాభాల మాట దేవుడెరుగు, తన అసలు తనకు ఇవ్వాలని భూక్య కుమారి వారిని కోరగా దాటవేస్తూ వచ్చారు. బాధితురాలు గట్టిగా నిలదీయంలో బెదిరింపులకు పాల్పడ్డారు. పోలీసు అధికారులు కావడంతో ఏం చేసినా చెల్లుతుందనే ధీమాతో ఆమెను ఇబ్బందులకు గురి చేశారు. ఎన్ని ప్ర యత్నాలు చేసినా తన డబ్బు తిరిగి రాకపోవడంతో విసిగిపోయిన బాధితురాలు సోమవారం తన వద్ద ఉన్న ఆధారాలతో బూర్గంపాడు పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో నిందులైన ఎస్‌ఐ మహేష్, ఎస్‌ఐ రాణా ప్రతాప్, వారి తండ్రి చంద్రయ్యలపై పోలీసులు చిటింగ్ కేసు నమోదు చేశారు. అయితే ఈ ఇద్దరు అన్నదమ్ములపై గతంలో కేసులు నమోదై, జైలుకి కూడా వెళ్ళి వచ్చినట్లు తెలుస్తోంది.

**కేసు నమోదు చేశాం: ఎస్‌ఐ మేడా ప్రసాద్**
సారపాకకు చెందిన భూక్య కుమారి ఫిర్యాదు మేరకు మహేష్, రాణా ప్రతాప్, చంద్రయ్యలపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ మేడా ప్రసాద్ తెలిపారు. అధిక వడ్డీలను ఆశ చూపే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నేటి ఓటమి రేపటి గెలుపునకు బాటలు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాధం




**ప్రజాపక్షం/పాల్వంచ :** నిరుత్సాహానికి లోను కాకుండా,ఓటమితో కుంగిపోకుండా రేపటి గెలుపు కోసం బాటలు వేసుకుంటూ ముందుకు సాగాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాధం అన్నారు. పాల్వంచ సిపిఐ కార్యాలయంలో పాల్వంచ 27 డివిజన్‌ల నుండి పోటీ చేసిన సిపిఐ అభ్యర్థులతో మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాల విశ్వనాధం మాట్లాడుతూ కార్పొరేషన్ పాల్వంచ డివిజన్‌లో పోటీ చేసి ఓటమిని చవిచూసిన అభ్యర్థులు ఎక్కడా నిరుత్సాహానికి గురికావద్దన్నారు. పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. త్వరలోనే ఆయా డివిజన్‌లలో కమిటీలు వేస్తామన్నారు. నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి మీవంతుగా కృషి చేస్తూ పార్టీ విస్తరణకు పాటు పడాలని సూచించారు. మీకు సపోర్ట్‌గా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్‌లు వెన్నంటి ఉంటారని చెప్పారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా నాయకత్వంలో పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఇప్పటి నుండే వార్డుల్లో తిరగుతూ, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. అధికారంతో సంబంధం లేకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి , కార్పొరేటర్ అడుసుమిల్లి సాయిబాబ, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, కార్పోరేటర్‌లు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, గుర్రం వెంకటేశ్వర్లు, గొర్ల అన్నపూర్ణ, మునావత్ శ్యామల, నామ కీర్తి, జిల్లా నాయకులు వీసంశెట్టి పద్మజ, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, వైఎస్ గిరి, శనగారపు శ్రీనివాసరావు, ఇట్టి వెంకటరావు, నిమ్మల రాంబాబు, బర్ల వెంకటరత్నం, ప్రసాద్, లాల్‌పాషా, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీపై ఆరోపణలు సరికాదు

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** మాజీ సర్పంచ్ చెరుకుపల్లి భాస్కర్ ఆరెస్ట్‌లో అధికార పార్టీ ప్రమేయం ఉందని చేస్తున్న ఆరోపణలు సరికాదని ఏదులాపురం మున్సిపాలిటి కాంగ్రెస్ నేతలు ఖండించారు. ఈ మేరకు 29వ డివిజన్‌లోని కౌన్సిలర్ వెంపటి ఉమా నివాసంలో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళా ఉద్యోగిని పట్ల వ్యవహరించిన తీరుపై ఆమె స్వయంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు ఇచ్చిందన్నారు. ఈ ఫిర్యాదు ప్రకారం చట్టపరంగా పోలీసులు చర్యలు తీసుకున్నారన్నారు. సదరు ఉద్యోగినితో జరిగిన సంఘటన సైతం వీడియోలు బయటికివచ్చాయన్నారు. ఇందులో అధికార పార్టీకానీ, నాయకులది కానీ ఎక్కడ హస్తం ఉందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ నాయకులు వెంపటి రవి, భూక్య సురేష్‌నాయక్, వెంపటి సురేష్, వెంకన్న, నూకల రామ్మోహన్‌రెడ్డి, కల్లెం శేషిరెడ్డి, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు..ఏర్పాట్లు పూర్తి

ఐదు నిమిషాల వెసులుబాటు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం/ఖమ్మం :** ఇంటర్మీడియట్ పరీక్షలు నేటి నుండి మొదలు కానున్నాయి. ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లావ్యాప్తంగా 37 సెంటర్లలో 18,714 మంది పరీక్షలు రాయనుండగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రథమ సంవత్సరంలో 9,278 మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 9,436 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. తొలి రోజు బుధవారం ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానుండగా, మరుసటి రోజు నుండి ద్వితీయ సంవత్సరం మొదటి పేపర్ పరీక్ష జరగనుంది. ప్రథమ సం. విద్యార్థులకు ఫిబ్రవరి 25 నుండి మార్చి 17 వరకు,ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 26 నుండి మార్చి 18 వరకు పరీక్షలు జరుగుతాయి. ఇందుకోసం ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ముగ్గురు సిట్టింగ్ స్క్వాడ్‌లతో పాటు పలువురు సిబ్బందిని ప్రభుత్వం ఇప్పటికే నియమించింది. అదే విధంగా ఖమ్మం జిల్లాలో 35,188 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు. ఇందులో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 17,467 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 17,721 మంది ఉన్నారు. మొత్తం 66 పరీక్షా కేంద్రాలను అధికారులు సిద్ధం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పరీక్షా కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యంతో పాటు వైద్య శిబిరాన్ని అందుబాటులో ఉంచారు. పరీక్షలు రాసే గదుల్లో గాలివెలుతురు సజావుగా ఉండేలా సిద్ధం చేశారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో స్టేషనరీ, జిరాక్స్ సెంటర్లను పరీక్ష పూర్తయ్యేంత వరకు తెరవరాదనే ఆదేశాలను జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

**ఐదు నిమిషాల వెసులుబాటు :**
ఒక్క నిమిషం నిబంధనను ఎత్తివేసి ఈ సారి విద్యార్థులకు నిర్ణీత సమయానికి ఐదు నిమిషాల వెసులుబాటు కల్పించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరగనుంది. పరీక్ష ప్రారంభమైన ఐదు నిమిషాల తర్వాత కూడా విద్యార్థులను పరీక్షా కేంద్రంలోనికి అనుమతించనున్నారు. పరీక్షా కేంద్రానికి విద్యార్థులు కనీసం 30 నిమిషాలముందు చేరుకోవాలని ఇప్పటికే అధికారులు చెప్పారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురి కావద్దంటూ ఇంటర్మీడియట్ బోర్డు వారివారి వాట్సాప్ నెంబర్లకు సందేశాన్ని పంపుతూ విద్యార్థులకు శుభా కాంక్షలు తెలిపింది.

# రూ.547 కోట్ల సైబర్ మోసం కేసు బహిర్గతం

ప్రధాన నిందితుడు అరెస్ట్
14 మంది రిమాండ్‌కు తరలింపు



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన రూ.547 కోట్ల సైబర్ మోసం కేసులో ప్రధాన నిందితుడు ఉడతనేని వికాస్ చౌదరిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కల్లూరు ఎసిపి వసుంధర యాదవ్ మంగళవారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో సిఐ శ్రీహరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ కేసు జనవరి 11న వియం బంజర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైనట్లు తెలిపారు. సైబర్ నేరంలో మోసపోయిన ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని చెప్పారు. దర్యాప్తులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామానికి చెందిన ఉడతనేని వికాస్ చౌదరి, అతని భార్య బొప్పన నాగప్రియ, అడపా రామ వెంకట చరణ్ చౌదరి అలియాస్ చరణ్ కలిసి 2020 నుంచి పలు ఆన్‌లైన్ వేదికల ద్వారా మోసాలకు పాల్పడుతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ గేమింగ్, బెట్టింగ్, స్టాక్ మార్కెట్ ట్రేడింగ్, క్రిప్టోకరెన్సీ పెట్టుబడుల పేరుతో ప్రజలను ఆకర్షించి భారీ లాభాలు వస్తాయని నమ్మబలికేవారని వెల్లడించారు. విదేశాల్లో ఉన్న కొందరితో కలిసి కాల్ సెంటర్లు నిర్వహిస్తూ దేశంలోని పలువురికి ఫోన్ కాల్స్ చేసి పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించేవారని తెలిపారు. ఆసక్తి చూపిన వారిని టెలిగ్రామ్ గ్రూపుల్లో చేర్చి, వివిధ లింకులు, క్యూఆర్ కోడ్‌లు పంపించి వారి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులను మోసపూరితంగా బదిలీ చేసుకునేవారని చెప్పారు. బ్యాంకు ఖాతాల ద్వారా డబ్బుల మార్పిడిస్టాక్ ట్రేడింగ్ చేస్తున్నట్లు చెప్పి పలువురి పేర్లతో బ్యాంకుల్లో కరెంట్ ఖాతాలు తెరవించుకున్నట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ఖాతా తెరిచిన వారికి నెలకు రూ.50 వేల జీతం, ఒక్క ఖాతాకు రూ.20 వేల ప్రోత్సాహకం ఇస్తామని హామీ ఇచ్చేవారని తెలిపారు. చరణ్ ద్వారా మొత్తం 22 మందితో ఖాతాలు తెరిపించుకుని, వారికి ఒక్కొక్కరికి రూ.10 వేలిచ్చి, తాను రూ. 20 వేల కమీషన్ తీసుకున్నట్లు విచారణలో ఒప్పుకున్నాడని ఎసిపి వెల్లడించారు.

**14 మంది అరెస్ట్...పరారీలో కొందరు...**
చరణ్ ఇచ్చిన సమాచారంతో సోమవారం రాత్రి 12 మందిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మొత్తం 14 మందిని రిమాండ్‌కు తరలించామని చెప్పారు. అరెస్టైన వారిలో ఉడతనేని వికాస్ చౌదరి, అడపా రామ వెంకట చరణ్ చౌదరి, అడపా సూర్యవెంకట తరుణ్, సొరపు అనిరుద్, పోట్రు వంశీ, పోట్రు చైతన్య సాయి, దోసపాటి నవీన్, నల్లబోతుల భవాని సత్య శేఖర్, కాపుగంటి జోగేంద్ర శేషు, దేవుళ్ల వేణు, మామిడిశెట్టి సాయికుమార్, పటాన్ ఇమ్రాన్ ఖాన్, ఉప్పతల గోపి, దొబ్బల వెంకటేష్ ఉన్నారని తెలిపారు. ఇంకా బొప్పన నాగప్రియ, ఇస్లావత్ లక్ష్మీ కళ్యాణం, శీలం వేణు గోపాలరావు, నల్లగుల శ్వేత, వీరంశెట్టి వంశి, బిల్లా సాయి తరుణ్, సంగం ప్రవీణ్ కుమార్, భూక్య తరుణ్ పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే అరెస్ట్ చేస్తామని ఎసిపి పేర్కొన్నారు.

## వైరాలో రూ.67.20లక్షల గంజాయి పట్టివేత

కారు, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం




**ప్రజాపక్షం/వైరా :** ఖమ్మం జిల్లా వైరాలో మద్యం డిపో సమీపంలో బుధవారం స్టేట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ సిహెచ్.శ్రీహరిరావు, సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన కారును ఆపి తనిఖీ చేయగా 101.2 కేజీల ఎండు గంజాయి, 2.7 కేజీల హాష్ ఆయిల్ లభ్యమైంది. ఈ గంజాయిని, 2.7 కేజీల హాష్ ఆయిల్‌ను ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మీరట్‌కి చెందిన మహమ్మద్ అస్లామ్ ఒడిశా రాష్ట్రం కలిమెల నుండి హైదరాబాద్‌కు తరలిస్తుండగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు పట్టుకున్నారు. విచారణ నిమిత్తం 101.2 కేజీల గంజాయి, 2.7 కేజీల హాష్ ఆయిల్, కారు, సెల్‌ఫోన్ మొత్తం విలువ రూ.67.20లక్షలు ఉంటుందని తెలిపారు. పట్టుబడిన అస్లామ్‌ని వైరా ఎక్సైజ్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈ తనిఖీల్లో హెడ్‌కానిస్టేబుల్‌లు ఎం.ఎ.కరీం, బాబు, కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, హరీశ్, వీరబాబు, హనుమంతరావు, విజయ్, ఉపేందర్‌లు పాల్గొన్నారు. ఏదైనా గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నెంబర్ 18004252523కు సమాచారం అందించాలని, మీ వివరాలు గోప్యంగా ఉంచడబతాయి అని అసిస్టెంట్ కమిషనర్ జి.గణే ష్ తెలిపారు.

## సిఎం కప్ప విజయాలు జిల్లాకు గర్వకారణం



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** సిఎం కప్ విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలిచాయని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా ఐడిఒసి కార్యాలయంలో పతకాలు సాధించిన వారిని ఆయన అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సిఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లాకు మొత్తం 54 పతకాలు రాగా, అందులో 15 బంగారు, 19 వెండి, 20 కాంస్య పతకాలు సాధించారని చెప్పారు. అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించడం జిల్లాలో క్రీడాభివృద్ధికి సూచకని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ యువత ప్రతిభ అభినందనీయం అని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అవసరమైన శిక్షణ, వసతులు కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. క్రీడల అధికారి పరంధామిరెడ్డి, నరేష్, అనురాధ, మహిందర్ వెంకటనారాయణ, మట్టిపర్తి రమేష్, రమేష్, వెంకటరామిరెడ్డి మంజిలాల్, నాగలక్ష్మీ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు చెక్



ఇద్దరిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలంలోని చింతకుంట గ్రామం వద్ద ఆకేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలి స్తున్న రెండు ట్రాక్టర్లను ఎస్సై పస్తం శ్రీనివాస్, ఆయన సిబ్బంది పట్టుకు న్నారు. నిందితులు కట్రాల గ్రామానికి చెందిన చెవ్వ సాంబకుమార్, చిక్కొండ లింగం. వీరు మహమ్మద్ కరీం, నాంపల్లి కుమార్ రాజా ఆదేశాల మేరకు ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. ఎస్సై పస్తం శ్రీనివాస్ సదరు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పర్యావర ణాన్ని దెబ్బతీసే అక్రమ కార్యకలాపాలను సహించేది లేదని, ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.

## పథకాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలంలో రాజకీయ వలసలు మరింత వేగం పుంజుకున్నాయి. మూడు తండ సర్పంచ్ బోడ బాలు భారత రాష్ట్ర సమితి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీ కండువా కప్పి ఆయనను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాటలకే పరి మితం కాకుండా చేతలతో పాలన సాగిస్తున్న రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనితీరును ఆకాంక్షిస్తూ సర్పంచ్‌లు, ఇతర పార్టీల నాయ కులు స్వచ్ఛందంగా కాంగ్రెస్‌లోకి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ వలసల పరంపరను ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపి సిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, ప్రధాన కార్య దర్శి కుసుమ చెన్నకేశవులు, రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా బిసి సెల్ నాయకుడు రాచకొండ రఘు, నెక్కొండ పిఏసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, మాజీ ఎంపిటిసి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంని కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** సిఎం రేవంత్‌రెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే మామి డాల యశస్వినిరెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో జరిగిన సర్పంచ్ ఎన్నికలు, ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలు నియోజకవర్గంలో పార్టీకి లభిం చిన ప్రజాభిమానం, స్థానిక నాయకత్వం సమిష్టి కృషి ఫలితమే ఈ విజయ మని సీఎం పేర్కొన్నారన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల ఆశయాలు, నియోజకవర్గ అవసరాలపై కూడా ప్రభుత్వం తరుపున అవసరమైన సహ కారం అందిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు.

## ఆరోగ్య జనగామకు శ్రీకారం




**ప్రజాపక్షం/జనగామ :** జనగామ జిల్లా కలెక్టర్ మరో నూతన కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారు. మన ఊరు.. మన నీరు ద్వారా దేశ ప్రధాని, రాష్ట్ర పతి ప్రశంసలు అందుకొని అవార్డు అందుకున్న జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆరోగ్య జనగామకు శ్రీకారం చుట్టారు. 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించి మధుమేహం, అధిక రక్తపోటు భారిన పడకుండా చూడాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఆరోగ్య జనగామ లక్ష్యంగా ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించేందుకు మంగళ వారం డిఎంహెచ్‌ఓతో కలిసి కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ మాట్లాడుతూ వివిద శాఖలు, స్థానిక సంస్థల సమన్వయంతో జిల్లాలో ప్రజల ఆరోగ్య స్థాయిని మెరుపడ ర్చడం కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో 100 మంది చొప్పున స్క్రీనింగ్ చేయాలని, ఆ తరువాత మార్చి 2 నుండి ఏప్రిల్ 30 వరకు ప్రెగ్నెంట్, యుక్త వయస్సు ఉన్న వారికి స్క్రీనింగ్ చేసి హెల్త్ కార్డులు అందజేయాలన్నారు. ఈ సమావేవంలో డిఆర్‌డిఏ వసతం, జిల్లా పంచాయతీ అధికారి నవీన్, జిల్లాలోని వైద్య అధికారులు ఎంఎల్‌హె చ్‌పిలు, పిహెచ్‌సి సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వందశాతం ఉచిత సోలార్

ఎన్‌పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండల కేంద్రంలోని గ్రామపంచా యతీ ఆవరణలో ఆత్మకూరు గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అధ్యక్షతన మంగళవారం జరిగిన ఇంటింటికి ఉచిత సోలార్ ప్యానల్ అవ గాహన సదస్సుకి ముఖ్యఅతిథిగా హాజరై ఎన్పీడీసీఎల్ సిఎండి కె.వరుణ్ రెడ్డి మాట్లాడారు. హనుమకొండ జిల్లాలో ఆత్మకూరు గ్రామం ఉచిత సోలార్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన సందర్భంగా గ్రామ ప్రజలకు అవగా హన కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా 721 గృహ సముదాయాలకు రెండు కిలో వాట్ చొప్పున 468 వ్యవసాయ కనెక్షన్లకి 7.5 కిలోమీటర్ చొప్పున టీజీ రెడ్ కో వారి సహకారంతో సుమారు రూ.48 కోట్లతో 100శాతం సబ్సిడీతో పూర్తి ఉచితంగా సోలార్ ప్యానల్ అందిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ సూపరిండెంట్ ఇంజనీర్ మధుసూదన్, సిఎండి ఆఫీసు టెక్నికల్ డిఈ భాస్కరాచారి, హనుమకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ మల్లికార్జున్, పరకాల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ దేవేందర్, రెడ్కో జిఎం మహేందర్ రెడ్డి, ఆత్మకూరు ఏఈ టి.వెంకటేశ్వర్లు, దామెర, పరకాల ఏఈలు రమేష్, రాజు సబ్ ఇంజనీర్లు చొక్కారావు, రాహుల్, విద్యుత్ సిబ్బంది దామోదర్, రవి, రాజేందర్, సంపత్, వరుణ్, రాజు, కిరణ్, గ్రామ ఉపసర్పంచ్ భాషబోయిన పైడి, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతులు, ప్రజలకు విద్యుత్ సమస్యలు లేకుండా చర్యలు

సబ్ స్టేషన్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**ప్రజాపక్షం/హనుమకొండ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో ఎలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించే బాధ్యత నాదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలి పారు.హనుమకొండలోని తెలంగాణ ఎన్పిడిసిఎల్ ప్రధాన కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని విద్యుత్ సమస్యలపై ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డితో కలిసి విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పెండింగ్ పనులు, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధి కారులతో కులంకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ జఫర్‌గఢ్ మండలం సాగరం, స్టేషన్ ఘనపూర్ మండలం కొండాపూర్, రఘునాథపల్లి మండలం కుర్చపల్లి సబ్ స్టేషన్ లను మార్చి 10లోపు ప్రారంభోత్సవం చేసుకోవాలని ఆ దిశగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. అలాగే చిల్పూర్ మండలం లింగంపల్లి, నష్కల్, పల్లగుట్ట స్టేషన్ ఘనపూర్ మండలం నారాయణపురం సబ్ స్టేష న్లకు సంబంధించిన ల్యాండ్ అలకేషన్ ను అతి త్వరలో పూర్తి చేస్తామని ఆ దిశగా ఆర్డీవో, తహసీల్దార్లకు ఆదేశాలు ఇస్తానని తెలిపారు. ఫతేషాపూర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను మే 15నాటికి పూర్తి చేయాలని తెలిపారు. అలాగే స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్, పాముకునూర్‌లలో కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటుకు మరియు జఫర్‌గడ్‌లో 132/33కెవి సబ్ స్టేషన్ నిర్మా ణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలలో లైన్ షిఫ్టింగ్ సమస్యలు ఉన్నాయని తెలిపారు. పలు గ్రామాలలో ఇళ్లపై నుండి వెళ్తున్న 11కెవి విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ చేయాలని అన్నారు. ఘనపూర్ నుండి జఫర్‌గడ్ మీదుగా వర్ధన్నపేట వరకు నాలుగు లైన్ల రహదారి మంజూరు అయిందని ఆ రహదారిలో ఉన్న పోల్స్ షిఫ్టింగ్ లేదా ఎస్టిమేషన్ చేయాలని అన్నారు. లైన్ షిఫ్టింగ్ పనులకు సంబంధించిన ఎస్టిమేషన్స్ సిద్ధం చేస్తే ముఖ్యమంత్రి నుండి మంజూరు తీసుకువస్తానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయంపై ఆధా రపడిన నియోజకవర్గమని తెలిపారు. పెరిగిన విద్యుత్ వినియోగానికి అనుగుణంగా అడిగిన వెంటనే విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి మంజూరు ఇచ్చిన సీఎండి వరుణ్ రెడ్డికి నియోజకవర్గ రైతులు, ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ అధికారులకు నియోజకవర్గంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. రైతు లకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈలు, డిఈలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా నిషేధాజ్ఞలు అమలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ఇంటర్మీ డియట్ పరీక్షలు సజావుగా నిర్వహం చేందుకు పరీక్ష కేంద్రాలు వద్ద పటిష్ట మైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేశా మని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలి పారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణలో భాగంగా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి లోని మొత్తం 94 పరీక్ష కేంద్రాల్లో (హన్మకొండ 52, వరంగల్ 24, జనగామ 16) నేటి నుండి వచ్చే నెల 18 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని సిపి తెలి పారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదని, సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిషేధం అని, పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు నేటి నుండి వచ్చే నెల 18 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని సిపి ఆదేశించారు. ఎవ రైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతా యని సిపి హెచ్చరించారు.

## నిందితులను అరెస్టు చేయాలి

డిహెచ్‌పిఎస్ జాతీయ సమితి సభ్యులు లావణ్య డిమాండ్

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన జాతర సందర్భంగా రజక, దళిత కుటుంబాలపై జరిగిన పాశవిక దాడిని డిహెచ్‌పిఎస్ (దళిత హక్కుల పోరాట సమితి) జాతీయ సమితి సభ్యులు పొన్న గంటి లావణ్య తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో2నెలల చిన్నారి మృతి చెందడం అమానుషమని పేర్కొన్నారు. కుమ్మెరలో మల్లికార్జున స్వామి బ్రహ్మో త్సవాలు ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన సందర్భంగా, దర్శ నానికి వెళ్లిన దళిత రజక కుటుంబాల మహిళలను కొంతమంది అగ్రకుల భూస్వాములు గుడిలోకి రానీయకుండా అడ్డుకుని దాడిచేశారని తెలిపారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆ చంటిపాప అనంతరం మృతి చెందడం అత్యంత దారుణమని అన్నారు. దళితులపై జరిగిన దాడి కాబట్టి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. ఫిర్యాదు చేసినప్పటికీ నాగర్ కర్నూల్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం, అరెస్టులు చేయకుండా బాధితులపైనే కేసులు మోపడం అనేది దుర్మార్గ చర్య అని లావణ్య విమర్శించారు. దాడి చేసిన వ్యక్తులు అధికార పార్టీకి చెందినవా రని, అందువల్ల కేసును నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అను మానం వ్యక్తం చేశారు. ప్రభుత్వం, పోలీసులు ఇప్పటికైనా స్పందించి నిందితు లపై కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని పొన్నగంటి లావణ్య హెచ్చరించారు.

# పుట్టిన గడ్డ అభివృద్ధికి ఎన్ఆర్ఐల భారీ విరాళం

కెఎంసికి రూ.10 కోట్లు ప్రకటించిన ప్రవాస భారతీయులు

అభినందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** స్వదేశం పట్ల మమకారం, పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో ఎన్ఆర్ఐల బృందం ముందుకు వచ్చిందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావే శంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వెల్లడించారు. శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గతంలో అమెరి కాలో పర్యటించిన క్రమంలో అమెరికాలో స్థిరపడిన ఎన్నారై లను ప్రత్యే కంగా కలసి వరంగల్ వాసులుగా నగరానికి మీవంతు సహకారం అందిం చాలని కోరారు. ఈమేరకు డాక్టర్ సుజీత్ కుమార్ నేతృత్వంలోని సుమారు 200 మంది ఎన్ఆర్ఐలు కలిసి కాకతీయ మెడికల్ కాలేజ్ (కేఎంసీ) మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.10 కోట్ల విరాళం అందజేయను న్నట్లు వెల్లడించారు. ఆధునిక వైద్య పరికరాలు, అదనపు వార్డులు, రోగుల కోసం అవసరమైన సౌకర్యాలు, విద్యార్థులకు శిక్షణ వనరులు వంటి అంశాలపై ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో వేలాది మంది ప్రజలు కేఎంసీ, ఎంజీఎం ఆసుప త్రులపై ఆధారపడుతున్నారని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబా లకు ఇవే ప్రధాన వైద్య కేంద్రాలని, ఈ విరాళం ద్వారా అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి పరికరాల ఏర్పాటు, అత్యవసర వైద్య విభాగాల బలోపేతం, శస్త్రచికిత్స సదుపాయాల విస్తరణకు దోహదం కానుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. “విదేశాల్లో స్థిరపడినా స్వగ్రామ అభివృద్ధి కోసం ఇంత పెద్ద మొత్తాన్ని ప్రకటించడం గర్వకా రణం. మన వరంగల్ నుంచి విద్యను అభ్యసించి విదేశాల్లో స్థిరపడిన అందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో కేఎంసీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బంజారాలలో చైతన్యం రగుల్కొల్పిన సంత్ సేవాలాల్

జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపి, ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/స్టేషన్‌ఘన్‌పూర్ :** నియోజకవర్గంలో అన్ని తండాలను, గ్రామాలను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని వరం గల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.స్టేషన్ ఘన పూర్ పట్టణ కేంద్రంలోని పద్మావతి గార్డెన్స్ నిర్వహించిన సంత్ సేవాలాల్ 287వ జయంతి వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా స్టేషన్ ఘనపూర్‌లోని అంబేద్కర్ విగ్రహం నుండి జఫర్‌గడ్‌రోడ్ లోని పద్మావతి గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా భోగ్ బండార్‌తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి సంత్ సేవా లాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బంజారా సమాజానికి మార్గదర్శిగా నిలిచిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం త్యాగం, సేవ, సమానత్వానికి ప్రతీక అని అన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గం కేంద్రంలో 2కోట్లతో బంజారా భవన్ నిర్మాణం వేగంగా నిర్మాణం అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, సేవాలాల్ గురు బీ.రమేష్ మహారాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, మార్కెట్ కమిటి చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వినయ్ కుమార్, మున్సిపల్ కౌన్సలర్లు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, 27 తండా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీ టీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బంజారా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ దృక్పథంతో బోధించాలి

ఇస్రో శాస్త్రవేత్త అనుమాండ్ల సుకృత

**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశా లను ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆహ్వానం మేరకు ఇస్రో సైంటిస్ట్ అనుమాండ్ల సుకృత చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సంద ర్భంగా ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థు లకు స్ఫూర్తిగా ఉంటుందని ఇస్రో సైంటిస్టులను పాఠశాల సందర్శనకు ఆహ్వా నించడం జరిగిందని తెలిపారు. ఇస్రో సైంటిస్ట్ అనుమాండ్ల సుకృత మాట్లా డుతూ ఉపాధ్యాయులు పిల్లలకు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథంతో విద్యా బోధన చేయాలని అప్పుడే విద్యార్థులలో కొత్త ఆలోచనలు వస్తాయని విద్యార్థుల పరిశోధనలే దేశ ప్రగతికి సోపానాలవుతాయని విద్యార్థులు ఎప్పుడు కొత్త ఆలో చనలతో తరగతి గదిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకు టెలిస్కోప్ బహుమతిగా అందజేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో పర్యావరణాన్ని కాపాడాలంటూ మొక్కను నాటారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఇస్రో సైంటిస్ట్ అను మాండ్ల సుకృతను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, పుల్లూరి రామకృష్ణ ఆయాలు అరుణ, రమ, సుశీల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట డెస్క్ జర్నలిస్టుల ఆందోళన

కలెక్టర్‌కు జర్నలిస్టు నాయకుల వినతి



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమ కొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట డెస్క్ జర్నలిస్టులు ధర్నా, రాస్తారోకో నిర్వ హించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డెస్క్ జర్నలిస్టలతో పాటు అన్ని విభాగాల్లో అక్రిడిటే షన్ కార్డులు తగ్గింపు చేయడాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలు ఆందోళ నలు పిలుపునిచ్చాయి. అందులో భాగంగానే హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాలో డెస్క్ జర్నలిస్టలతో పాటుగా మిగతా యూనియన్‌ల నాయకులు పాల్గొని తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డెస్క్ జర్నలిస్టులకు గతంలో వలే అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ స్నేహ శబరీష్‌కు అందజేశారు. ఈ కార్య క్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, బిఆర్ లెనిన్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, మస్కపురి సుధాకర్, రాజ్ కుమార్, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసా గర్, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగ రాజు, మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, డెస్క్ జర్నలి స్టులు శంకేషి శంకర్‌రావు, సిహెచ్ సోమనర్సయ్య, వర్దెల్లి లింగయ్య, అల్లం రాజేష్ వర్మ, నాయకులు కోరుకొప్పుల నరేందర్, బోల్ల అమర్, బొడిగె శ్రీనువాస్, సంపత్ రావు, కిరణ్ రెడ్డి, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, ఎం.సుధాకర్, శ్రీకాంత్, వి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో అనుమానాస్పద తవ్వకాలు

మావోయిస్టుల డంపు కోసమా నిధుల కోసమా?



**ప్రజాపక్షం/గూడూరు :** మహ బూబాబాద్ జిల్లా గూడూరు మండల పరిధిలోని అటవీ ప్రాంతంలో అనుమానాస్పద తవ్వకాలు జరిగిన ఘటన ఆల స్యంగా వెలుగులోకి వచ్చింది. మావోయిస్టులకు సంబంధిం చిన డంపు లేదా ఎలాంటి నిధుల దాచివన్నాయన్న సమా చారంతో ఈ తవ్వకాలు జరిపి ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అటవీ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా జెసిబి యంత్రంతో లోతుగా గోతుల తవ్వడం స్థానికంగా తీవ్రచర్చకు దారి తీసింది. అటవీ ప్రాంతంలో సుమారు 8 ఫీట్ల లోతు గోతులు తవ్విన ఆనవాళ్లు కనిపించడంతో పాటు జాతీయ 365 రహదారి సమీపంలో కూడా మరో సారి తవ్వకాలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. ఈఘటనపై సమాచారం అందుకున్న అటవీ శాఖ పోలీసుశాఖ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీతానాగారం రాళ్లవాగు దసురు తండాకు చెందిన కొంతమంది యువకులను ప్రశ్నించగా మొదట బియ్యం లారీ రాకపో కల సమాచారం కోసమే అక్కడ ఉన్నాయని తెలిపారు. అయితే మళ్లీ విచారణలో తవ్వకాలపై తమకు ఎలాంటి సమాచారం లేదని చెప్పడం వారి ప్రవర్తనలో తడబాటు కనిపించడంతో అధికా రులు అనుమానాలు వ్యక్తం చేశారు. యువకుల కద లికలు అనుమానాస్పదంగా ఉండటంతో లోతైన దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిస్తోంది. తవ్వకాలు కోసం జెసిబి యంత్రం ఎలా అటవీ ప్రాంతానికి చేరింది దీని వెనుక ఎవరున్నారన్న అంశాలపై అధికా రులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

# పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**ప్రజాపక్షం/ములుగు:** పదవ తరగతి, ఇంటర్మీ డియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్ ఇంటర్మీడి యట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష లకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. ఈ నెల 25 బుధవారం నుండి మార్చి 18 బుధవారం వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 శనివారం నుండి ఏప్రిల్ 16 గురువారం వరకు పదవ తర గతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 10 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో 1981 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలు, 1860 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇంటర్మీడి యట్ పరీక్షల విషయంలో విద్యార్థులకు సందే హాలు తలెత్తితే ప్రత్యేకంగా డిస్ట్రిక్ట్ కంట్రోల్ రూమ్ 9390959967, 6281556365 నెంబ ర్లను సంప్రదించవచ్చని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8.30 నిమిషాలకే చేరుకో వాలని మధ్యాహ్నం 12గంటలకు పరీక్ష పూర్తి అయిన తర్వాతనే పరీక్షా కేంద్రాల నుండి బయ టకు వెళ్ళాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డిఐఈఓ, డిఈఓ, ఆర్‌టిసి డిప్యూటీ మేనే జర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాల యంలో రెవెన్యూ, పోలీస్, మైనింగ్, టిజి ఎండిసి, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో ఇసుక అక్రమ రవాణా నియం త్రణ, ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా, కొడవటంచ దేవా లయ జాతర ఏర్పాట్లు, రైతులు యూరియా కొరకు యాప్ ద్వారా బుకింగ్ చేయుట తదితర అంశాలపై సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపై ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, టిజి ఎండిసి శాఖలతో ప్రత్యేక కమి టీలు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇసుక రవాణాను సిసి కెమెరాల ద్వారా నిఘా పెట్టాలని సూచించారు. అక్రమంగా ఇసుక తరలించినట్లయితే తక్షణమే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి రిమాండ్ చేయా లని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసర మైన ఇసుకను కూపన్ల విధానంలో సరఫరా చేయాలని ఎమ్మెల్యే సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లా డుతూ మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఇసుకపై నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశిం చారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజల అవస రాలకు ఇసుక అందేలా చూడాలని, బయటకు తరలింపును పూర్తిగా అరికట్టాలని అన్నారు. పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్ల జాబితాను సిద్ధం చేసి అదనపు ఇసుక సరఫరాను నియంత్రిం చాలని సూచించారు. 25 నుండి కొడవటంచ జాతర కు భక్తుల తాకిడి 25 నుండి ప్రారంభం కానున్న కొడవటంచ దేవాలయ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్య చర్యలు, తాగునీరు, మరుగుదొడ్లు, పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మైనింగ్ ఏడి జయరాజ్, టీజీఎండిసి పిఓ రామకృష్ణ,నియోజక వర్గ పరిధిలోని మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు తది తరులు పాల్గొన్నారు.

ప్రజాపక్షం
Telugu National Daily
ఖమ్మం
బుధవారం
25-02-2026
www.prajapaksham.in

"విజయ్ దేవరకొండ, రష్మిక మందన వివాహ వేడుకలు ఉదయ్‌పూర్‌లో అట్టహాసంగా మొదలయ్యాయి. ఈరోజు హల్దీ వేడుకతో ప్రీ-వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ప్రారంభమైనట్లు వార్తలు వస్తున్నాయి. రేపు సంగీత్, ఎల్లుండి (ఫిబ్రవరి 26న) వివాహ వేడుక జరగనుందని సమాచారం. ఇప్పటికే తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బాతో సహా పలువురు సినీ ప్రముఖులు ఉదయ్‌పూర్ చేరుకున్నారు."

# రీల్




## మార్చి 4వ తేదీన శాంతి శాంతి శాంతిః

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా జంటగా నటించిన హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ''ఓం శాంతి శాంతి శాంతిః'' సినిమా మార్చి 4వ తేదీ నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ''ఓం శాంతి శాంతి శాంతిః'' సినిమాను నూతన దర్శకుడు ఏ ఆర్ సజీవ్ రూపొందించా రు. ఎస్ ఒరిజి నల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ బ్యానర్స్ పై సృజన్ యరబోలు, ఆదిత్య పిట్టీ, వివేక్ కృష్ణని, అనుప్ చంద్రశేఖరన్, సాధిక్ షేక్, నవీన్ సని వరపు ఈ మూవీని నిర్మించగా, కిషోర్ జాలాది, బాల సౌమిత్రి సహ నిర్మాతలుగా వ్యవహరించారు.

## ప్రతి తండ్రికీ కనెక్ట్ అయ్యే' డాటర్ ఆఫ్ ప్రసాదరావు'




రాజీవ్ కనకాల, ఉదయభాను, వసంతిక, శ్రీరామ్ వెంకట్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన వెబ్ సిరీస్ 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు'. 'రెక్కీ', 'విరాటపాలెం' తరువాత సౌత్ ఇండియా స్క్రీన్స్ బ్యానర్ మీద కె.వి. శ్రీరామ్ నిర్మించిన ఈ సిరీస్‌కి కృష్ణ పోలూరు దర్శకత్వం వహించారు. ఈ వెబ్ సిరీస్‌ని ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో ఈ సిరీస్‌లోని రెండు ఎపిసోడ్స్‌ని మీడియాకి ప్రత్యేకంగా ప్రదర్శించారు. అనంతరం నిర్వహించిన గ్రాండ్ ప్రివ్యూ ఈవెంట్‌లో రాజీవ్ కనకాల మాట్లాడుతూ ''డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' సిరీస్‌కి పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది. నేను ఇప్పటి వరకు ఎన్నో రకరకాల పాత్రల్ని పోషించాను. అయితే ఈ సిరీస్‌లో చేసిన కారెక్టర్ మాత్రం మైల్ స్టోన్‌లా నిలుస్తుంది. ఇందులోని నా మాడ్యులేషన్, పాత్ర తీరు, డైలాగ్స్ అన్నీ కూడా కొత్తగా ఉంటాయి. డైరెక్టర్ కృష్ణ నన్ను చాలా కొత్తగా చూపించారు. నా స్నేహితుడు శ్రీరామ్ ప్రొడక్షన్‌లో పని చేయడం ఆనందంగా ఉంది. నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన జయంత్ అను రాధాకి థాంక్స్. ఫిబ్రవరి 27న మా సిరీస్ స్ట్రీమింగ్ కాబోతోంది. ఏ ఒక్కరినీ నిరాశ పరచదు.. బోలెడన్ని ట్విస్టులు కూడా ఉంటాయి. ఉదయభానుతో నేను చేసిన ప్రతీ ప్రాజెక్ట్ హిట్ అయిం ది. ఈ సిరీస్ కూడా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని నమ్ముతున్నాను' అని అన్నారు.నిర్మాత కె.వి. శ్రీరామ్ మాట్లాడుతూ ఈ సిరీస్ చూసిన తరువాత నాకు ప్రసాద్ రావు మాత్రమే కనిపించారు. పాత్రలో ఎంతో ఇమిడిపోయారు. ఉదయ భాను నాకు మంచి స్నేహితురాలు. ఆమె పోషించిన కారెక్టర్ ఎంతో బాగుంటుంది. ప్రతీ ఒక్క తండ్రికి కనెక్ట్ అయ్యే సిరీస్ ఇది. ప్రతీ ఒక్క ఎపిసోడ్‌క్లైమాక్స్‌లా ఉంటుంది. చివరి వరకు థ్రిల్ మెయింటైన్ చేసేలా ఉంటుంది. ఈ ప్రయాణంలో నాకు తోడుగా నిలిచిన కృష్ణకి థాంక్స్. ఫిబ్రవరి 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కాబోతోంది. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకుంటుంది. తప్పకుండా చూడండి' అని అన్నారు. ఉదయ భాను మాట్లాడుతూ 'డాటర్ ఆఫ్ ప్రసాద్ రావు' రిలీజ్ కోసం నేను ఎంతో ఎదురుచూస్తున్నాను. చాలా వేగంగా ఈ సిరీస్ షూటింగ్ పూర్తి చేశాం. నేను ఇందులోని కథకు, క్యారెక్టర్‌కు ఎంతో కనెక్ట్ అయ్యాను. నా తొలి రోజుల్లో జీ తెలుగు ఎంతో సపోర్ట్ చేసింది. ఈ ప్రయాణంలో సపోర్ట్ చేసిన జయంత్‌కి థాంక్స్. పోలీస్ ఆఫీసర్ రోల్ చేయాలనే కోరిక ఎప్పటి నుంచో ఉండేది. ఓ తల్లిగా ఈ పాత్రకు ఎంతో కనెక్ట్ అయ్యాను. ప్రతీ కుటుంబం, ప్రతీ పేరెంట్, ప్రతీ కూతురు చూడాల్సిన సిరీస్. ఇప్పుడున్న సమాజానికి ఈ సిరీస్ ఎంతో అవసరం. రాజీవ్ నాకు మంచి మిత్రుడు. వాసంతిక మంచి నటి. ఈ కథను గొప్పగా మలిచిన, తెరకెక్కించిన కృష్ణ గారికి హ్యాట్సాఫ్.

## రొటీన్ క్యారెక్టర్స్ చేసి విసిగి పోయా



జ్యోతి పూర్వజ్, పూర్వాజ్, లీడ్‌రోల్స్ లో నటిస్తున్న సినిమా 'కిల్లర్'. మనీష్ గిలాడా, చంద్రకాంత్ కొల్లు, విశాల్ రాజ్, అ ర్చన అనంత్, గౌతమ్ చక్రధర్ కొప్పిశెట్టి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను ధ్యానం నాన్నగారు ఆశీస్సులతో థింక్ సినిమా, ఏ యూ అండ్ ఐ స్టూడియోస్ బ్యానర్స్ పై పూ ర్వాజ్ , పద్మనాభ రెడ్డి.ఎ. నిర్మిస్తున్నారు. ఉర్వీ శ్ పూర్వజ్ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. పూర్వాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. హైదరాబాద్ లో ఈ సినిమా టీజర్ రిలీజ్ చేశారు. హీరోయిన్ జ్యోతి పూర్వజ్ మాట్లాడుతూ నేను సీరియల్స్ లో రొటీన్ క్యారెక్టర్స్ చేస్తూ విసిగిపోయి ఉన్న టైమ్ లో డైరెక్టర్ సుకు పూర్వజ్ నన్ను స్క్రీన్ మీద కొత్తగా చూపించేందుకు ముందుకొచ్చారు. నేను ఆరేడు క్యారెక్టర్స్ ఉన్న ఇలాంటి మూవీ చేస్తానని అనుకోలేదు. ఎవరైనా డ్యూయల్ రోల్ చేస్తారు కానీ ఆరేడు క్యారెక్టర్స్‌లో పర్ ఫార్మ్ చేసే అవకాశం రావడం ఏ యాక్టర్ కైనా డ్రీమ్ అనుకోవచ్చు. ఈ సినిమాలో నాతో యాక్షన్ కూడా చేయించాడు డైరెక్టర్. విజయశాంతిలా యాక్షన్ చేయాలని నాకూ డ్రీమ్ ఉండేది. అలాంటి అవకాశం 'కిల్లర్' చిత్రంతో దక్కింది. పూర్వజ్ ఇచ్చిన సపోర్ట్ తోనే నేను ఈ సినిమా చేయగలిగాను. ఈ మూవీ కోసం డైరెక్టర్ పూర్వజ్ చాలా కష్టపడ్డాడు. .

**హీరోయిన్ జ్యోతి పూర్వాజ్**

జ్యోతి అంటే మంచి పర్ఫార్మర్ అని, పూర్వాజ్ అంటే మంచి డైరెక్టర్ టెక్నీషియన్ అని ఈ చిత్రంతో ప్రతి ఒక్కరికీ తెలుస్తుంది. పూర్వాజ్ లో అమేజింగ్ యాక్టర్ ఉన్నాడు. రీసెంట్ గా అనిల్ రావిపూడి మా సినిమా టీజర్ రిలీజ్ చేసి పూర్వాజ్ లో మంచి యాక్టర్ ఉన్నాడని చెప్పారు.డైరెక్టర్ సుకు పూర్వాజ్ మాట్లాడుతూ ఇలాంటి ఎలిమెంట్స్ తో సైఫై థ్రిల్లర్ గా కిల్లర్ సినిమాను రూపొందించాం. మల్టీలేయర్ స్క్రీన్ ప్లే ఉన్నా ప్రతి సెక్షన్ ఆడియెన్ కు మూవీ ఈజీగా అర్థమయ్యేలా ఉంటుంది. వుమెన్ సెంట్రిక్ చిత్రమిది. కిల్లర్ లో ఆర్ అక్షరం రక్తిక అనే వ్యాంపైర్, రనియా అనే టెర్రరిస్ట్, రియా అనే స్త్రీ, రై అనే విషపూరిత వుమె న్..ఈ క్యారెక్టర్స్ తో పాటు మేము రివీల్ చేయని మ రో క్యారెక్టర్ ఉంటుంది. త్వరలోనే ట్రైలర్ కూడా రి లీజ్ చేస్తామని అన్నారు. లైన్ ప్రొడ్యూసర్ సీతారామరావు, లైన్ ప్రొడ్యూసర్ దశరథ మాధవ్ పాల్గొన్నారు.

## 'ప్యారడైజ్'లో జరిగిన కథ



సికింద్రాబాద్‌లో ప్యారడైజ్ ప్రాంతం ఎంతో ఫేమస్ అనేది అందరికి తెలిసిందే. చాలా సంవత్సరాల క్రితం ప్యారడైజ్ లో ఒక సంఘటన జరిగింది. ఇంతకీ అక్కడ ఏం జరిగింది. అనే విషయం తెలుసుకోవాలంటే ది ప్యారడైజ్ సినిమా చూడాల్సిందే అంటున్నాడు దర్శకుడు శ్రీకాంత్ ఓదెల. నాని హీరోగా నటిస్తున్నది ప్యారడైజ్ సినిమా షూటింగ్ ఏకధాటిగా జరుగుతోంది. ఇందు లో సీనియర్ నటులు మంచు మోహన్ బాబు విలన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన యాక్షన్ సన్నివేశాలు ఇటీవల చిత్రీకరించారు. నాని ఈ సినిమాలో ఇంత వరకు చేయని పాత్రను చేస్తున్నారని దర్శకుడు శ్రీకాంత్ ఓదెల అంటున్నారు. ప్రతి ఫ్రేమ్ కొత్తగా కనిపిస్తుందని చెప్పారు. ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో ఎనిమిది భాషల్లో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## శ్రీవిష్ణు కెరీర్ టాప్‌లో నిలుస్తుంది



కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'తో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన సారిక హీరోయిన్ గా నటిస్తోంది. ఇపటికే ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు సుబ్రహ్మణ్యం నాయుడు జి, సుమంత్ నాయుడు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. కామెడీ కథలు ఎప్పుడు కూడా విన్నప్పుడు కంటే స్క్రీన్ మీదకి వచ్చిన తర్వాతనే కథలో ఉన్న వినోదం ఆడియన్స్ కి కనెక్ట్ అవుతుంది. మా వరకు ఈ కథ విన్నప్పుడు ఎంత ఎంజాయ్ చేసామో చూసినప్పుడు కూడా అంతే అంతకుమించి ఆస్వాదించాము. సినిమా చాలా బాగా వచ్చింది. విష్ణు గారు చాలా డైలాగ్స్ ని స్పాట్ లో ఇంప్రవైజ్ చేస్తుంటారు. ఫైనల్ కాపీ చూసిన తర్వాత చాలా హ్యాపీగా ఫీల్ అయ్యాం. మేము అనుకున్నది స్క్రీన్ మీద అద్భుతంగా కన్వే అయింది. హీరో శ్రీ చాలా సపోర్ట్ చేశారు. కొన్ని అనివార్య కారణాల వల్ల రెండు సినిమాలు ఒకేసారి రావలసిన పరిస్థితి వచ్చింది. అయితే వన్ వీక్ గ్యాప్ లో ముందుగా కామెడీ ఎంటర్‌టైనర్‌ని తీసుకొచ్చి ఆ తర్వాత థ్రిల్లర్ జానర్ సినిమా తీసుకురావాలని సన్నాహాలు చేశారు. ఈ విషయంలో ఆయన సపోర్టు మర్చిపోలేము. రెండు డిఫరెంట్ జానర్ సినిమాలు కావడంతో ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్స్‌లో ఎంజాయ్ చేస్తారు.ఇది హీరో క్యారెక్టర్ మీద నడిచే కథ. దానితో పాటు మరో ఇంట్రెస్టింగ్ ట్రాక్ ఉంటుంది. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. హీరో క్యారెక్టర్‌కి న్యూమరాలజీ అంటే నమ్మకం. ఆ క్యారెక్టర్ ఆద్యంతం అలరించేలా ఉంటుంది. అలాగే హీరోయిన్ ట్రాక్, రెండు ఫ్యామిలీస్ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి. ముఖ్యంగా విష్ణు క్యారెక్టర్ చాలా కొత్తగా ఉంటుంది. ఇందులో హీరో పేరు విష్ణు. అందుకే సినిమాకి విష్ణు విన్యాసం అని టైటిల్ పెట్టాం.సారిక చాలా మంచి పెర్ఫార్మర్. ఇందులో తన క్యారెక్టర్ తను అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. నిర్మాతలుగా రెండు సినిమాలు చేశాం.హారోం హర మాకు కొత్త ఎక్స్‌పీరియన్స్. ఆ సినిమా టెక్నికల్ వాల్యూస్ లో చాలా అద్భుతంగా ఉంటుంది. ఆ తర్వాత జనాలకి ఏం కావాలో తెలుసుకున్నాం. విష్ణు గారికి ఎలాంటి కథ అయితే బావుంటుందో అది విష్ణు విన్యాసంలో చూస్తారు. ప్రస్తుతం నా దృష్టి నిర్మాణంపైనే ఉంది. నేను చేసే సినిమాలు నాకు కూడా ఒక కాన్ఫిడెన్స్‌ని బిల్డ్ చేస్తే నటన గురించి ఆలోచిస్తాను. నటనపై కూడా నాకు ఆసక్తి ఉంది. నాకు లవ్ స్టోరీలు, రొమాంటిక్ కామెడీలు అంటే ఇష్టం .ఫ్యామిలీతో కలిసి ఈ సినిమాని ఎంజాయ్ చేయొచ్చు. ఫస్ట్ హాఫ్ యూత్ కనెక్ట్ అవుతుంది. సెకండ్ హాఫ్ యూత్, ఫ్యామిలీని ఇద్దరినీ అలరిస్తుంది. అలాగే ఇందులో చాలా మంచి మ్యూజిక్ ఉంది. రిలీజ్ అయిన తర్వాత కొన్ని సాంగ్స్ ఖచ్చితంగా సూపర్ హిట్ అవుతాయి. ఒక రెండు సినిమాలు ప్రీ ప్రొడక్షన్ నడుస్తున్నాయి. త్వరలోనే అనౌన్స్ చేస్తాం.

## ట్రెండింగ్‌లో 'కపుల్ ఫ్రెండ్లీ'




సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన లేటెస్ట్ సూపర్ హిట్ మూవీ 'కపుల్ ఫ్రెండ్లీ' బాక్సాఫీస్ వద్ద స్టడీ కలెక్షన్స్ తో దూసుకెళ్తోంది. ఈ సినిమా సెకండ వీక్ లోనూ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతోంది. మొదటి రోజును మించిన వసూళ్లు 8వ రోజు ఈ చిత్రానికి దక్కాయి. గత 24 గంటల్లో బుక్ మై షో ప్లాట్ ఫామ్ లో సౌతిండియాలోనే హయ్యెస్ట్ టికెట్ బుకింగ్స్ జరిగిన సినిమాగా 'కపుల్ ఫ్రెండ్లీ' నెంబర్ 1 ప్లేస్‌లో నిలవడం విశేషం. మొత్తంగా బుక్ మై షోలో ఈ సినిమా 100కె టికెట్ బుకింగ్స్ క్రాస్ చేసింది. టికెట్ బుకింగ్స్‌లో ట్రెండింగ్ లో నిలుస్తున్న కపుల్ ఫ్రెండ్లీ మూవీ సెకండ వీక్ కూడా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్స్ రాబట్టనుంది. 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించింది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేశారు.

## నో వర్రీ (మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేకంగా క్యూ.ఆర్ కోడ్, సీరియల్ నంబర్ ఉంటుంది. అయితే పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నాపత్రాలను తెరవాలని విద్యాశాఖ ఆదేశించింది. ఇంటర్ పరీక్షలతో పాటు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభంకానున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ పట్ల రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణరావు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఏ విధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేయాలని, గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. యోగితా రాణా మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలకు 4,89,055 మంది, ద్వితీయ సంవత్సర పరీక్షలకు 4,53,832 మంది విద్యార్థులు, పదవ తరగతి పరీక్షలకు 5,28,239 మంది విద్యార్థులు హాజరవుతున్నారని వివరించారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్ లను అనుమతించడం లేదని, కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమర్జెన్సీ పరిస్థితులలో ఉపయోగించేందుకు సెల్ ఫోన్‌ను అనుమతిస్తున్నామని వివరించారు. ఈ సారి మొదటి సారి విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపించడంతో పాటు వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని మోగితారాణ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

## ఇక 'కేరళం' (మొదటి పేజీ తరువాయి)

తరుణంలో తన ఘనత చాటుకోవాలని బిజెపి కోరుకున్నప్పటికీ, పేదరిక నిర్మూలన సహా వామపక్ష ప్రభుత్వం సాధించిన విజయాల ఖాతాలో మరోకలికి తురాయి వచ్చి చేరింది.
కొత్తగా మార్పు చేసిన ప్రధానమంత్రి కార్యాలయ భవన సముదాయం 'సేవా తీర్థ్'లో కేంద్రమంత్రివర్గం నరేంద్రమోదీ అధ్యక్షతన నిర్వహించిన మొదటి సమావేశంలో 'కేరళం'గా పేరు మారుస్తూ తీర్మానం చేశారు. మంత్రివర్గం ఆమోదించిన తర్వాత అభిప్రాయ వ్యక్తీకరణను కోరుతూ ఈ బిల్లును రాజ్యాంగంలోని మూడవ అధికరణ ప్రకారం లాంఛనంగా కేరళ శాసనసభ కు పంపుతారు. కేరళ అసెంబ్లీ అభిప్రాయాలు ప్రకటించిన తర్వాత పార్లమెంటులో ఈ పేరు మార్పు తీర్మానంకోసం రాష్ట్రపతికి సిఫార్సుచేసి అభిప్రాయం స్వీకరిస్తారు. 2024 జూన్ 24న కేరళ అసెంబ్లీ ఒక తీర్మానం చేసింది. ''మలయాళ భాషలో మా రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారు, 1956 నవంబరు ఒకటో తేదీన భాషాప్రయుక్త రాష్ట్రాల చట్టం కింద దేశంలో రాష్ట్రాలు ఏర్పడ్డాయి. అదే రోజున అంటే నవంబరు ఒకటో తేదీన కేరళ పిరవి దినోత్సవం కూడా జరుగుతుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మలయాళభాష మాట్లాడే ప్రజలందరితో ఐక్యకేరళను ఏర్పాటు చేయాలని బలమైన డిమాండ్ ప్రారంభమైంది. కానీ రాజ్యాంగంలోని మొదటి షెడ్యూలులో కేరళం రాష్ట్రం పేరును 'కేరళ'గా నమోదు చేశారు. అందువల్ల రాజ్యాంగంలోని మూడవ అధికరణ ప్రకారం కేరళగా ఉన్న రాష్ట్రం పేరును ''కేరళం''గా మార్పు చేయాలని కేరళ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేస్తున్నది'' అని 20 నెలల క్రితం కేరళ అసెంబ్లీ తీర్మానం చేసింది. రాజ్యాంగంలోని మొదటి షెడ్యూలులో రాష్ట్రం పేరు మార్పు చేయాలంటూ అప్పటినుండీ పినరయి విజయన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి అనేకసార్లు విజ్ఞప్తులు చేస్తూ వస్తోంది. రాజ్యాంగంలోని మూడవ అధికరణ ప్రకారం పార్లమెంటు ఏ రాష్ట్రం పేరునైనా బిల్లు ఆమోదంతో చట్టం ద్వారా సవరణ చేయవచ్చు. దీనికి రాష్ట్రపతి సిఫార్సు మినహా ఉభయసభల్లో ఏ సభలోనైనా తీర్మానం ప్రవేశపెట్టవచ్చు. సరిహద్దులు,ప్రాంతాలకు సమస్యలు రాకుండా ఉండటంకోసమే రాష్ట్రపతి సిఫార్సు అవసరం అవుతుంది. కేంద్ర హోంశాఖ ఈ పేరు మార్పు అంశాన్ని పరిశీలించింది. ఈ ముసాయిదా పత్రాన్ని న్యాయ,శాసన వ్యవహారాలమంత్రిత్వశాఖకు, న్యాయ వ్యవహారాల విభాగానికి పంపించారు. వారి ఆమోదం పూర్తయింది. రాష్ట్రపతి ఆమోద ముద్రతో ఇది చట్టరూపం దాల్చిన తర్వాత ఎనిమిదో షెడ్యూలులో కూడా మార్పులు చేర్పులు చేస్తారు.

**మలయాళానికి స్వతస్సిద్ధ ప్రతీక 'కేరళం'**
**రాష్ట్ర ప్రజలకు సిపిఐ అభినందన**

కేరళ రాష్ట్రం పేరు 'కేరళం'గా మార్పు చేయడంపట్ల భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) హర్షం ప్రకటించింది. రాష్ట్ర ప్రజలకు అభినందనలు తెలియజేసింది. మళయానికి స్వతస్సిద్ధమైన ప్రతీక 'కేరళం' అని పార్టీ అభివర్ణించింది. రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్పు చేస్తూ కేంద్రమంత్రివర్గం మంగళవారం అధికారిక తీర్మానం చేసింది. రాష్ట్ర భాషా వారసత్వం,ప్రజల సమష్టి గౌరవానికి మూలమైన 'కేరళం' ప్రజలు ఎన్నాళ్ళుగానో ఆశిస్తున్న ప్రజాస్వామ్యబద్ధమైన డిమాండ్ అని, దీర్ఘకాలంగా ఉన్న ఈ ఆశయానికి ఈ పేరు ప్రతీకగా నిలిచిందని సిపిఐ ఒక ప్రకటనలో పేర్కొంది.
'కేరళం అనే పేరు మలయాళభాషలో స్వతస్సిద్ధమైన అంతర్భాగం, ఈ ప్రాంత నాగరికతను, సాంస్కృతిక గుర్తింపును 'కేరళం' ప్రతిబింబిస్తుంది. వలసవాదయుగంనాటి ఆంగ్లీకరణకు చేసిన ఈ దిద్దుబాటు భారతదేశ బహుభాషా,సమాఖ్యవాద హక్కుల ప్రకటనకు మరింత బలమైన ఉద్ఘాటన'' అని సిపిఐ పేర్కొంది. 2024 జూన్‌నెలలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఆ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. 'ఈ తీర్మానం రాష్ట్రంలో ఉన్న విశాల రాజకీయ, సాంఘిక ఏకాభిప్రాయ వ్యక్తీకరణ, వర్గాలకు అతీతమైన ప్రజాదరణకు ఇది ఒక చిహ్నం'' అని పేర్కొంది. ''వామపక్ష ప్రజాస్వామ్య సంఘటన (ఎల్‌డిఎఫ్) సూత్రబద్ధమైన కృషి,స్థిరాభిప్రాయంతో ఇటు రాష్ట్రంలోపలా, అటు రాష్ట్రం వెలుపల జాతీయస్థాయిలో వ్యాప్తిచెందిన డిమాండ్‌ను పార్టీ ప్రతిబింబించింది. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చొరవ తీసుకున అసెంబ్లీలో ఈ తీర్మానం ప్రవేశపెట్టింది, కేరళ భాషా,సాంస్కృతిక గుర్తింపును రాజ్యాంగచట్రం పరిధిలో సంరక్షించాలన్న తన చిత్తశుద్ధిని ప్రతిబింబిస్తూ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఈ తీర్మానాన్ని ఆమోదించాల్సిందిగా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వం వెంటపడి విజ్ఞప్తులు చేసింది'' అని సిపిఐ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

**పార్లమెంటులో సిపిఐ కృషి**

కేరళం ప్రజలకు భారత కమ్యూనిస్టుపార్టీ అభినందనలు తెలియజేసింది. 'కేరళం'పేరు మార్పు చేస్తూ మంత్రివర్గంలో తీర్మానం చేయాలని రాజ్యసభలో సిపిఐ నాయకుడు పి.సందోష్‌కుమార్ అనేకసార్లు సర్వోన్నత చట్టసభలో ప్రత్యే ప్రస్తావన ద్వారా విజ్ఞప్తి చేశారని పార్టీ తన ప్రకటనలో పేర్కొంది. సిపిఐ పార్లమెంటరీపార్టీ కార్యాలయం ఈ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వం వినిపించుకోకపోయినాగానీ బలవంతంగా ఆయన చట్టసభలో ప్రస్తావన తెచ్చారని పేర్కొంది. యావత్‌జాతి ముందుకూ ప్రజాస్వామ్యబద్ధమైన ఈ డిమాండ్‌ను ప్రముఖంప్రస్తావించి పార్టీ గళాన్ని చట్టసభలో ఆయన ప్రతిబింబించారని పేర్కొంది. భారతదేశ బహుళత్వాన్ని, సమాఖ్యస్వరూపాన్ని ప్రతిబింబించడంలో సిపిఐతన చిత్తశుద్ధిని పునరుద్ఘాటించింది. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈకల నెరవేర్చేందుకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసింది. స్థిరమైన ప్రజాస్వామ్యబద్ధ పోరాటం, శాసనపరమైన జోక్యం ద్వారా ఈనాడు అర్థవంతమైన ఫలితాన్ని సాధించినట్లు పార్టీ పేర్కొంది.

# మావోయిస్టులు సాయుధ పోరాటం వీడాలి

(మొదటి పేజీ తరువాయి)





ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, మావోయిస్టులు ప్రజా క్షేత్రంలోకి రావాలని కోరుతూ మంగళవారం హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌వి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ జన సమితి (టిజెఎస్) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం.కోదండరామ్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నరసింహా, కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, సిపిఐ(ఎం) రాష్ట్ర నాయకులు బండారి రాజ్‌కుమార్, వామపక్షాల నాయకులు చలపతిరావు (సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ), రమా (సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్) ఎ.జానకిరాములు (ఆర్‌ఎస్‌పి), రమేశ్ రాజా (సిపిఐ ఎంఎల్ లిబరేషన్), పౌర హక్కుల సంఘం నాయకులు నారాయణ రావు ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే మంచి వాతావరణాన్ని కల్పించి ఏలాంటి కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడకుండా గౌరవ ప్రదమైన పునరావాసం కల్పించాలని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులది మార్క్సిజమే అంతిమ లక్ష్యమని, దాని నుండి వైదొలగాల్సిన అవసరం లేకుండా మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉద్యమ పంథాను మాత్రం మార్చుకోవాల్సిన అవసరముందని, ఆ దిశగా మావోయిస్టులు ఆలోచించి జనజీవన స్రవంతిలోకి రావాలని ఆయన కోరారు. మారుతున్న పరిస్థితులు, అంది వచ్చిన సాకేంతిక పరిజ్ఞానం నేపథ్యంలో సాయుధ పోరాటంపై పునరాలోచన చేయాలన్నారు. తుపాకుల ద్వారా కాకుండా ప్రజాస్వామిక ఉద్యమాలు, ప్రజా పోరాటాల ద్వారా సైతం విప్లవాన్ని సాధించవచ్చని, అందుకు నేపాల్ లాంటి దేశాలు ఉదాహరణ అని సాంబశివరావు తెలిపారు. సిద్ధాంతాలు, రాద్ధాంతాలతో పనిలేకుండా కమ్యూనిస్టులందరూ ఏకం కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని, ఇందుకు అందరం కలిసి అడుగులు ముందుకు వేద్దామన్నారు. రాజ్యానికి దయ, రాజ్య హింసకు కనికరం ఉండదని, ప్రశ్నించే వారి గొంతును నులిమివేయడమే లక్ష్యంగా ఉంటుందని, అందులో భాగంగానే సర్వం త్యాగం చేసి ప్రజల కోసం అడవి బాట పట్టిన ఈ దేశ పౌరులైన మావోస్టులను లక్ష్యంగా చేసుకుని వారిని వరస పెట్టి తుదముట్టించేంత యుద్ధాన్ని కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశంపై పదే పదే దురాక్రమణకు పాల్పడే పాకిస్తాన్‌పై గాని ఉగ్రవాదులను గానీ లక్ష్యంగా చేసుకుని కేంద్రం ఎందుకు యుద్ధం చేయడం లేదని సాంబశివరావు ప్రశ్నించారు. ఎందుకంటే ఎర్రజెండా అంటే పాలకులకు భయమని, అందుకే వారిని తుది ముట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎవరిని చంపినా చట్ట ప్రకారం నేరమని, మావోస్టులు తప్పులు చేస్తే చట్ట పరిధిలో శిక్షించాలే తప్ప 2026 మార్చి 31 అంటూ లక్ష్యంగా పెట్టుకుని చంపివేయడం ఏమిటని నిలదీశారు. ఈ సమావేశంలో వామపక్ష పార్టీల నాయకులు బి.స్టాలి న్, ఎస్.ఛాయాదేవి (సిపిఐ), కె.గోవర్ధన్ (సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసీ), ఎస్ఎల్.పద్మ, ప్రజా సంఘాల నాయకులు ఎన్.జ్యోతి (మహిళా సమాఖ్య), ఆర్.అంజయ్య నాయక్ (తెలంగాణ గిరిజన సమాఖ్య) మారపాక అనిల్ కుమార్ (డిహెచ్‌పిఎస్) తదితరులు పాల్గొన్నారు.

### నియంత పాలనే కేంద్రం అంతిమ లక్ష్యం : చలపతి రావు



కగార్ ఆపరేషన్‌తో ఇప్పటికే మావోయిస్టుల పార్టీ ప్రధాన నాయకులను మట్టుపెట్టిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కగార్ ఆపరేషన్ 2 పేరుతో మావోయిస్టుల సానుభూతిపరులపై, కిందిస్థాయి క్యాడర్‌పై నిర్బంధాన్ని కొనసాగిస్తూ రాజ్యహింసకు పాల్పడుతోందని చలపతిరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ ఫ్యాసిస్టు ప్రభుత్వం మావోయిస్టులనే కాదు ఈ దేశంలో ఉద్యమాలను, ప్రశ్నించే గొంతికలను, చివరికి ప్రతిపక్షాలను సైతం లేకుండా చేసి నియంత పాలన కొనసాగించడమే అంతిమ లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. ఈ నేపథ్యంలో మావోస్టులు సైతం ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజాస్వామికవాదులు, ప్రజాతంత్ర శక్తులుతో కలిసి ప్రజా ఉద్యమాలను కొనసాగించాలన్నారు. రమ మాట్లాడుతూ మావోస్టులు జన జీవన స్రవంతిలో కలిసే క్రమంలో ప్రభుత్వాలు ఇచ్చే రివార్డులను స్వీకరించవద్దని కోరారు. రమేష్ రాజా మాట్లాడుతూ దేశంలో అప్రకటిత ఎమర్జెనీ కొనసాగుతోందని, ఫాసిస్టు విధానాలను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టులు మరింత బలపడాల్సి ఉందన్నారు. అదాని, అంబాని లాంటి పెట్టుబడి దారుల కనుసన్నల్లో నడుస్తున్న బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఖనిజ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు ఈ నరమేధాన్ని సృష్టిస్తోందని జానకి రాములు విమర్శించారు. నారాయణరావు మాట్లాడుతూ 2024 జనవరి 1 నుంచి మొదలు పెట్టిన కగార్ ఆపరేషన్ పేరుతో కేంద్రం ఇప్పటికే 90 ఎన్‌కౌంటర్లు 1000 మందిని హతమార్చిందన్నారు.

### ప్రజల ప్రధాన సమస్యలే ఎజెండా ముందుకు సాగాలి : రాజకుమార్



ఆర్‌ఎస్‌ఎస్ భావజాలంతో కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగం, ప్రజాస్వామిక విలువలంటే ఏమాత్రం లెక్క లేకుండా పోయిందని బండారి రాజ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మావోయిస్టులు సాయుధ పోరాటాన్ని విరమించుకుంటామని ప్రకటించడమే కాకుండా, మరికొందరు ఆయుధాలను సైతం ప్రభుత్వానికి అప్పగించి అనేక మెట్లు దిగివచ్చినా మావోయిస్టులపై ఈ దమనకాండను కొనసాగించడం దుర్మార్గమన్నారు. ఈ ప్రజా కంటక ప్రభుత్వ పీచం అణచాలంటే వారికున్న కుల మతాలు, విశ్వాసాల ఎజెండాలోకి వామపక్షాలు వెళ్లకుండా ప్రజల ప్రధాన సమస్యలే ప్రధాన ఎజెండాగా అందరూ ఏకతాటిపై వచ్చి ఉద్యమిస్తే ప్రజలు ఆదరిస్తారని, ఆ దిశగా అందరూ కలిసి రావాలని కోరారు.

### ప్రజల కోసం పని చేస్తున్న మావోయిస్టులను శత్రు పూరితంగా చూడడం సరైంది కాదు : ప్రొఫెసర్ కోదండరామ్

మావోస్టుల సిద్ధాంతాలతో ఏకీభావం ఉండకపోవచ్చు గాని వారిని శత్రు పూరితంగా ప్రజా కంటకులుగా చూస్తే దోరణి మాత్రం సరైంది కాదని ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. ప్రజల కోసం నిలబడి వారి కోసమే పనిచేస్తున్న మావోయిస్టులది రాజకీయ పార్టీ కాబట్టి వారిపట్ల కేంద్రం విద్వేషంతో వ్యవహరించడం తగదన్నారు. మావోయిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వం చట్టప్రకారం వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. మావోయిస్టులు సైతం బయటికి వచ్చేందుకు సుముఖంగా ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని కోరారు.

## ఒక్క చుక్కా వదలం (మొదటి పేజీ తరువాయి)

ప్రాంతానికి కట్టబెట్టి తెలంగాణ ప్రజానీకానికి అన్యాయం చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యధికంగా వరి ధాన్యం పండుతుందని, ఒక్క ఖరీఫ్ సీజన్‌లోనే 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండిందని అన్నారు. కాగా 25వేల కోట్ల రూపాయల 70 లక్షల మెట్రో టన్నుల వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల ఖాతాలో జమ చేసిందని తెలిపారు. మే నెల చివరి నాటికి జన్‌పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి పండుగల ప్రారంభించుకుందామని అక్కడ రైతులకు చెప్పారు. ఎన్ను ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి నాకు అండగా ఉన్న కృష్ణా బేషిన్ ప్రాంత ప్రజలకు రుణ పడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుబ్బారావు, మాజీ ఎంపిపి గోపాల్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ నర్సింహారావు, ఇరిగేషన్ ఛీఫ్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com